
ఆంధ్రసచిత్రవారపత్రిక

15-10-76
75 పైసలు



మీ ఇల్లు కలకాలం ఉండాలి. కె.సి.పి. సిమెంటుతో దృఢంగా నిర్మించండి.



ఇల్లు కట్టేటప్పుడు ఏమరుపాటు కూడదు.
నాణ్యతకు, దృఢత్వానికి పేరొందిన కె.సి.పి.
సిమెంటునే వాడండి.

బొగ్గు, బూడిద, తదితర మిశ్రమము
లేమీ లేవు. కడు నాణ్యమైన మంచి పోర్టులండ్
సిమెంటు. కంటికింపైన రంగు.

గమనించండి KCP నాణ్యతకు మారుపేరు.

కె.సి.పి. సిమెంటు–దేశ సౌభాగ్యానికి దేవాలయాలను (ఇరిగేషన్, పవర్ ప్రాజక్టులు) నిర్మిస్తూంది.



తయారీ:

రామకృష్ణా సిమెంట్స్, మాచెర్ల

కె.సి.పి. లిమిటెడ్,

సిమెంట్ సేల్స్ డివిజన్,
38, మౌంట్ రోడ్డు,
మద్రాసు-600 006.

SISTA'S KCP-1/76-TEL

చక్కని అభిరుచిగలవారికి నిజమైన పొదుపు

రికరి
ఇన్‌స్టెంట్



టీ-స్పూన్‌లో సగంపొడి మాత్రమే వాడండి

(అభిరుచిని అనుసరించి ఎక్కువ తక్కువ చేసుకోండి)



50 గ్రాముల సీసాకు
37 కప్పుల కాఫీ
మరే ఇతర 50 గ్రాముల సీసా ఇచ్చేదానికన్నా 7 కప్పుల కాఫీని ఎక్కువ ఇస్తుంది రికరి. కారణం—రికరి చిక్కదనం. అంతేకాదు పొదుపు చేసేమార్గం కూడా.



మరింత చిక్కదనం,
మరింత పరిమళం

ఎక్కువ రుచి, ఘుమాళింపు ఉండే ట్టుగా తయారీ. కనుక మంచి చిక్కని రుచికరమైన కాఫీ ఒక కప్పు కావాలంటే, తక్కువ రికరి వాడితే చాలు.



ఇప్పుడు మీ రికరి ధర చాలా తక్కువ!

50 గ్రాముల సీసా ధర 50 పైసలు తగ్గించబడింది—నిజం.

రికరి ఇన్‌స్టెంట్ దాదాపు డికాక్షన్ కాఫీ ధరకు డికాక్షన్ కాఫీ రుచినిస్తుంది

NRCM-27.75TEL





అట్టమీద బొమ్మ

రోజారమణి ముఖచిత్రంతో వెలువడిన 4–9–76 తేది వారపత్రిక మా హస్తాలను అలంకరించింది. కథలలో "ఫస్ట్ నైట్" చాలా బాగుంది.

బి. శ్రీమన్నారాయణ (అనకాపల్లి.)

* ● *

రోజారమణి ముఖచిత్రంతో వెలువడ్డ ఈ వారం పత్రిక చాలా బా..ంది. పత్రిక 'ముఖ చిత్రం' విషయంలో ప్రతిసారి మీరు తీసుకునే శ్రద్ధ గణనీయమైంది. ముచ్చటగా వెలువడ్డ పత్రికలోని మూడు కథలు షార్ప్‌గా, స్వీట్‌గా వున్నాయి. ఫస్టునైట్ కలకరిగిపోయినా మధుర స్మృతులు మిగిలితే చాలు అనుకున్నాడే గాని ఆ మధుర స్మృతులు మానిపోని గాయంలా చేస్తాయని తెలియదా—ప్రేమ లేఖ, మంగళ వారం కథలు కూడా బాగున్నాయి. కొద్దిగా హాస్య దోరణిలో వున్నాయి. ఈసారి రమాలక్ష్మి గారి జవాబులు బాగున్నాయి. అభిమాన తార హేమమాలిని ముఖచిత్రంతో పత్రిక చూడలని వుంది

కుమారి యెంబ్రెడ్డి నాగమణి (కాకినాడ)

కథలు

27–9–76 పత్రికలో మంగళవారం కథలో బుల్లినాయకి అమంగళపు ఆలో చనలతో ఎన్నో వారాలు గడిచిన పిదప "రాఖీ"ని చేత పట్టుకుని తటపటాయిస్తూ బుక్‌స్టాల్ చేరి అతని అమాయకత్వంలోని వూహని తెలుసు కుని అతనిచేత రాఖీని చూసి తన పిచ్చి వూహ లన్ని పటాపంచలై అతనికి రాఖీని కట్టి స్వీట్స్ అందుకుని "స్త్రీ బుద్ధి ప్రళయాంతకం" అని తెలియచేసిందనిపించినట్లుగా కథను చక్కగా మలిచిన జి. విజయప్రసాద్‌గార్కి నా ఓ కె. తెలియచేస్తున్నా. ఇక 'ప్రేమలేఖ' చదివాను స్త్రీ బుద్ధి ఎన్ని మలుపులైనా తిరిగి సాధించిందనిపించిందా? లతలో ప్రేమ, చమత్కారం, కోపం, వెడీ ఫెడీ, పుట్టింటికి రెడీ, నోష్టడీ, తాపం గెట్‌రెడీ, తిరిగి మొగుడు దగ్గరికి రెడీ లేకపోతే ఏమిటి చెప్పండి మన సులో ఒకటి పై కొకటి మగాళ్లను గుండెలు పట్టుకుని నిర్దాక్షిణ్యంగా పిండేస్తారు. దీన్నిబట్టి చూసిన "స్త్రీ బుద్ధి ప్రళయాంతకం" అని పించింది. ఈ కథ వ్రాసిన సున్నభారతిగార్కి నా ధన్య వాదాలు.

తాడూరి దుర్గాప్రసాదరావు (తాడేపల్లిగూడెం)

(49వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు .

[1938–1972]

శుక్రవారం : 15–10–'76

నలనామ సం. ఆశ్వీయుజ బ. సప్తమి

సంపుటము 70 : సంచిక : 7

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

*

పోస్ట్‌లో ఏడాది చందా రు. 41–60

" ఆరుమాసాల చందా రు. 20–80

విడి ప్రతి వెల 75 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ–520003.


విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :

కృష్ణ

(ఫొటో : ఎస్. ఆర్. డి. మూర్తి)

లోకం పోకడ — డీమెన్



మ న లో మా ట

పోయిన వారం నుంచీ ప్రారంభమైన సీరియల్ డాక్టర్ వనిత వ్రాసిన శ్రీమతి గంటి వెంకట రమణగారు పాఠకులకు సుపరిచితులే. వారు ప్రస్తుతం శ్రీవారి ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో వుంటూ చిన్న పిల్లలకొక ప్రయివేటు స్కూలు కూడా నడుపుతున్నారు.



లోగడ కొన్ని నవలలు వ్రాసి ప్రాచుర్యం సంపాదించు కొన్న వీరు, యిటీవల "ది గేమ్", "ఏటి ఒడ్డు" "ఆమె వెలిగించిన దీపం", "నేనూ మనిషినే" అనే నవల లను వ్రాసినట్లు తెలియజేశారు. వీరికి ఒక అమ్మాయి, అబ్బాయి సంతానం.

"నేను వ్రాసింది చాలా స్వల్పం. వ్రాయవలసినవీ, చదవవలసినవీ ఎన్నో వున్నాయి" అంటున్నారీ పాప్యులర్ రచయిత్రి. డాక్టర్ వనిత మీ పాఠకులకు నచ్చుతుందని అనుకుంటున్నాము.

*　　*　　*

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 29-10-76 సంచిక దీపావళి సంచికగా వెలువడుతుంది. పాఠకులు, రచయితలు ఎదురుచూస్తున్న దీపావళి పోటీ కథల ఫలితాలు, కొన్ని బహుమతి కథలు కూడా అందులో వుంటాయని వేరే చెప్పనక్కరలేదనుకుంటాము.

అన్యరాష్ట్రాంధ్రుడు షేక్ కాశిమ్ :

రాష్ట్ర విభజనలో కర్ణాటకలోనే వుండి పోయిన తెలుగురచయిత శ్రీ షేక్‌కాశిమ్. కృష్ణాజిల్లా నందిగామలో జన్మించి, 1946 లో హైదరాబాద్ ప్రభుత్వ సేవలో చేరి 1956లో సివిల్ ఇంజ నీరింగ్ డిప్లొమా పొందారు. భాషారాష్ట్ర విభజనలో రాయచూరులో ఉద్యోగిస్తున్న షేక్ కాశిం కర్నాటక రాష్ట్ర సేవలో చేర్చారు. ప్రస్తుతం ఆయన గుల్బర్గాలో పి. డబ్ల్యు.డి. విభాగం ఇరిగేషన్ ప్రాజెక్టు క్వాలిటీ కంట్రోలు సబ్ డివిజన్లో అసిస్టెంట్ ఇంజనీరుగా ఉన్నారు. గేయాలు కవితలూ ఎన్నో వ్రాశారు. ఎన్నో గేయాలు అచ్చు ఉన్నాయి. మొన్నామధ్య నాటకం పోటీలో ఏక పాత్రాభినయానికి బహుమతి పొందారు. ఉర్దూ, కన్నడం, హిందీ బాగా వచ్చు. సాహిత్యంలో ఏదో సాధిద్దామని ఎంతో ... ఆంధ్రప్రదేశ్ ప్రాంతా లకు రావాలని ఎంతో తపనతో పి. డబ్ల్యు.డి. క్యాంపులో, క్వార్టర్సులో ... పొందారు. ఆయన సతీమణి శ్రీమతి ... ఉర్దూ సాహిత్యం బాగా చదువుకొన్నారు. అరబ్బీ, తెలుగు వచ్చు. మకుటం కవితలంటే చెవికోసుకుం టారు. ఇక్బాల్ మహాకవిలాగే ఈయనా

"అందం అడిగింది ఒక రోజు దేవుణ్ణి
సృష్టించావు ఎందుకు ఆ పాడుచేసేవాళ్ళ"

అని ప్రశ్నించి, అందం,

"బొట్టెకు బసం పోస, ఆ
అగ్ని సోత్రంలో వస్తావా?

హై ద రా బా ద్ నో ట్ బు క్

ఇదెక్కడి న్యాయమయ్యా
ఇదేనా నీ స్వభావం"

అని మొరపెట్టుకుని, చరాచర జీవరాశిలోని అందం శాశ్వతం కాదని

"రవి చూడు వాడి పోతాడు
సంధ్యారాగంలో
సొందలేదు భూమి ప్రకృతిసౌందర్యం
ఒకటి రాత్రుల్లో
పక్షానికొకసారి ప్రపూర్ణుడవుతాడు
చంద్రుడు.

అంటూ అంతా క్షణికమని వివరించి,

"అందుకని పరిశీలో వెలిసో
సేకూర్చిన శిల్పంలో నిలిచి
అన్నాడు, మాయ మయ్యాడు
ఆ నింగిలో కలిసి పోయాడు"

ఇలాంటివే కాక,

"పయనిస్తున్నది దేశం ప్రగతిపథంలో
పరుగిడుతున్నది దేశం ప్రధాని ఇందిర
నాయకత్వంలో" అనే దేశభక్తిగేయాలు,
నీవు లేని బావి యెందుకు
మమత లేని మనిషి అంటే
రాతిలోని మహత్వమేమి

చెక్కినవారితో చేయించు దండం,
త్రిప్పి వేయునెదురు వచ్చు గండం

అంటూ వివిధ భావాలు ప్రకటించారు. యాభై యేండ్లు నిండినా ఇరవై సంవత్సరాలుగా అన్య రాష్ట్రంలో వున్నా, తెలుగు వ్యాసంగం మానక తెలుగువారితో సాహచర్యానికి హైదరాబాద్‌కు వస్తూ పోతూ, అకస్మాత్తుగా తటస్థపడిన శ్రీ కాశింవంటి వారెందరో సాహిత్యంలో సాధిద్దామనే వారు అన్య రాష్ట్రాలలో వున్నారు. వారినిమన రాష్ట్ర ప్రభు త్వం ప్రోత్సహించాలి.

రాష్ట్రపతి దంపతులకు వీడ్కోలు :

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, ఆయన సతీమణి శ్రీమతి బేగం అబిదా పద్దెనిమిది రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లో గడిపి సెప్టెంబర్ 15 న ఢిల్లీకి తిరిగి వెళ్ళారు. వారికి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి, తక్కిన మంత్రులు, విధాన సభాపతి శాసన పరిషత్తు అధ్యక్షుడు, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు అధికార అనధికార ప్రముఖులు ఘనంగా వీడ్కోలిచ్చారు. వెళ్ళేముందు రాష్ట్రపతి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నాయకత్వాన్ని ప్రశంసించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తాము మకాం చేసిన మూడు వారాలు ప్రజలు, ప్రభుత్వం వ్యక్తం చేసిన ప్రేమాభి మానాలకు కృతజ్ఞత తెలిపారు.

పూల మాలలకు స్వస్తి :

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సెప్టెం బర్ 17 న పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, బహిరంగ సభలు, సమావేశాలలో మంత్రులు పూలమాలలు వేసుకొనే పద్ధతిని మానివేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. కేంద్ర మంత్రులు, మంత్రులు వచ్చినా, పూలమాలలు వేయక పూలగుత్తి బహూకరిస్తారట. పూల మాలల పై అనవసరంగా డబ్బు వృథా చేయరాదని ముఖ్యమంత్రి ప్రజలకు సలహా యిచ్చారు.

మురికి వాడలవారికి చౌక ఇళ్ళు :

జంటనగరాలలోను, ఇతర పట్టణములలోను నివసించే వారికి ఇక విూద చౌక ఇళ్ళు లభిస్తాయి. ఈ సంగతి సెప్టెంబర్ 17 న ముఖ్యమంత్రి తెలియ జేశారు. దీనికి ఒక పథకం తయారయింది దీని కింద జంటనగరాలలోని 70 వేల మంది మురికి వాడల వారికి ఇళ్ళు లభిస్తాయి. ఈ ఇళ్ళు కట్ట డానికి ఎనిమిది కోట్ల రూపాయలు అవుతాయట దీని రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య, బ్యాంకులు కేంద్ర గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి సంస్థ భరి స్తాయి.

ట్రాఫిక్కు ప్రమాదాలు :

జంటనగరాల ట్రాఫిక్కు ప్రమాదాలలో మూడు రోజులకొక వ్యక్తి మరణిస్తున్నాడని అధికారుల వివరాలు తెలుపుతున్నవి. 1974 లో 114 మంది మరణించారట. 1975 లో 125 మంది. ఈ యేడు ఆగస్టు 15 వరకే 82 మంది మరణిం

వారు. 1974 లో ఒక వ్యక్తి గాయపడిన ప్రమాదాలు 266. 1975 లో 352. పాదచారులు సైకిళ్ల వారు, రిక్షాలవారు ట్రాఫిక్ నిబంధనలను సరిగా పాటించకుండా ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని, స్కూటరు, మోటారు సైకిళ్ళ ప్రమాదంలో చిక్కుకున్న వారికి తల పైన గాయాలు ఎక్కువగా తగలడం వల్ల, వీటినివారణకు తలకు ఉక్కు టోపీ ధరించాలని ఒక అధికారి తెలిపారు.

పి. టి. రెడ్డి దంపతుల రాక :

"అమెరికా ప్రజల ఉత్సాహం, శక్తి, జిజ్ఞాస గొప్పవి. అని మనయువకులు అలవరచుకొంటే మనదేశం అభివృద్ధి దేశాలతో దీటు రాగలదనడంలో సందేహంలేదు" అని అన్నారు మూడు నెలలపాటు యునైటెడ్ స్టేట్సులో పర్యటించి సెప్టెంబర్ మొదటి వారంలో హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన సుప్రసిద్ధ చిత్రకారుడు, శిల్పి, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమీ కార్యదర్శి శ్రీ పి. టి. రెడ్డి. ఆయన సతీమణి, విదుషి, విద్యాకుమారులు డాక్టర్ యశోదారెడ్డి. గ్రీన్‌ఫీల్డ్‌లో 200 ఎకరాలభూమిలో అమెరికాలోని ప్రముఖ కళాకారుల, కవుల తదితర ముఖ్యుల జీవిత విశేషాల మ్యూజియం వంటిది మన దేశంలోను వుండాలని వారు సూచించారు. న్యూయార్క్‌లోని ఆంధ్ర సంఘంవారు 'తెలుగు వెలుగు' పత్రిక నడుపుతున్నారు. వాషింగ్టన్ గాంధి మెమోరియల్ హాలులో తెలుగు సంస్కృతిని గురించి డాక్టర్ యశోదారెడ్డి ప్రసంగించారు. శ్రీ రెడ్డి తమ చిత్రాల స్లైడులు ప్రదర్శించారు. అక్కడి ప్రకృతి దృశ్యాలు, జీవిత విధానాలు,ఇండ్ల చిత్రాలు దాదాపు 20 గీచితెచ్చారు. న్యూయార్క్‌లోని వినాయకుని గుడిలో తెలుగు, భరతనాట్యం మొదలైనవి నేర్పుతారు. తెలుగు నేర్పడానికి తరగతులు నడుపుతున్నారు. ఉగాది, వినాయకచవితి, కృష్ణాష్టమి పండుగలకు తెలుగు వారంతా తప్పక కలుసుకుంటారు. తెలుగు సినిమా చూస్తారు అని 500 డాలర్లతో బస్సుటిక్కెట్లుకొని మారుమూలాలకు గ్రామాలుచూచి అక్కడివారిఆతిథ్యం అందుకొంటూ కెంటకీ రాష్ట్రంలోని రోయింగ్ విల్లే పారస్యం స్వీకరించి తిరిగివచ్చి చెప్పారు. పెర్లి డిక్కిన్సన్ విశ్వవిద్యాలయం కళావిభాగం అధ్యక్షుడు ప్రముఖదారం వ్యాపారీ శ్రీ సార్‌రాజన్ ఆహ్వానంపై రెడ్డి దంపతులు అమెరికా వెళ్లారు.

ఉపశ్రుతి :

"పూలమాలలు వేయకుండా ప్రారంభోత్సవాలకు రిబ్బన్ కత్తిరింపులు మాని వేస్తే బాగుండును!" అన్నారు ఒక పెద్ద మనిషి నాతో. "ఎందుకని ?" అడిగాను. "పూలమాలలు సౌహార్ద్రాన్ని, ప్రేమను తెలుపుతాయి. శుభమా అంటూ పిలిస్తే, కత్తెర పుచ్చుకుని కత్తిరించడమేమిటి? ఖర్మ. కత్తిరింపు మనకు అశుభం" అన్నాడు ఆయన

— తిరుమల రామచంద్ర

క్షయం-2

క్షయ వ్యాధి ఎలాగ సంక్రమిస్తుంది ?

డా॥ ఓ. ఏ. శర్మ

క్షయక్రిమి ఒక బీజం అనుకోండి. అది నాటుకునే ప్రదేశమే శరీరం అనుకోండి శరీరంలోని కణాలని క్షయ క్రిమి క్షేత్రంలాగ వాడుకుంటుంది. శరీరకణాల పరంపరయొక్క బలం శరీరవ్యాధి నిరోధక శక్తిమీద ఆధారపడి ఉంటుంది. శరీర పటుత్వం తక్కువైతే వ్యాధులకి లోనయి ఉంటే క్రిమిబీజం త్వరగా నాటుకుంటుంది నిప్పులో నెయ్యి వేస్తే రగులుకున్నట్లు వ్యాధి రగులుకుంటుంది. ఉదాహరణకి మధుమేహము లేక అతిమూత్ర వ్యాధి (డయాబెటిస్) కలవారికి రోగాన్ని నిరోధించేశక్తి తక్కువగా ఉంటుంది. వీరిలో క్షయ బీజం నిప్పులాగే రగులుకొనగలదు.


శరీర పటుత్వాన్ని గురించి కొన్ని అంశాలు గమనించాలి :

1. బిడ్డ పుట్టుకతోనే నిరోధక శక్తితో అవతరించి, జన్మపొందిన తరువాతనే అనేక ప్రభావాలకి గురి అవుతాడు క్షయ రోగం తల్లి కడుపులో శిశువుకి రాదు. పుట్టిన తరువాతనే ఇది సోకే అవకాశాలు ఉంటాయి. అలాగే పుట్టుకతరువాతనే నిరోధక శక్తిని వేరే సంపాదించుకొనటం కూడా ఉంది. ఈ శక్తినే ఇంగ్లీషులో ఎక్వయిర్డ్ రెసిస్టెన్స్ అంటారు.

వ్యక్తి కొద్దిపాటిగా క్రిమి కాటుకి గురి అయ్యాడనుకోండి; దేహం దానికి తట్టుకొనగలదనుకోండి. అప్పుడు పయిన చెప్పిన ఎక్వయిర్డ్ రెసిస్టెన్స్ లేక ఆర్జించిన నిరోధక శక్తి మరింత పెరుగుతుంది.

కాటు మితిమీరితే దేహం జబ్బుకి గురి కావచ్చు.

2. దేహపటుత్వం సంగతి ఇలాగ ఉంటే




పరిసరాల సంగతి కూడా ముఖ్యమయినదేనని గ్రహించాలి.

అ) పేదరికంతో బాధపడేవారు క్షయకి అధికంగా గురికావటంలో ఆశ్చర్యంలేదు. పోషకశక్తి అంటే ఆహారంలేక వీరి వ్యాధి నిరోధకశక్తి క్షీణిస్తుంది పరిశోధనలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి.

ఆహారమేగాక నివాసస్థలం కూడా తన ప్రభావాన్ని చూపించగలదు. మురికివాడలలో ఉండేవారికి సరయిన గాలి, వెలుతురు లభించక రోగానికి గురిఅవుతారు.

ఆ) పరిసరాల సారూప్య వ్యాధిని తీసుకురావచ్చు - ఉదాహరణకి కోయ, కొండజాతి వారు పట్నాలకివచ్చి అక్కడి గాలి సోకి క్షయకి లోనవుతూ ఉంటారు వారి శరీరాలలో



దగ్గులో కఫము తుంపురుల ద్వారా క్రిమి సరఫరా

మొదటినుంచి వ్యాధినిరోధకశక్తి పెంపొందే అవకాశాలు లేక ఇటువంటివారు క్షయ క్రిముల ధాటికి తట్టుకోలేకపోతూ ఉంటారు. లంబాడీలు, కొండజాతుల వారిని పరిశీలించి నప్పుడు పై విషయాలు బయటపడ్డాయి.

నర్సులు, మంగలివృత్తి చేసేవారికి క్షయ క్రిముల ప్రమాదం కొంచెం అధికం అనవచ్చు. క్రిములేకాక కొన్ని ధాతువుల దుమ్ము ఊపిరి తిత్తులని ప్రవేశించి ప్రమాదాన్ని పెంచుతూ ఉంటుందని పరిశోధనల వలన తెలిసింది.

ఇ) మధుమేహం పాంక్రియాస్ అనే గ్రంధికి సంబంధించిన వ్యాధి. డయాబిటిస్ వలన చక్కెర రక్తంలోకి విడుదల అవుతుంది. రక్తంలో, కణాలలో చక్కెర అధికం అయితే వీటిలో క్షయ క్రిములు వృద్ధి అయ్యే అవకాశాలు హెచ్చు అవుతాయి.

అడ్రినల్ గ్రంధులు మూత్రపిండాలమీద ఉంటాయి. వీటి రసం ద్వారా శరీరంలో రక్తపుపోటు, చక్కెర పరిమితి మొదలయి నవి సరిదిద్దబడుతూ ఉంటాయి. అయితే, ఈ గ్రంధి రసం ఎక్కువ అయితే క్షయ

క్షయ

ఉధృతం కూడా ఎక్కువ కావచ్చు.

కడుపులో పుండు, కాలేయం జబ్బులు మొదలయిన అస్వస్థల ఫలితంగా పోషణ తగ్గి క్షయ రావచ్చు.

ఇన్‌ఫ్లుయంజా, పొంగు, కోరింతదగ్గు – ఇవి వచ్చి తగ్గిన అనంతరం కోలుకొంటున్న వారికి క్షయ సోకే ప్రమాదం అధికం.

అన్నిటికన్నా విచిత్రం ఏమిటంటే మానసిక రుగ్మతలు కలవారి మీద క్షయ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. ఆవేశం ఎక్కువగా ఉండేవారికి ఇది సంక్రమించే ప్రమాదం అధికం.

అసలు ఎటువంటి అఘాతం అయినా, మానసికం కానివ్వండి, శారీరకం కానివ్వండి– మనిషిని కుంగదీసినప్పుడు అతని రోగ నిరోధక శక్తి తగ్గుతుందనవచ్చు.

మద్యపానం చేసేవారికి క్షయ ప్రమాదం ఎక్కువ అనక తప్పదు. ఒకవయిపు మద్యపానం శరీరాన్ని చెడగొడుతుంది. మరొకవయిపు ఖర్చుని అధికంచేసి తగిన ఆహారంకొనే స్తోమతని తగ్గిస్తుంది. రెండు విధాలుగా మద్యపానం చేటు!

ఆరోగ్యం ఒక తాసు వంటిది. ఒక పళ్లెం క్రిముల బరువుకి దిగేట్లు ఉంటే రెండవపళ్లెం నిరోధకశక్తి బలానికి దిగుతుం దని ఊహించాలి!

క్షయని గురించి ఆలోచించేప్పుడు రోగి తీసుకొనవలసిన జాగ్రత్తలు రెండింటిని గురించి ఆలోచించాలి. మొదటిది తన శరీరానికి సంబంధించిన జాగ్రత్త. రెండవది తన తోటివారికి సంబంధించిన జాగ్రత్త. అంటే, రోగం నయంకావటం, ఇతరులకి సోకకుండా చూడటం అన్న రెండు జాగ్రత్తలు.

కొంచెంగా రోగం తగిలితే మంచిదని ఇంతకి ముందే అనుకున్నాము. వ్యాధి సంక్రమణ ఒకమితి మీరినప్పుడే ప్రమాదం. దీనినే ప్రథమ క్రిమికాటువ్యాధి (ప్రోగ్రెసివ్ ప్రయిమరీ డిసీస్) అంటారు. చికిత్స అన్నది ఈ పరిస్థితిలోనే అవసరం అవుతుంది.

(ఇంకా ఉంది)

"మీ జుట్టుకు కావలసిన ప్రకృతిసిద్ధమైన పూర్తి పోషణ నిచ్చేది ఒక్క బాదం మాత్రమే"
అంటున్నారు అనితా రాబిన్స్
ఎగుమతి కంపెనీ ఎక్సిక్యూటివ్



జుట్టు ఆరోగ్యంగా వున్నప్పుడే నిగనిగ లాడుతూ, విలాసంగా వుంటుంది. జుట్టును ఆరోగ్యంగా, మెత్తగా, విలాసంగావుంచే ల్యూర్ పద్ధతి మనప్రాచీన సంప్రదాయం నుంచి వచ్చినదే. ఎందుకంటే బాదంలో–కొబ్బరి, వేరుశెనగ, ఆముదం మొదలైన వాటన్నిటికన్నా ఎక్కువ బలవర్ధక పదార్థాలు వున్న సంగతి మనకు ప్రాచీన కాలం నుంచి తెలిసినదే

ల్యూర్ ఆల్మండ్ (బాదం) హెయిర్ ఆయిల్ ఎండిపోయినట్టువుండే జుట్టుకు మరీ మంచిది. దినమంతా జుట్టును చక్కగా వుంచేందుకు రాత్రులు టానిక్‌లా, వాడవచ్చు.

ల్యూర్



"ల్యూర్ నా జుట్టును అందగా వుంచుతుంది మరి ఆల్మండ్ హెయిర్ ఆయిల్ ఆరోగ్యంతో నిగనిగ లాడిస్తుంది."

Creative Unit-A 2330-Tel.

మజిలీ

రామా చంద్రమౌళి

వధువు కావలెను.

ఎమ్మే పాసై అందమైన ఇరవై ఎనిమిదేండ్ల యువకునకు దాదాపు ఇరవై ఏండ్లు వయసు గలిగిన వధువు కావలెను కుల మతాల గురించిన పట్టింపు లేదు మనిషి కాస్త అందంగా, మనసు ఇంకాస్త అందంగా ఉంటే చాలు వివరాలకు...కేరాఫ్...పోస్టు బాక్స్ నం.

అంటూ తనే యిచ్చిన ప్రకటనను పదేపదే చూచుకున్నాడు మూర్తి. నవ్వొచ్చింది.

అసలు తన ప్రకటనలో అర్థంలేదు... ఈ ఇరవై ఎనిమిదేండ్ల అందమైన యువకుడు ఎమ్మే పాసైనట్టు రాశాడేగాని... పాసై ఏంజేస్తున్నాడు...ఉద్యోగం చేస్తున్నాడా, గడ్డి పీకుతున్నాడా, గాడిదలను కాస్తున్నాడా అన్న విషయం రాయలేదు. పోనీ ఏవైనా గొప్ప ఆస్తిపాస్తులున్నాయా అంటే అవీ లేవు...లేవుగాబట్టి ఉన్నట్టు రాయలేదు

అసలు ప్రకటన అస్తవ్యస్తంగా ఉంది... అట్రాక్టివ్‌గా లేదు...ఈ ప్రకటనను చూచి ఏ అమ్మాయి మాత్రం ఎలా అప్లై చేస్తుంది.

కాని అతడనుకున్నదంతా పూర్తిగా తప్పే అని స్పష్టంగా తేలిపోయింది. పది రోజులు తిరక్కుండానే ఆ పత్రికవాళ్ళ దగ్గర్నుంచి పది కన్నా ఎక్కువే కవర్లూ, నూరురూపాయలు మించిన బిల్లూ వచ్చాయి.

కవర్లన్నింటినీ చించిన తర్వాత దేశంలో ఎంతమంది దౌర్భాగ్యులున్నారో అర్థమైంది మూర్తికి. ఒక్కో కవర్లో ఒక్కో కథ... ఒక్కో తెలుగు నవలకు సరిపోయే బ్రహ్మాండమైన ఇతివృత్తం...ఇన్నిన్ని కన్నీళ్ళూ కనిపించాయి.

ఏ ఉద్యోగం లేని తనకోసమే ఇంతమంది తహతహలాడుతూంటే ... మంచి ఉద్యోగమున్న మనిషికోసం ఓ రెండు కిలోమీటర్ల పొడవు క్యూ ఏర్పడేట్టుంది.

మొత్తం పన్నెండప్లికేషన్లను తనక్కావలసిన కోణాల్నుండి పరీక్షించీ పరీక్షించీ ఓ నలుగురికి ఇంటర్వ్యూ పంపాడు. రోజూ ఒక మనిషిని స్టడీ చేయడం . నిర్ణయం తర్వాత.

మనిషి పశువుగా బ్రతగ్గూడదని మూర్తి అభిప్రాయం.

భార్యాభర్తలైనంతమాత్రాన ఇద్దరిలో ఏ ఒక్కరుగూడా తమ వ్యక్తిత్వాలను చంపుకోనవసరంలేదనికూడా మూర్తికి ఓ బలమైన ఉద్దేశ్యం ఉంది.

పెళ్ళాం మగల మధ్య ప్రేమ, ఆత్మీయత అవగాహన మాత్రమే ఉండాలిగాని భయమూ బెదిరింపూ...అహం అసలే ఉండకూడదన్నది కూడా మూర్తి అభిప్రాయమే.

అసలు మూర్తికి ఎన్నో అభిప్రాయాలు.. ఎన్నో ఆదర్శాలు...ఎన్నో లక్ష్యాలు ఉన్నాయి.

ఇహ తను చేపట్టబోయే కార్యక్రమానికి ఈ కాబోయే...రాబోయే వధువుక్కూడా ప్రముఖమైన పాత్రుంది. ఆమె అవసరముంది. ఆమె సహకారంకూడా కావల్సి ఉంది.

అందుకే ఈ పరిశీలన...వధువులతో ఇంటర్వ్యూ.

మూర్తి సిగరెట్ వెలిగించుకుని వెనక్కి సోఫాలోకి వాలి చేతిలోని ఫోటోను చూస్తూ ఉండిపోయాడు.

ఇవ్వాల్టితో ఇంటర్వ్యూ ఫినిష్—

దీంతో తన సంగతి తేలిపోతుంది.

వాచ్ చూసుకున్నాడు మూర్తి. పది పది నిముషాలు.

ఇప్పటికే రావాల్సిందామె...కానీ ఏదీ:

అప్లికేషన్‌ను మళ్ళీ ఓసారి చదివాడు... బారెడు రాయలేదు. నాల్గంటే నాల్గే వాక్యాలలో ముగించింది కథను.

గౌరవనీయులైన వరుడుగార్కి,

నమస్కారం,

నేను మొన్న మొన్ననే బియస్సీ పాసయ్యాను.

నే నెవరో మీకు తెలియదు. మీ రెవరో నాకు తెలియదు.

తెలియనివాటి గురించి కలలు గనడం నా కలవాటు లేదు...మన అరచేతుల్లోనే మన జీవితాలున్నాయి. చేతులు కలుస్తే హృదయాలు కూడా కలుస్తాయో లేదో తెలియదు నాకు.

నా దగ్గర ఒట్టి గాజు బొమ్మలాంటి మనస్సు మాత్రం వుంది. అదే నా ఆస్తి. నా అందం—నా అన్నీనూ...సెలవు.

అభినందనలతో,

—విశాల.

క్రింద అడ్రసుంది.

మరోసారి ఫోటోలోకి చూశాడు మూర్తి.

ఫరవాలేదు ... పెద్ద అందంగా లేదుగాని కురూపిమాత్రంకాదు. కళ్ళూ, ముక్కూ, ముఖం - ఫోటోలో కనబడే మేరకు అన్నీ బాగానే ఉన్నాయి. కాని ముఖంలో ఆకర్షణ లేదు. ఏదో నిర్లిప్తతా, నిస్పృహా ... ఒట్టి బొమ్మలేని అద్దంలో ఉండే శూన్యం ఉన్నాయి.

మొత్తానికి ఈమెలో బాధనో, ... అతి తెలివో దాగివుంది అనుకున్నాడు మూర్తి.

ఐతే...మిగతాఅమ్మాయిల దరఖాస్తులకూ ఈమె దరఖాస్తుకూ ఎంతో తేడాఉంది. వాళ్ళందరూ దాదాపు ఆటోబయాగ్రఫీనంతా ఏకరువు పెట్టేసి వాళ్ళ వాళ్ళ అభిరుచులు, ఆశయాలు, అలవాట్లూ ... అన్నిటి గురించీ చిన్నపాటి వ్యాసాలు రాసి చివర్న ఎత్తూ, బరువూ, రంగూ వగైరా వగైరాలన్నీ స్పష్టంగా, వివరంగా రాశారు.

కాని విశాల విషయంలో కథ అలాలేదు. మనిషిలో సముద్రంవలె గంభీరత కనిపిస్తోంది.

ఇల్లంతా నిశ్శబ్దం.

ఇంట్లో తనొక్కడే ...

తను ఒంటరి...ఒంటరి...ఒంటరి.

అతని మనసు చితికిపోయిన నీటిబొట్టులా ఐంది.

గదిలో ... చుట్టూ సోఫాలు, ఖరీదైన ఫర్నిచర్, క్రింద నేలమీద కుంకుమ పొరపై వెండిపువ్వులు చల్లినట్టు ఎర్రగా తివాచీ ... మంచు పలకల్లాంటి గోడలపై నిలబడి నవ్వుతున్న తైలవర్ణ చిత్రాలు - అన్నిటి నడుమా మూగపోయి మౌనంగా నిలబడ్డ వాతావరణం.

ఇవన్నీ ఎందుకు...ఎవరికోసం దేన్ని సాధించడం కోసం.

తన కోసమేనా.

నో...తనకోసం కాదు కానేకాదు.



ఈ మనుషులతో ఈ సంఘంతో ఈ జలతారు ముసుగు వేసుకొని డాబూ, దర్పాలతో సమాజంలో పెద్దమనుషులుగా చెలామణి ఔతున్న వ్యక్తులతో తను చేయాలనుకుంటున్న ప్రయోగం కోసం తన సిద్ధాంతం కోసం తను సాధించాలని ఆరాటపడుతున్న లక్ష్యంకోసం.

'జీవితం ఓ నాటకరంగం మనమందరం పాత్రధారులం' షేక్స్పియరో ఎవరో అన్నాడు.

తనసలే ఒప్పుకోడు దానికి జీవితం నాటకరంగమైతే కావచ్చు మనమందరం పాత్రధారులమైతే కూడా కావచ్చు కాని ఎవరెవరికి ఏ పాత్రసవ్వాలి అన్నదాన్ని నిర్ణయించే వాళ్లెవరు. నాటకంలో ఎవరికివారే వారివారికి నచ్చిన వేషాలను వేసుకుంటారా. కాక ఇంకెవరైనా బలవంతంగా పాత్రల నంటగడతారా.

కాని తనకుమాత్రం అలాంటి అభిప్రాయం అసలే లేదు.

మనిషి ఎవని పాత్రను వాడే వేసుకుంటాడు. వాని పాత్రయొక్క స్వభావం వాని సమర్థతమీదా, తెలివిమీదా ఆధారపడి ఉంటుంది. ఎవని స్థితికీ, ఎవని సామాజిక ఉనికికీ వాడే పూర్తిగా బాధ్యుడు అనేది తన సిద్ధాంతం. మనిషి తనను తనే తయారు చేసుకుంటాడు చేసుకోవాలి. హేతుబద్ధమైన తన వాదన అదే.

తన వాదనను తన స్వతహాగా పరీక్షించుకునేందుకు తన సిద్ధాంతాన్ని తను నిరూపించేందుకు తన మేధతోనే తన జీవితాన్ని నిర్మించుకునేందుకు ఈ కృత్రిమంగా ఏర్పాటు చేసుకున్న పరిస్థితులూ, అట్టహాసాలూ, ఆడంబరం అన్నీనూ.

తన యిల్లు ఓ ప్రయోగశాల. తన జీవితం ఓ ప్రయోగం. ఈ సంఘం తన మెటీరియల్—దట్సాల్...దట్సాల్.

గదిలో అటుఇట్టూ తిరుగుతున్న మూర్తి చటుక్కున ఆగి ఎదురుగా అద్దంలో ముఖం చూచుకున్నాడు. విశ్వాసం గడ్డకట్టి రూపు దిద్దుకున్నట్టున్నాడతను. తనలో నిండుదనముంది. కళ్లలో ఓడిపోని కాంతి ఉంది. భవిష్యత్తుమీద నమ్మకముంది. మూర్తి నవ్వుకున్నాడు సన్నగా, తృప్తిగా.

బయట ఆటో ఆగిన చప్పుడైంది

టైం చూచుకున్నాడు పదీఇరవై ఐదు నిముషాలు.

విశాలే ఐఉంటుందా.

"హుస్సేన్—" కేకేశాడు నౌకరును.

"జీ..."

"ఎవరో వచ్చారు చూడు"

గబగబా పరుగెత్తాడు బయటికి.

వచ్చింది విశాలే ఐతే ఆమెతో ఏం మాట్లాడాలి తను.

అసలామె ఎలాంటిదో. తనూహిస్తున్న మనస్తత్వమే ఉందా ఆమెదగ్గర. కాక పూర్తిగా సెంటిమెంటలా. ఇంతవరకూ ఇంటర్వ్యూ చేసిన ముగ్గురమ్మాయిల్లోనూ ఏ ఒక్కరూ తనాశిస్తున్నట్టుగా లేరు. తను చేయదలుచుకున్న ప్రయోగంలో తనతో సహకరించేట్టుగా లేరు. కనీసం విశాలైనా తననుకున్నట్టుంటే ఇక తన వేట పూర్తవుతుంది. లేకుంటే మళ్లీ పాట మొదటికే.

కాని ... విశాలమీద ఎందుకో తనకు కొండంత ఆశ ఉంది. ఆమె తన మనిషేనని తోస్తోంది అవ్యక్తంగానే.

"ఎవరో అమ్మాయిగారండి —"

"పేరేమిటో."

"విశాలట"

"రమ్మను"


బయటకెళ్లిన హుస్సేన్ వెనుక తను కూడా నాల్గడుగులు నడిచాడు మూర్తి


ఆటోవానికి డబ్బులిస్తోంది విశాల. వెంబడి ఓ సూట్‌కేసుంది. లేత ఆకుపచ్చ రంగు చీర, అదేరంగు జాకెట్టు, బంగారు రంగు ఛాయలో మనిషి... వదులు జడ ... జడలో ఒక్కటే ఒకటి ఎర్రగులాబి — మనిషిలో హుందాతనముంది. ఠీవి ఉంది మగవాడ్ని ఓ క్షణంసేపు నిలబెట్టగలిగే విగ్రహముంది.

ఆటో వెళ్లగానే సూట్‌కేస్ పట్టుకుని వెనుదిరిగి కాంపౌండ్‌లోకి రెండడుగులు నడిచిన విశాలకు మెట్లమీద మూర్తి కనిపించాడు నవ్వుతూ.

చూడండి
మామూలు పంపు నీటినుండి కల్మషములను ఫిల్టరుచేసి ప్యూరిటాస్ దానిని త్రాగుటకు ఎలా 100% సురక్షితము చేస్తుందో.

కలరా, టైఫాయిడ్, రక్తవిరేచనములు,
గాస్ట్రో-ఎంటెరైటిస్ మొదలైన నీటి ద్వారా సంక్రమించే
జబ్బులు రాకుండా ఇంతకంటె మరో మంచి హామీ లేదు.








నేడే ఒక ప్యూరిటాస్ తీసుకోండి. మీకు ఆప్తులైన వారి కోసం వాడదగినది.

బల్సారా
BALSARA

Chaitra-BLS-19 Tel Rev.



"నమస్తే—" అన్నాడు చేతులు జోడించి.

"నమస్తే"

"రండి... లోపలికి."

"......" మౌనంగా నడిచింది. అతని వెంబడి. హౌస్బాయ్ ఆమె చేతిలోని సూట్‌కేస్ నందుకున్నాడు.

"కూర్చోండి" ఎదురుగా వున్న సోఫా చూపించాడు.

"మీరు—"

"నాపేరు రామచంద్రమూర్తి... వధువు కావాలని ప్రకటన చేసింది నేనే—"

"అది సరే... ప్రకటనైతే మీరే చేశారు గాని వధువు కావాల్సిందెవరికి ... మీకేనా."

మూర్తి కొద్దిగా సిగ్గుపడ్డాడు — పడి "నాకే... కావలసింది. నాకే అన్నట్టు లేదా నా ముఖం" అన్నాడు.

"మీముఖమేమైనా దినపత్రికనా ఏదైనా విషయం రాసుండటానికి —"

"అఫ్‌కోర్స్...ముఖాన్నిబట్టి కూడా మనిషి మనస్సును చదవడం నా కలవాటు. మీ కలాటి అలవాటేదీ ఉన్నట్టు లేదు."

"కాని ... మీ ముఖంలోనుండి మీ మనస్సును చదివే అవకాశం మీరివ్వందే —"

"అంటే—"

"మీరు నాల్గు వాక్యాలలో ఓ ప్రకటనను పత్రికలో పడేస్తే అప్లైచేసే అమ్మాయిలు మీ గురించి ఏమని ఊహించుకుని అప్లై చేయాలి. మీరెలా ఉంటారని ఊహించుకోవాలి. కనీసం మనిషి రూపాన్నయినా తెలుసుకోకుండా ఏ అమ్మాయయినా ఎలా హృదయపూర్వకంగా మీకు రాస్తుంది. ఓ వ్యక్తిని పెళ్ళాడబోయేముందు కనీసం ఆ వ్యక్తి ఆకారాన్నయినా తెలుసుకోకుండా పెళ్ళికి ఒప్పుకుని మీకు ఉత్తరాలురాసే మనిషినుండి మీరు ప్రేమనూ, అభిమానాన్నీ, అనురాగాన్నీ ఎలా ఆశిస్తున్నారు ... ప్చ్... ఎవరినో ఒకరిని... ఓ మగమనిషిని పెళ్ళిచేసుకుందాంలే

మజిలీ

అని సిద్ధపడి మీదగ్గరికి చేరిన అమ్మాయిల్లో ప్రేమకు బదులు ఒట్టి నిర్లిప్తతా, వ్యధా, మౌనం మాత్రమే ఉంటాయనుకుంటాను" అని ఓ క్షణమాగి "అసలు... కనీసం మీరు మీ ప్రకటనలో మీ ఫొటోనైనా వేయించాల్సింది" అంది.

"ఔను... మీరంటున్నది నిజమే."

"థాంక్స్—"

"ఇంతకూ... మీలోకూడా ఏదైనా వ్యధ ఉందా..."

"ఉంటే—"

"వింటాను."

"విని"

"వీలుంటే తీరుస్తాను."

"థాంక్స్ ... అది చెప్పుకోవలసింది ... చెప్పుకోదగ్గదీ కాదు."

"... ... ..." మూర్తి మాట్లాడలేదు. నిశ్శబ్దంగా ఆమెవంక చూస్తూ ఉండిపోయాడు.

ఈమెలో స్వతంత్రమైన ఆలోచన ఉన్నట్టే ఉంది. విషయాన్ని నిర్మొహమాటంగా మొహంమీదనే అనేయగలిగే ధైర్యం కూడా ఉంది. మనిషిలో చురుకుదనమూ, చొరవా కనబడుతున్నాయి స్పష్టంగా. తనకు కావలసిన లక్షణాలుకూడా అవే.

విశాల అన్న పాయింట్‌కూడా నిజమేనేమో ననిపిస్తోంది.

అసలు తనెవరో, ఎలా ఉంటాడో తెలియకుండానే ఏ అమ్మాయి మాత్రం ఎలా మనస్ఫూర్తిగా తనతో పెళ్ళికి ఒప్పుకుంటుంది. జీవితమంటే కళ్ళు మూసుకుని లాటరీ టికెట్ తీసినట్లు గుడ్డిగా భాగస్వామిని ఏరుకోవడం కాదుగదా.

ఇంతలో హౌస్బాయ్ టీ తెచ్చాడు లోపల్నుండి.

"చాయ్ తీసుకోండి."

విశాల ఎటో చూస్తున్నదలా తలెత్తి మూర్తి ముఖంలోకి ఓ లిప్తపాటు చూచి చేరోని టీ కప్పును తీసుకుంది.

"మీరు దేనిగురించో బాధపడుతున్నట్టున్నారు"

"ఎందుకలా అనుకుంటున్నారు మీరు."

"మీ కళ్ళలో బాధ తాలూకు నీడలు కనిపిస్తున్నాయి."

"ఇంకా..."

"ఇంకేమీ లేదు,"

"నా కళ్లలో విరక్తి తాలూకు జీరలు కూడా కనిపించడంలేదా మీకు."

"మొత్తానికి వయసుకు మించిన ఆలోచనల ఛాయలు కనిపిస్తున్నాయి మీలో"

"అవి ఆలోచనలుగావు. అనుభవాలు నా ముఖంపై పులిమిన పిచ్చిగీతల నీడలు."

"మీరు చిత్రంగా మాట్లాడుతారు."

"నన్ను మీరు అని సంబోధిస్తున్నారు ... నేనింకా మీకు చులకనగా కనిపించడం లేదూ—"

"చులకనగా కనిపించడం ఎందుకు."

"వనిత తనంతట వలచి..."

"మీరు వలచివస్తున్నారా ... లేదన్నారు గదా ఇంతకుముందే"

"వలచినా వలపులేకున్నా రానైతే వచ్చాను గదా."

"నాకు మనిషన్న ప్రతిప్రాణిని ముందుగా గౌరవించడం మాత్రమే తెలుసు."

"ఇప్పుడు మీరు నన్ను గౌరవిస్తున్నారా."

"... అనే అనుకుంటున్నాను."

"మొహమాటంకోసం నవ్వుతూ మాట్లాడుతున్నారేమోననుకున్నాను."

"కాదు..."

"థాంక్స్."

ఏమిటీమె ధోరణి. మాట్లాడే తీరు గమ్మత్తుగా ఉంది. ప్రతి మాటా ఓ ఎండు పుల్లలా ఉంది. భావాలను అవి చాకచక్యంగా విరిచిపారేస్తోంది.

"పెళ్ళిగురించి మీ అభిప్రాయం ఏమిటి" అన్నాడు సూటిగా.

"ఎవరిపెళ్ళి గురించి."

"ఎవరిదీకాదు... అసలీ పెళ్ళి అనే తంతు ఉందే... దాని గురించి."

"పెళ్ళి మనుషులను కలుపుతుందని అనుకుంటారు అందరు."


మీరూ కూడా ఇంత ఆకర్షణీయంగా కనబడాలంటే, ఈ గుర్తు జ్ఞాపకముంచుకోండి!
ఇది పోదార్ టెక్స్‌టైల్స్ వారి గుర్తు!
PODAR textiles
సూటింగ్స్ ★ షర్టింగ్స్
మరియు చీరెలు
RADEUS-PT-18

రండి! **గొప్ప అవకాశం!** దయచేయండి!


దసరా, దీపావళి పండుగల సందర్భము

మొదటి సారిగా గొప్ప తగ్గింపు రేట్లు - నూటికి 5 రూ నుండి 25 రూ. వరకు - రండి నేడే విచ్చేయండి మీకు కావలసిన అన్నిరకముల వస్త్రములకు, పట్టుచీరెలతో సహా-

ఊర్వశీ షోరూం ఫోన్ నెం: 23575

అరండల్‌పేట మెయిన్ రోడ్డు – ఓవర్‌బ్రిడ్జి వద్ద

గుంటూరు - 2



మజిలీ

"మీరలా అనుకోవడంలేదా."

"పెళ్ళి అనబడేది భౌతికంగా మనుషులను కలిపితే కలపవచ్చుగాని మనసులను మాత్రం తప్పకుండా ఒక్కటిగా చేయలేదు."

"ఎందుకు..."

"మనిషి కళ్ళకు కనబడేది ఎదుటిమనిషి అందం, ఆస్తిపాస్తులే కాబట్టి-"

"కళ్ళకు మనస్సు కనబడదని మీ ఉద్దేశ్యమా."

"కాదు ... మనిషి ఎదుటి వ్యక్తిలోని మనసును చదివేందుకు...వాళ్ళమధ్య పరస్పరావగాహన ఏర్పడేందుకు ఆ వ్యక్తుల నడుమ కొన్నిరోజుల స్నేహం ఉండాలి తప్పకుండా. స్నేహం లేకుండా ఓ మనిషిని అంచనా వేయడం అసమగ్రమే ఔతుంది."

"... ..."

"ఇప్పుడు జరుగుతున్న పెళ్ళిళ్ళలో వధూవరులకు స్వేచ్ఛలేదు ఎవరో వెదికిన సంబంధాన్ని ఇంకెవరో ఏదోచూచి చేసుకుంటున్నారు దీనివల్ల ఎక్కడో దొరికిన పెన్ను క్రింది భాగానికి ఇంకెక్కడో రిపేర్ కొట్లో వెదికి తెచ్చుకున్న కాప్ అమర్చినట్లుంటున్నాయి జంటలు."

"దీనిగురించి మీరేమనుకుంటున్నారు మరి"

"మనుషుల్లో స్వంతమైన ఆలోచన, స్వేచ్ఛాభిలాష లేనంతకాలం ఇదింతే"

"అంటే పెళ్ళి చేసుకోవాలనుకొనే ప్రతి యువతీ యువకుడూ తన భాగస్వామిని నిర్ణయించుకోమంటారా"

"అలా చేయడంలో తప్పేమిటి ?"

"చేస్తే అది తల్లిదండ్రులను ఎదిరించి వాళ్ళను ధిక్కరించినట్లుకాదా"

"పెళ్ళి చేసుకునేదీ – చేసుకుని కష్టాన్నో సుఖాన్నో దేన్నయినా అనుభవించేదీ వధూవరులేగానీ వాళ్ళ తల్లిదండ్రులు గారు. ఐనా మనుషుల్లోని మూర్ఖత్వాన్నెదిరించడం తప్పని నేనసలే అనుకోను"

"ఐతే పరస్పరం ఒకర్నొకరు అర్ధం చేసుకుని, ప్రేమించి పెళ్ళాడిన మనుషులందరూ సుఖశాంతులతో కాపురాలు చేసుకుంటున్నారా ఐనా పెళ్ళి తర్వాత మనసుల్లో మార్పు రావచ్చుగదా మరి అప్పుడో"

"మనసులు కలిసి పెళ్ళి జరిగిన తర్వాత

వాళ్లిద్దరూ రిలేటివ్ మనుషులైపోతారు. ఒకరి చర్యలు తన భాగస్వామి చర్యపై, నడవడిపై, ఆ ప్రవర్తనపై ఆధారపడి ఉంటాయి. ఇద్దరిలోనూ ఏ ఒక్కరో దారి తప్పి పోతున్నారూ అంటే దానికి కారణం ఆ మిగిలిన వేరొక మనిషే అయిఉంటాడు. అలా పతనం దిక్కువక్రీభవిస్తూ దిగజారిపోయే వాళ్ల దురదృష్టానికి వాళ్లే బాధ్యులు. తప్పు వాళ్లదేకాబట్టి దాని ఫలితాన్ని కూడా వాళ్లే అనుభవించాలి. అది స్వయంకృతాపరాధం''

"దీన్నిబట్టి చూస్తే మీకు జీవితం మీద కొన్ని నిర్దిష్టమైన ఆదర్శాలూ, బ్రతుకు గురించి కొన్ని ప్రత్యేకమైన సిద్ధాంతాలూ ఉన్నట్టనిపిస్తున్నాయి—''.

"సిద్ధాంతాలూ...క్రమశిక్షణా ఉండడం వేరు. వాటిని ఆచరించగలిగి అనుకున్నట్లుగా నడవగలగడం వేరు."

"అంటే..."

"కొన్ని కొన్ని సార్లు అవ్యక్తంగా మనిషి జీవిత గమనం చటుక్కున ఓ అనూహ్యమైన మలుపు తిరుగుతుంది...ఆ మలుపు పూలతోటలోకి నడిపించుకుపోవచ్చు...ముళ్ల బాటలోకి విసిరేయచ్చు...అప్పుడప్పుడు మనుషులు నేరం లేకుండానే శిక్షను అనుభవించాల్సిన పరిస్థితులెదురవుతుంటాయి... వాటికి బాధ్యులనిగానీ...కర్తలనిగానీ... కారకులనిగానీ ఎవరూ ఉండరు...అలాంటప్పుడు దెబ్బతిన్న మనిషి తనకిష్టం ఉన్నా లేకపోయినా మారిపోయిన దారిలోకి నడవక తప్పదు. కొత్తదారి రాళ్లబాటైనా, సిమెంటు రోడ్డయినా సాగిపోకా తప్పదు. ఆ క్షణాల్లో ఆ వ్యక్తికున్న సిద్ధాంతాలూ: ఆదర్శాలూ, ఆశలూ అన్నీ మట్టిగొట్టుకుపోయి గాలిలో కలిసిపోకా తప్పదు— వాళ్ల జీవితాలు చిరిగిన గాలి పటాలు. పగిలిన గాజు బొమ్మలు. రంగు లాక్కుపోయి చెడిపోయిన చిత్రాలు. అవి నవ్వుతాయి వికృతంగా గేలిచేస్తాయి బిగ్గరగా. గుండెలపై ముద్రించుకుపోతాయి శాశ్వతంగా—''

విశాల కన్నుల్లో సన్నగా నీటి పొరలాంటిదేదో కదులుతున్నట్టనిపిస్తోంది. మంచుపొగలు అలుక్కున్న అద్దంలా తయారైంది. గతం లీలగా కనబడుతోందామె కన్నుల్లో. మనిషి చలించిపోతున్నది.

"మీ వెనకేదో వేదన దాగి ఉన్నట్టుంది"

"... ... ..." విశాల మాట్లాడలేదు.

రాలిన ముత్యాలు

శ్రీ సోమసుందర్

తన్ను తాను తెలుసు కో
లేనివాడు పశువుతో
మాన్యుడన్న మాటకేం ?
గాని లోకలేదు, గా
ర్దభమైనా ఒక్కటే !
ఇభమైనా ఒక్కటే !
మనిషి మనిషి కానిచో... ★

అలాగే చూస్తోంది పరధ్యానంగా.

"విశాల గారూ..."

"యస్...సారీ.. నేనేదేదో మాట్లాడుతున్నాను. మీకేమైనా కష్టం కలిగిస్తే మన్నించండి,."

"నో. నా బెటాల్."

హూస్సేన్ వచ్చి కప్పులను తీసికెళ్లాడు,

ఇప్పుడు తనేం చేయాలి. విశాలేమో సరైన మూడ్‌లో ఉన్నట్టులేదు. వర్షించబోయే మేఘంలా వుందామె. ఇలాటి స్థితిలో ఆమెను సూటిగా ప్రశ్నవేసి తనక్కావలసిన సమాధానాలను రాబట్టుకోవడం సమంజసంగా తోచడంలేదు.

మొత్తానికి మనిషిలో తనాశిస్తున్న లక్షణాలున్నాయి చాలామట్టుకు...తనకు సరిపోయే వ్యక్తిలానే కనిపిస్తోంది.

కాని—మాటల్లో ఇంత విరక్తి, జీవితంలో ఓడిపోయినట్టు ఒట్టి నిర్లిప్తతా, నీరసం, నిరాశా ఎందుకు.

ఈ ప్రేమ... పెళ్లి...వ్యవహారాల్లో ఇది వరకే చిక్కి ఎదురుదెబ్బ తినలేదుగదా ఈమె.

ఒకవేళ...తనసుకున్నట్టుగానే బ్రతుకులో ఓడిపోయిన మనిషే ఐతే విశాల గురించి తనేమని అభిప్రాయ పడుతాడు.

తన దృష్టిలో విశాల ముఖ్యంకాదు. విశాల మనసే ప్రధానం.

ఆమె మనసుగనుక ఇంకా నిర్మలంగా ఉంటే...తను తప్పకుండా విశాలను ఎంతో సానుభూతిలో దగ్గరికి తీసుకుంటాడు.


ఐనా—ఇప్పుడే విశాల గురించి ఆమె ఓడిపోయిన మనిషనీ, ఎదురుదెబ్బతిన్న మనిషనీ.. దారితప్పిన మనిషనీ... తనెందుకనుకుంటున్నట్టు.

తనకు ఆమె గురించి తెలిసిందేమిటి...ప్చ్ ఏమీలేదింకా.

"మీరు ప్రయాణంలో అలసిపోయినట్టున్నారు...కాస్సేపు విశ్రాంతి తీసుకుంటారా తర్వాత మాట్లాడుకుందాం"

"నోనో..అలాంటిదేమీ లేదు. ఈ చిన్న చిన్న ప్రయాణాలకే అలసిపోయేంత నాజూకైనదాన్ని గాను నేను. ఐయామాల్‌రైట్."

(ఇంకా వుంది)



ఎస్. ఎమ్. ఎమ్. ఏలూరు

పాపం. చాలాకష్టపడుతున్నారు. నువ్వు నీలాంటి వాళ్లు ఎంత తలబద్దలు కొట్టుకున్నా మగవాడి మనస్తత్వం మారనంత కాలం మీ ప్రయాస ఎడారిలో వానకురిసినట్టే.

నిజమే. అలాగని ఏ పిల్లమేఘమేనా కురియక పోతే ఎడారికి తడి తెలిసేదెట్లా పూరుకుంటే అసలేం సమస్యలే లేవనుకుంటారు. కాస్త యిలా రాకిగోల చేస్తుంటేనైనా ఆలోచించే అవకాశం వుంటుంది. కాలగతిలో బండరాళ్లు పగులేస్తున్నాయి. పూరంత కొండబండలు గులకరాళ్లుగా రూపాంతరం చెంది పోతున్నాయి. వీటికి మించిన పాషాణాలా మగవారి మనసులు'

కె. బి. హెచ్. ఎమ్. విజయవాడ

హోల్డ్ ఈజ్ గోల్డ్ అన్నారు పెద్దలు. మరి మోడరన్ ఈజ్ ప్లాటినమ్ అనవచ్చా' యింకే మైనా లోపాలు వున్నాయా?

ఏం? పాతబంగారం కొత్త కాలానికి తగ్గట్టు మెరిపించి చేయించుకోకూడదా?!

బి. ఎమ్. కె. చిత్తూరు

పిల్లలెప్పుడూ తల్లి పక్షంగా వుంటారెందుకు?

ఏముంది! తల్లి వాళ్లకేం కావాలో అవి కొంటుంది నాన్నారు తనకేం కావాలో అవి వానిగాడికి కొంటారు అంచేత.

జి. వి. పి. విశాఖపట్నం

నేను మహిళాభ్యుదయానికి వ్యతిరేకిని కాను. కాని మీరు సమానత్వం అంటున్నది మహిళాలోకాని కంతటికీ వర్తించాలి. చంటిబిడ్డను చెట్టుకింద వుయ్యాలలో పడుకోపెట్టి తట్టలతో రాళ్లు యిసుకా మోసే.

వారినీ ఇప్పుడు అడిగి చూడండి. సమానత్వం జీతనాలలో వచ్చిందో లేదా. అది పూర్వం మగకూలీ కిచ్చేదానిలో సగానికంటే తక్కువ కూలి డబ్బులు పుచ్చుకుని ఎక్కువ చాకిరి చేసేది స్త్రీ. ఇప్పుడు ఆ రోజులు పోయాయి. యింకా పోతే చని తెలియని స్థితిలో వారుంటే వారి తరపున పోరాడవలసింది సాటి మనుషులు. లోకం తెలిసిన వ్యక్తులు. వెట్టి చాకిరీ కట్లు తెంచుకోగా లేనిదీ సమాన కూలి సాధించడం కష్టతరం కాదు యీ నాడు.

టి.ఎస్.కె. మడకశిర.

ఈనాడు వెలువడుతున్న మహిళల పత్రిక లపై మీ అభిప్రాయం.

బాగానే వుంటున్నాయి. కాని ఇప్పుడూ ఇంకా పసుపెలావాడాలి? కుంకం ఎలా తయారు చెయ్యాలి? 'గంపెడు మందార పువ్వులతో సూనె ఎలా చేసుకోవాలి? మిఠాయి బూరెలు, గోధుమ గారెలు అంటూ వీటికే ఎక్కువభాగం కేటాయించేసి స్త్రీల సమస్యల జోలికిపోడం లేదనిపిస్తుందినాకు. పత్రికలు కనుక 'అమ్మకం' పాయింటు చూడవలసినదే. కావి—పుణ్యం పురు

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

షార్థం కలిసొచ్చేవర్ధాన్వేషణ చేయడంలేదు. ఏదో పేరొచ్చిన మహిళగురించో, సంస్థగురించో రాయు గానేసరికాదు సాఫీగా సాగిపోతున్నట్టు కన్పిస్తున్న ఈ మహిళాలోకపు పునాదు లెలా పరిస్థితులని ప్రభవానికి కుతమతలాడిపోతున్నాయో గ్రహించ లేకుండా వున్నారు. ఈ అస్తవ్యస్తపు పరిస్థితు లతో సంధియుగంలో వున్నట్టున్న ఆడదాని అసలు మనసుకి పరిస్థితికి, కోరదగ్గ ప్రగతికి అద్దంపట్ట కల్గిననాడే యీ ఆడవారి పత్రికలు సాంఘిక ప్రయోజనాన్ని కూడా సాధిస్తాయి. లేక పోతే ఇవీ ఇతర పత్రికల్లాగే కాలక్షేపం?

ఎస్.ఆర్.ఆర్.ఎన్. కొడంగల్.

ఈనాటి సినిమాలలో స్త్రీల పాత్ర ఎట్టిది?

హీరోగారు ఒప్పుకున్నమేరకు, దర్శకుని కష్టమైనంతవరకు వుంటుంది. ఇంకా తెలుగులో నయుంట తమిళంలో హీరోలు ఎడిటింగు దగ్గిర కూర్చుని హీరోయిన్ పాత్ర 'తమ కవసరం అయినంత మేరకే వుండేలా చాలా కష్టపడతారట. ఆడది లేక కథ సాగదు కనుక, గ్లామరు కొరవడుతుంది కనుక, హీరోగారి కుప్పిగంతులకి ప్రేమ ఫుట్బాలుకి కావాలి కనుక—నటీమణుల అవసరంగాని లేకపోతే మన కమిడియన్లలాగా మగాళ్లచేతే ఆడవేషాలు వేయించి అయిందని పిస్తురు మన నిర్మాతలు — డబ్బుపెట్టే నిర్మాతకి ఏం స్వేచ్ఛ వుందో నాకు తెలియదుగాని కథ దగ్గిరనుంచి రిలీజుడేటు దాకా, వందరోజు లాడించేదీ లేనిదీ నిర్ణయించేదాకా అంతా హీరో మయం! కాని కర్మ, మన రాష్ట్రంలో ఆడ వాళ్లు చూస్తే తప్పించి సినిమాలకి డబ్బులు రావు కనుక స్త్రీ పాత్రలని సృష్టించి ఏడిపించి, రకరకాల హింసలు పెట్టించి—సుఖాంతం చేయడానికి హీరోని కారణంచేసి ముగిస్తారు! అందుకే మన సబ్జక్టు ఆడ సబ్జక్టు అయినా అది హీరో చుట్టూ తిరక్క తప్పదు. ఇప్పుడిప్పుడే స్తంభించి పోయిన యీ వాతావరణంలోకి కాస్త చిరుగాలి వస్తున్నట్టనిపించేలా చేయాలని సతమతమవు తున్నారు. యువదర్శకులు.

డి.ఆర్.ఆర్. పెదగుండవెళ్ళి!

స్త్రీ తనభర్త అంటే మనసులో ప్రేమ వున్నా పైకి యిష్టంలేనట్టు ప్రవర్తిస్తుంది. ఎందుచేత?

ఈదేశంలో 'చెడిపోయిన 'వాళ్లే తప్ప 'ప్రేమ' పైకి ప్రదర్శించరని కద—మనవాళ్లు చెప్పడం ఉదాహరణకి చూడండి — తెలుగు సినిమాల్లో "వాంప్" ప్రేమ ప్రదర్శిస్తుంది. 'నాయిక' కొంగుకప్పుకొని పాదధూళి తీసుకొంటుంది. ఈ 'నాయిక' పెళ్లి కాకముందు ద్వంద్వార్థపు యుగళగీతిక పోరాడా, పాడుతూ, వళ్లారా హీరోని పెనవేసుకుంటూ ఒళ్లు తెలియనట్టు ప్రవర్తిస్తుంది. అదే పెళ్లి కాస్తా కాగానే మేం భాషా, ప్రవర్తనా ఓవర్నైట్ మార్చేస్తుంది? తరతరాలుగా మన సంప్రదాయంలో ప్రేమ అన్నది పడకటింటికే—పరిమితం అయిపోయి వుండడం కూడా ఇంకో కారణం అన్నా తప్పు లేదేమో?

వి.జె.ఎస్.జగదల్‌పూరు.

ఆడది అంటే వంట ఇంటికే పరిమితం అను కునే మగవాళ్లనేమనాలి?

తమ ఘనత తాము తెలుసుకోలేనివాళ్లు అనాలి. నలభీమపాకం అన్నారేగాని దమయంతీ ద్రౌపతీ పాకం అనలేదు. అంచేతవంట ఇంట్లో ఘనత వహించ కల్గినవాడు మగవాడే—ఆ ప్రసిద్ధి వైభవ సంపత్తీ కీర్తినీ వదులుకున్నాడు పాపం. అందుకే ఇప్పుడు ఈ కసి!

ఎమ్.ఆర్. విజయవాడ,

పురుషుడు గొప్పా? స్త్రీ గొప్పా? ఏ విషయంలో?!

వంటలు

అరటి పళ్లతో కస్టర్డు

కావలసిన వస్తువులు: అరటి పళ్లు 10 కస్టర్డు పొడి—25 గ్రాములు, పాలు-కప్పు, పంచదార — సరిపడునది, వెనిల్లా ఎసెన్సు-కొద్ది చుక్కలు, నిమ్మరసం-ఒక చెంచా.


తయారుచేయు విధానం: కస్టర్డు పొడి పంచదార కొద్దిగా చల్లని పాలు కలిపి మెత్తటి ముద్దగా చేయాలి.

మిగతాపాలు మరగబెట్టి ఈ ముద్దపైన పోయాలి. వాటిని బాగా కలిపి మళ్లా పొయ్యి మీద ఉంచాలి. స్పూనుకి అంటుకొనేవరకు ఉడకనియ్యాలి. సువాసనకు కొద్ది చుక్కలు వెనిల్లా ఎసెన్సు కలపాలి.

తరువాత చల్లారనివ్వాలి. అరటిపండు తొక్కవలిచి సన్నని చక్రాలుగా కోసుకొని వుంచుకోవాలి. పైది చల్లారాక ఈ అరటి పండు ముక్కలు అందులో కలపాలి. రంగు పోకుండా వుండడానికి కొద్దిగా నిమ్మరసం అరటి పండు ముక్కలమీద చల్లాలి.

ఈ ముక్కలు అందులో కలిపాక ఏదైనా పళ్లెంలో పెట్టుకోవాలి.

—చిత్రపు లక్ష్మి.


పుట్టినరోజును
మధురవంతం చేయండి
ప్యారీస్ రకాలలోంచి ఏరు కోండి: చాక్లెట్ ఎక్లెయిర్స్, కోకోనట్ ఎక్లెయిర్స్, పైన్ ఆపిల్ లికర్స్, ఆరెంజ్ లికర్స్, లాక్టో బాన్ బాన్స్ ఇంకా ఆరెంజ్ క్యాండీలు.
Parry's
ప్యారీస్ జీవితాన్ని
మాధుర్యం చేస్తుంది!
PRS/2142 TEL
ప్యారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాస్ 600 001

ధర్మపథం

ఉత్తమమైన ఉపకారం

మానవుడుగా జన్మించినందుకు తన సుఖాన్నే చూచుకోకుండా ఇతరులకు ఉపయోగపడాలి. లేనప్పుడు అతనిలో మానవత్వం లేదని అనుకోవలసి వస్తుంది.

ఉపకారబుద్ధి ఉన్నా అందరికీ సాగదు. ఉన్నత పదవిలో ఉన్నవారూ, కలిగి ఉన్నవారూ పైవారికి ఉపకారం చెయ్యగలుగుతారు. అందులోనూ ధనవంతులు సులభంగా ఇతరులకు సహాయ పడగలరు, తాముచూపే త్యాగాల మూలంగా.

ఉదారులైన శ్రీమంతులు సామాన్యజనుల ఉపయోగార్థం సత్రాలు కట్టిస్తారు. విద్యాలయాలు స్థాపిస్తారు. దాన ధర్మాలు చేస్తారు. అనాథులకూ, బీదలకూ, డబ్బు యిచ్చి ఎంతో సహాయపడతారు.

ఉదారుల ఉత్తమ స్వభావాన్ని కనిపెట్టి వారివల్ల డబ్బు సంపాదించాలనే తలపుతో కొందరు లేతవయస్సులో ఉన్నవారు తాము అనాథులమనీ, చిన్నప్పుడే తలిదండ్రులు మరణించారనీ, తిండికి లేక అవస్థపడుతున్నామనీ, ధన సహాయం చెయ్యవలెననీ ప్రార్థిస్తారు. కొన్ని నిజం కావచ్చు. కొన్ని కాకపోవచ్చు. అందరూ నిజమే చెప్తారని అనుకోవడానికిన్నీ వీలు లేదు. అలాంటివాళ్లకు డబ్బిస్తే దాన్ని స్వేచ్ఛగా ఖర్చుచేసి మళ్లొకరి దగ్గరకు యాచనకు బయలుదేరుతారు. అలాటివాళ్లకు డబ్బివ్వడం సోమరితనాన్ని ప్రోత్సహించినట్లే అవుతుంది. వాళ్లకు ఇదొక వృత్తిగా తయారవుతుంది.

వాళ్లకు డబ్బు ఇవ్వడం కంటె జీవనానికి తగిన పనిని చేసుకునేటట్లు ప్రోత్సహించడమే ఉత్తమమైన ఉపకారం. వాళ్లకు డబ్బుకు బదులుగా పని యిచ్చి, ఆ పనికి తగిన వేతనం ఇచ్చి, పనిచెయ్యడానికి ప్రోత్సాహాన్ని కలిగించాలి. పని చేస్తేనేగాని డబ్బు దొరకదని తెలిస్తే, సోమరిపోతులు కూడా మొదట్లో విధిలేక పని చెయ్యడానికి ప్రారంభించి క్రమంగా శ్రమజీవనానికి అలవాటు పడిపోతారు.

పని చేస్తేనే తప్ప బతికే మార్గం లేదనే నమ్మకం కలిగినప్పుడే అందరూ పనికి సిద్ధపడతారు. లేకపోతే "ఊరికే వస్తే ఎందుకు పని చెయ్యాలి ?" అనే ఆలోచన కలుగుతుంది.

యాచనా వృత్తి విరివిగా సాగుతున్నందు వల్లనే మనదేశం అభ్యున్నతికి రాలేకుండా ఉన్నది. కష్టపడి పనిచెయ్యకపోతే ఏదేశమయినా ముందుకు రాలేదు.

– బులుసు వేంకట రమణయ్య

వారఫలం

15-10-1976 శుక్రవారం మొదలు 21-10 1976 గురువారం వరకు

మేషం :– వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాటివారిలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. మీకు ముమ్మందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు – ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం :– మీ ఆలోచనలు ఫలిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో సాటివారిపోటీ తగ్గుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అనుకూలమైన వార్తలను వింటారు.

మిథునం :– వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. రావలసిన డబ్బు అందు తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు – ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

కర్కాటకం :– శ్రమకలుగు తుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయోజనంగల సంభాషణలను జరుపుతారు. స్త్రీలకు – కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

సింహం :– మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు. ప్రయాణాల్లో శ్రమకలుగు తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు –ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కన్య :– అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు –కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

తుల :– వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు – ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

వృశ్చికం :– సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు –అనవసరమైన వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు :– ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. రావలసిన డబ్బు అందు తుంది. వారం మధ్యలో ఆందోళనకలుగు తుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు –ఆరోగ్యం బాగుండదు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

మకరం :– మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో లాభదాయకమైన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు – కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

కుంభం :– సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగు తుంది. వృత్తిలో సాటివారి పోటీపెరుగు తుంది. భాగస్వాముంతో కలిసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు – ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం :– స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. స్త్రీలకు – బంధుమిత్రులను కల్సుకొంటారు. వినోదకార్యక్రమాల్లో పాల్గొంటారు.

– మహేష్



సీరియల్

డాక్టర్ వనిత

గంటి వెంకటరమణ

2

(గత సంచిక తరువాయి)

నీ జుట్టు ఎప్పుడు దువ్వుతానా అని రెండేళ్ళనుంచి అనుకుంటున్నాను మీ మావయ్య వచ్చేలోగా నీ జుట్టు సరిచేస్తాను; అంది శ్రీదేవి వనిత జుట్టు చేతో పాయలు తీస్తూ.

వనిత ఆలోచిస్తోంది. చిన్నప్పటినుంచీ మేనమామ భార్య తనని అపురూపంగానే చూస్తోంది.

తన తల్లి దురదృష్టవంతురాలు. తండ్రి ఆమెను వదిలి వెళ్లిపోయినప్పటినుంచీ మేనమామ పెద్ద కొడుకు శ్రీరంగనీ, గోకుల్‌నీ తన చేతుల్తో పెంచి పెద్దచేసింది. శ్రీదేవిని కాలు కదపనీయకుండా వెట్టిచాకిరీ చేస్తూనేవుంది యీ క్షణం వరకూ. తనపట్ల యింత ప్రేమాభిమానాలు చూపుతున్న యీమే తన తల్లిపట్ల నిర్దాక్షిణ్యంగా వుండిపోయింది. తను ఏమని ప్రశ్నించగలదు. తల్లి చేసే వెట్టిచాకిరీకి తనని యింత పెద్దదాన్ని చేసి చదువు సంధ్యలు చెప్పించింది. తనకి ఆరోజు బాగా గుర్తు ఆవేళ —

'శ్రీదేవీ ! యామిని వొంట్లో బాగులేదని మూలుగుతోంది. ఈ ఒక్క రోజుకీ ఆ వంటపని ఏదో నువ్వుచూసుకోమ్మా', తాతగారువేణుగోపాలంఅన్నారు.

డాక్టర్ వనిత

శ్రీదేవి మావగారి వైపు ఒక క్షణం చూసి 'క్షమించండి నాకు పొయ్యి అంటించడం రాదు. నే నెప్పుడూ వంటా వార్పూ చేసినది లేదు మా యింట్లో. వదిన కాస్సేపు విశ్రాంతి తీసుకునే చేస్తుంది', అంది.

ఆయన మ్రాన్పడినట్లయారు

ఆ మధ్యాహ్నం తనని ఒడిలోకి తీసుకుని కంట తడిపెట్టారు అప్పుడే తెలిసీ తెలియని వయసులో వున్న తనతో దుఃఖాన్ని పంచుకుని వుపశమనం పొందేవాడిలా అన్నారు.''యామినిని ఎంత గారాబంగా పెంచాను ? అందరూ సుశీలో, సుగుణో అని పేరు పెట్టమంటే పెద్దదయాక దాన్ని సుశీలమ్మా, సుగుణమ్మా అని పోతారని పేరుకూడా ఎంచి పెట్టుకున్నాను.

'నేను చదువుకోను నాన్నా. నాకీ వెధవ చదువు వొద్దు', అంది పుస్తకాలు గిరవాటువేస్తూ.

'ఒద్దులేమ్మా నీ కిష్టం లేని పని నీచేత చేయించను', అని చదువు మాన్పించేశాను ఆరోజే నాలుగు తగిలించి బడికి పంపివుంటే యివాళ యింత అవస్థ పడేదా... నీకోసం నీ కడుపు నింపడంకోసం, నీకు చదువు చెప్పించి వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు మీ అమ్మ యీ యింటికి పనిమనిషికన్నా హీనం అయిపోయింది తల్లీ.

నువ్వు బాగా చదవాలి మీ నాన్నని...''

ఆయన ఆవేశంతో మరి మాట్లాడలేక పోయాడు. తల్లి ఎప్పటినుంచో యీ యింటికి చాకిరీ చేస్తోంది శ్రీదేవి తనని చూసినట్లే తన తల్లిని చూడకూడదా ? వనిత యీ విధంగా ఎన్నో తలుచుకుంటూనేవుంది. శ్రీదేవి జడ వేయడం పూర్తిచేసి కనకాంబరాలన్నీ మాలగా కట్టి నాలుగు మడతలు వేసి వ్రేలాడేట్లు తలలో తురిమింది అంతటితో తృప్తి పొందనిదానిలా తనవైపు తిప్పుకుని గర్వంగా ఓసారి చూసింది

'అత్తయ్యా పెద్ద బావా అక్కా రారా యిప్పట్లో !'

శ్రీదేవి వుత్సాహం కొద్దిగా జారినట్లయింది దాన్ని కప్పిపుచ్చుకుంటూ 'వస్తారు వనితా గబ్బు యింకా సంపాదించాలి. రావాలి అని యిద్దరికీ పట్టుదలగా వుంది డబ్బేమీ చేదు కాదుకదా సంపాదన విలువ తెలిసినవాళ్ళు డబ్బును వదులుకోరు. ఎప్పుడో ఒకప్పుడు రాకుండా పోరు అంతవరకూ గ్యారంటీ యివ్వగలను', అంది

యామిని కూతురికి అన్నం పెట్టి పక్కనే నిలుచుంది. ఎప్పుడో తెలిసీ తెలియని వయసులో భర్తకి కూడా అలాగే కంచంలో అన్నీ వడ్డించి ఎక్కన నిలబడేది యిప్పుడు కూడా అలాగే ఒదిగి నిలుచుంది. ఆమె మనసు సముద్రపు లోతుకన్నా ఎక్కువైంది. ఆమె ఏమని కోరుకుంటుందో, ఏమి ఆలోచిస్తుందో వనితకి అవగాహన కాదు ఎంతో ప్రయత్నం చేస్తుంది తల్లిని అర్థం చేసుకోవాలని కానీ అంతు చిక్కడంలేదు. 'కూర్చోమ్మా', అంది వనిత తల్లి చేయి పట్టుకుని

'అయ్యో ! మడి వనితా ! మీ అత్తయ్య చూస్తే...' అంది ఖంగారుగా చుట్టూ చూస్తూ.

వనిత తెల్లబోయింది. కొడుకుల్ని విదేశాలకు పంపి తనూ వాళ్ళతో ఓసారి ట్రిప్ కొట్టి వచ్చిన మేనత్త ''బయట జేరుతే'' స్నానం చేసి యింట్లో తిరిగేసే ఆమె... ''మడి'' పేరు చెప్పి తల్లిని శాసించడం...వనితలో ఏ మూలో విప్లవం లాంటిది తలెత్తింది.

'సరేలేమ్మా', అని భోజనం అక్కడికే ముగించేసి బయటికి వచ్చింది. కుటుంబ సభ్యులందరూ యిప్పటిదాకా పలకరిస్తూనేవున్నారు. యిరుగూ పొరుగూ వున్న దాయాదులూ వారి మనవలూ వనిత ఢిల్లీనుంచి వచ్చిందని తెలిసి ఒక్కొక్కళ్ళు ఒక్కోసారి తొంగిచూసి పోతూనేవున్నారు. ఇంతవరకూ ఆ యింటి చిన్నయజమాని నరసింహస్వామి రాలేదు ఆయన కారు దిగినట్లు లోపల ఎక్కడో వున్న వనితకి అర్థం అయింది. కారు డోర్ వేసిన చప్పుడు అతను వేయడం ఒక మాదిరిగా వుంటుంది. చిన్నప్పటినుంచీ వనిత అది గమనిస్తూనేవుంది.

వనిత తాతగారికి యాదగిరి నరసింహస్వామి కలలో కనిపించినప్పుడు ఆయన కొడుక్కి ఆ పేరు పెట్టాడు. నరసింహస్వామీ అని ఆయన నోరారా పిలుస్తాడు. స్నేహితులూ, బిజినెస్ పార్ట్నర్లూ అతన్ని 'మిష్టర్ నరహరి' అంటారు.

వీధిలోంచి వస్తూనే గలగలా మాట్లాడేస్తున్నాడు నరహరి 'ఏమిటే యివాళ మన యిల్లు పెళ్లివారిల్లులా వుంది ? ఏమిటి కథ ! శ్రీదేవీ యీ సూట్‌కేస్ ఎవరిదోయ్. వారేవా ఈ తట్టా బుట్టా...ఓహ్ ఈ తాజ్‌మహల్...ఏసీ అమ్మగారు దయచేసారన్నమాట ... వనితా !'

వనిత నవ్వుతూ బయటికి వచ్చింది. దూరంగా తలుపుకి చేరగిలబడి నిలబడిపోయింది.

నరహరి పెద్ద పెద్ద కళ్లద్దాలున్న ఫ్రేమ్ సరిచేసుకుంటూ, మొహంమీద పడ్డ వెంట్రుకల్ని సుతారంగా వెనక్కితోసి 'చాలా పెద్దదానివై పోయావోయ్. మరిచిపోయాను డాక్టరుగారు కదూ...' అని 'యిలారా వనితా' అన్నాడు రెండు చేతులూ చాపి.

మావయ్యని చూడగానే వనిత కళ్ళు ఆనందంతో తడిసాయి. అతను అప్పటినుంచీ యిప్పటిదాకా ఒకేరకం మనిషి వనిత మూడు అడుగులు వేసి అతని గుండెలమీద తల వాల్చింది 'యామినీ!' నరహరి కేక విని చెల్లెలు పరిగెత్తుకు వచ్చింది. ఆ వెనుక శ్రీదేవి వచ్చింది

అతను వనిత శిరస్సుమీద చేతిని వుంచి కళ్లజోడు తీసి చెమర్చిన కళ్లని తుడుచుకుని 'యామినీ ! చూశావా యిది. నా కారు చప్పుడు విని పరిగెత్తుకువచ్చేది నిన్నమొన్నటిదాకా ఇవాళ పెద్దదైపోయింది. అసలు నన్ను గుర్తుపట్టనట్టే, తనకేమీ కానట్లే నేను పిలిచేవరకూ లోపల్నించి బయటికే రాలేదు ..వచ్చినా అదుగో అక్కడ తలుపుకి ఆనుకుని నిలుచుండిపోయింది చూశావా !'' అన్నాడు ఫిర్యాదు చేస్తూ.

> ***జరిగిన కథ*** / : తల్లిని చూడ్డానికి ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చిన డాక్టర్ వనితకి రైల్లో తారసపడ్డ ఎమ్. కె. గాంధీ తన అందంతో ఆమె హృదయంలో తిష్ట వేస్తాడు.

'క్షమించు మావయ్యా !' అంది వనిత ఆమెకి తను చేసిన పని తలుచుకుంటే నిజంగానే సిగ్గుగా వుంది. ఎంత రాత్రయినా తను తెచ్చిన పండో ఫలమో వనితకి పెట్టకుండా ఆమెని లేపి ముద్దాడకుండా మరో పని చేసేవాడుకాదు నరహరి. వనిత పెద్దదైంది. లోకాన్ని చూస్తోంది ఇప్పటికీ చిన్నపిల్లలా మావయ్య కౌగలించుకుంటే ఎవరైనా ఏమైనా అనుకుంటారేమోననికూడా జంకింది అందుకే తలుపు దగ్గర ఆగిపోయింది ప్రేమకీ వయసుకి సంబంధం లేదనీ తనని అత్యంత అపురూపంగా చూసుకున్న మేనమామ మనసు గాయపడుతుందనీ ఆమె అనుకోలేదు.

'క్షమించు ' అతను రెట్టించి 'సరేలే యామినీ ! యివాళ నాకూ వనితకీ జొన్నరొట్టే, సాగ్ చేయాలమ్మా !' అన్నాడు. యామిని తల వూపి వెళ్లిపోయింది శ్రీదేవి భర్త వెనుకే అతని గదిలోకి దారితీసింది.

వనిత చెవికి పురుగులాంటిదేదో తగలగానే ఉలిక్కిపడి దులిపేసుకోవాలనుకుంది. తిరిగి మరో పురుగు ప్రాకుతున్నట్లు కాగానే చేతిని పైకెత్తింది పొడుగాటి చీపురుపుల్ల అది గోకుల్ నిలబడి నవ్వుతున్నాడు

వనిత అతనివైపు చూసింది 'ఇంకా కొంచెంసేపువుంటే గంతులు వేసేదాన్ని. నయమే.''

'హాల్లో కూర్చుందాం రా వనితా !' అన్నాడు గోకుల్ గోకుల్ వెనుకే వనిత వెళ్లింది


హాల్లో యిద్దరూ కూర్చున్నారు తాతగారు అప్పుడప్పుడు దగ్గటం యిద్దరికీ వినిపిస్తోంది వంటింట్లో జొన్నరొట్టెలు చేస్తున్న పళ్ళెం శబ్దం, అవతలి గదిలో శ్రీదేవి గాజుల చప్పుడు అవుతున్నాయి అతను ఆమెతో ఏ విషయమో గట్టిగానే మాట్లాడుతున్నాడు

గొంతు సవరించుకుని గోకుల్ చెప్పడం మొదలుపెట్టాడు. 'ఇక్కడ ఇంజనీరింగ్ పాసై అమెరికాకి వెళ్లాను. వెళ్లి కొన్నాళ్ళు వున్నానో లేదో రమ్మని తాతగారు ఒకటే గొడవ. అక్కడున్నాననే పేరేగానీ మనశ్శాంతిలేకుండా పోయింది కొంతకాలం వుండాలనిపించిందికానీ నన్ను వీళ్ళు వుండనిస్తేకదా. రమ్మని ఒకే గోల.'

'ఉండిపోలేకపోయావా ? నీ సంతోషంకన్నా ముఖ్యమైంది ఏముంది ? తప్పేంలేదుకదా అక్కడ వుండడంలో. ఇవాళా రేపూ ఎంతమంది వెళ్లడం లేదు. పూర్వం అయితే తెగచెప్పకునేవారు అమెరికా వెళ్లే విషయం చాలా అపురూపంగా. కానీ యిప్పుడు తెల్లవారిలేస్తే చాలామంది వెళ్లిపోతున్నారు '

'అంత అదృష్టం అందరికీ వుండద్దా నేను ఎం. ఇ కూడా పాసయ్యాను మన యిద్దరికీ ఉత్తర ప్రత్యుత్తరాలు ఎప్పుడూ లేవు నీ గురించి నేనూ నా గురించి నువ్వూ తెలుసుకునే అవసరం కూడా లేకపోయింది కానీ యిప్పుడు. .' అతను చెప్పడం ఆపేసాడు వనితవైపు పరిశీలనగా చూడసాగాడు అందం, లావణ్యం రెండూ కలిపి ప్రాణంపోసిన బొమ్మలా వుంది. తెల్లని ఆర్గండీ వాయిల్ చీర మీద అక్కడక్కడ కనకాంబరరంగు

కోలుకుంటున్నప్పుడు ప్రత్యేక పోషణకి హార్లిక్స్ తీసుకోనవలసిందిగా, యిప్పటికి దాదాపు 100 సంవత్సరాలనుంచి ప్రపంచమంతటా డాక్టర్లు సిఫార్సు చేస్తున్నారు.



అస్వస్థత తరువాత కోలుకుంటున్నప్పుడు తీసుకోవడానికి హార్లిక్స్ చక్కటి ఆహారమని డాక్టర్లు యించుమించు ఒక శతాబ్దం క్రితం కనుగొన్నారు. సుస్థిగా వున్నప్పుడు మీ శరీరం అమూల్యమైన మాంసకృత్తులూ, పోషక పదార్థాలూ కోల్పోతుంది. దీనివల్ల నిస్సత్తువ ఏర్పడుతుంది. ఈ నష్టాలని భర్తీ చేసి, త్వరితంగా కోలుకొనడానికి, రోగ నిరోధక శక్తి పెరగడానికి కావలసిన పోషణని హార్లిక్స్ సమకూరుస్తుంది.

అందుచేతనే, రాజుకి అతని స్కూలు ఆటల పోటీలముందు జబ్బుచేస్తే, సుచిత్ర అతనికి హార్లిక్స్ యిచ్చింది. కేవలం 3 రోజుల్లోనే అతను పూర్తిగా ఆరోగ్యవంతుడై, మళ్ళీ యిదివరకటి మోస్తరుగానే మంచి చురుగ్గా తయ్యారయ్యాడు।

"హార్లిక్స్ అపూర్వమైనది. జీవకణాలని అభివృద్ధిపరిచే మాంసకృత్తులు, శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లూ, విటమిన్లూ, ఖనిజాలూ పుష్కలంగా వున్న హార్లిక్స్,మాంసకృత్తులూ, శక్తి భర్తీ చేసి మీకు మళ్ళీ యిదివరకటి బలాన్ని చేకూరుస్తుంది. ముందుగానే కొంతవరకు జీర్ణమైన ఆహారం కాబట్టి, యిది త్వరితంగా జీర్ణమౌతుంది. ఏలైనంత ఎక్కువగా ఆరోగ్యాన్ని చేకూరుస్తుంది.

అనారోగ్యంగా వున్నప్పుడూ, లేదా జబ్బు తగ్గిన తరువాత ప్రతిరోజు కనీసం రెండు సార్లయినా హార్లిక్స్ తీసుకొనవలసిందిగా నేను సిఫార్సు చేస్తాను"

దీనిలో ఆరోగ్యముంది. హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్.

పూలు కుట్టివున్నాయి. పాతికేళ్ళు దాటుతున్నా మొహంలో ఎక్కడా మార్పు కనిపించడంలేదు. అద్దంలా మెరుస్తున్నాయి ఆమె చెక్కిళ్ళు. అతనికి ఎదురుగా కూర్చుని టేబిల్‌మీద చేతులు వుంచి అతనివైపే చూస్తోంది అతని మాటల్ని శ్రద్ధగా వింటూ. ఆమె చేతి వేళ్లను గమనిస్తున్నాడు. లావుగా మొదలైన ఆ వేళ్ళు సన్నగా అంత మయాయి. గోళ్ళు వేలి పొడుగుని పెంచాయి. నేచురల్ పెయింట్ వేయడంవల్ల అవి మెరుస్తున్నాయి. తల వాల్చినప్పుడు వెడల్పాటి కళ్ళకి కను రెప్పలు వొత్తుగా పేర్చినట్లున్నాయి. కళ్ళు తిప్పుతూంటే అక్కడ తెల్లగా మిల మిల మెరిసే చేప పిల్లలు కనిపిస్తున్నాయి. ఈ అందం, ఆకర్షణా గోకుల్ని నిద్రపోయిన మనసుని కలవరపెడుతున్నాయి.

'నువ్వు మళ్ళీ వెళ్లిపో బావా నీకు యిష్టంలేని పని చేయడం దేనికి ?' అంది రెట్టిస్తూ.

'ఇది నా ఒక్కడి యిష్టం కాదు వనితా.'

'మరి ?'

'తాతగారి యిష్టం కావాలి. ముందు నీ యిష్టం కావాలి.'

'నా యిష్టమా?' ఆశ్చర్యంగా విచ్చుకున్నాయి ఆమె పెదాలు.

'అవును నీ యిష్టమే. మిగిలిన విషయాలు రేపు మాట్లాడకుందాం. నువ్వీ రాత్రే అంతా ఆలోచించు. నేను అమెరికా వెళ్లడం నీకు గర్వించే విషయం అవునో కాదో" !గోకుల్ గబగబా అనేసి దగ్గర్లో వున్న మాగజైన్ అందుకుని పేజీలు తిప్పసాగాడు.

వనిత తెల్లబోయింది. ప్రొద్దుటినుంచీ ఎడ తెరిపిలేని పలకరింపులూ, విరీవిరామం లేని కూర్చుని నిల్చునే కుస్తీలతో అలసిపోయింది. కళ్ళమీదికి నిద్ర ముత్తుగా వస్తూంటే ఆవులింతలికి చిటికె వేస్తూ తల్లి వున్న గదిలోకి వెళ్లింది

'నీకోసమే చూస్తున్నాను రా వనితా, యామినీ ప్లేట్ త్వరగా పెట్టేసేయ్', అన్నాడు నరహరి అప్పుడే గదిలోకి వస్తూ. ఇద్దరికీ వడ్డించి, పీటలు వేసింది యామిని.

ఆ జొన్నరొట్టె ఎప్పుడూ వుండేంత రుచిగా లేదు వనిత నోటికి, చేదుగా . వెగటుగా అనిపించింది. పడేస్తే... అమ్మ బాబోయ్ యింకేమైనా

మంటల సూర్యుడు

నాలో వుండే సూర్యుడు
అనుక్షణం నన్ను కాల్చేస్తున్నాడు
నరనరాల్లో నిండిన స్వార్థాన్ని పారద్రోలి
యుగయుగాల వరకూ సరిపడ త్యాగాన్ని నింపుకోమని
నాలో వుండే సూర్యుడు మండిపడుతున్నాడు
అనుక్షణం నన్ను కాల్చేస్తున్నాడు
చీకటిబజారులు చితికిపోయినా
నల్లడబ్బుని నాశనం చేసేసినా
మంటల్లా అంటుకున్న మార్కెట్ ధరలను
మసిచేసిపారేసినా,
కట్నాల రాకాసిని గెంటెయ్యలేకపోతూన్నందుకు
యువతరం ఈ విషయంలో
ఇంకా ఉపేక్షిస్తూన్నందుకు
ఛింతిస్తూ, నిప్పులు చెఱుగుతున్నాడు
నాలో వుండే సూర్యుడు
భగభగ మండే సూర్యుడు
అనుక్షణం నన్ను కాల్చేస్తున్నాడు
చీకట్లను చెండాడాలని చిందులుత్రొక్కుతున్నాడు !

— శారదా అశోకవర్ధన్

డాక్టర్ వనిత

వుందా ? నరహరి పక్కనే కూర్చున్నాడు లక్ష ప్రశ్నలు వేసి ప్రాణం తీసేస్తాడు వనిత ఒక్కో ముక్క విరుచుకుని తింటూ గ్లాసుతో మంచినీళ్ళు ఎక్కిస్తోంది.

నరహరి చూసి చూసి 'డాక్టరమ్మ వయాక యిదో కొత్తపద్ధతి కనిపెట్టావేమిటోయ్' అన్నాడు

వనిత తలెత్తింది. అతను ఆమెవైపు చూస్తూ 'విన్నే అనేది భోజనం పూర్తిచేసేవరకూ నోట్లో మంచినీళ్ళు పొయ్యని మవ్వేనా అలా ముద్ద ముద్దకీ నీళ్ళు పోస్తున్నావు' అన్నాడు.

వనిత నవ్వి వూరుకుంది.

వనిత అలసిపోయి 'పడుకుందాం' అని మంచం మీద వాలిందేకానీ నిద్రపట్టలేదు ఆమెకి. ఆమె మనోమందిరంలో తిష్టవేసుకుని కూర్చున్న సౌందర్యమూర్తి ఆమె ఆశలకి జీవం పోసినట్లే పోసి పక్కకు తప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఆమె ఎన్నో ఆలోచిస్తోంది.

కాలేజీలో చదివినంతకాలమూ ఆమె మనసు మీద ఎటువంటి ప్రభావమూ పడలేదు. ఇన్నేళ్ళు హౌస్‌సర్జన్ చేశాక హాస్పటల్లో పని చేస్తున్నా ఏ అభిప్రాయమూ ఎవరిమీదా కలగలేదు. అటువంటిది నిన్నటి రోజున కనిపించి అంతలోనే దూరమైపోయిన, ఆ 'గాంధీ' మీద ఆమెకి ప్రేమ బయలుదేరి యింతితై... సామెతలోలాగా శరీరమంతా వ్యాపించి రక్తనాళాలగుండా ప్రవహిస్తూ గుండెలకి చేరుకుని అక్కడ లబ్ డబ్ అనడం మానేసి 'గాంధీ' నామ స్మరణ చేస్తోంది.

వనిత జీవితంలో కరువుతీరా కన్నీళ్ళు ఆ క్షణంలో కార్చింది.

'గాంధీ' మహాత్ముడిలాగే ఆదర్శభావాలు గల వ్యక్తి అయి ఎందుకు వుండకూడదూ? ఆ పేరులో వున్న మాధుర్యం తన జీవితానికి ఆలంబన కాకూడదా ? యిదేమిటి ? గోకుల్ ఎన్నడూ లేనిది యివాళ యిటువంటి సమస్య తెచ్చిపెట్టాడేమిటి ? గోకుల్‌ని గానీ శ్రీరంగని గానీ తను ఎన్నడూ అటువంటి దృష్టితో చూడలేదే. నిన్న మొన్నటిదాకా గోకుల్ పక్కనే పడుకునేది. నువ్వు పెద్దదానవయ్యావు. గోకుల్ పక్కన పడుకోకూడదు అన్న తాతగారిమీద విసుక్కునేది. అతనితో జీవితాన్ని పంచుకోవాలన్న సామాన్య తలపు తన కెన్నడూ కలగలేదే ? అతనిపట్ల అనురాగమూ లేదు విరాగమూ లేదు. అతన్ని గురించిన ఆలోచన వస్తుందన్న వూహకూడా లేదే ? యిప్పటికిప్పుడు గోకుల్‌మీద తనకున్న అభిప్రాయం స్థానంలో పెళ్లి పేరుతో ఏమని తీర్పు యివ్వగలదు గోకుల్ కావాలన్న పట్టుదల యీ మనసుకు వుండడంలేదే? ఒకవేళ ఆ రైల్లో ఆ సమయంలో 'గాంధీ' కనిపించకపోతే...

వనిత మనసుచుట్టూ గాంధీ రూపం బలిష్టంగా హత్తుకుపోయింది. ఆమెకు పదే పదే యీ విషయాన్ని తలుచుకుంటూంటే పెద్ద పెట్టున ఏడవాలనిపిస్తోంది. 'గాంధీ'ని చూడాలన్న కోరికా తపనా కలుగుతోంది ఏం చేయాలి ? పోనీ యీ వారం పదిరోజుల్లో ఒక్కసారి ఢిల్లీ వెళ్లి వస్తానని చెప్పి బయలుదేరితే ... నవ్వుకుంది వనిత పడేసుకున్నచోట రూపాయికోసం వెతుక్కున్నట్లు గాంధీ తిరిగి కనిపిస్తాడని ఏమిటి నమ్మకం.

గాంధీ ఆవిధంగా మధ్యలోనే దిగిపోతాడని తెలిస్తే తప్పకుండా ఆ రాత్రి మెలుకువతో వుండేది. పోనీ అతడిచ్చిన అడ్రసుతో ఒక ఉత్తరం రాస్తే.

భ్రమ ... అతడు తిరిగి ఉత్తరం వ్రాస్తాడా? తను తెగించి ఉత్తరం రాస్తే దాన్నతడు అలుసుగా తీసుకుంటే ?

గోకుల్ ... వనిత మనసుచుట్టూ తిరుగుతున్నాడు మరుక్షణం. 'నీ యిష్టం అమెరికా ప్రయాణం నీకు గర్వకారణం అవునో కాదో యీ రాత్రంతా ఆలోచించు ... హుం ... అమెరికా ... వనిత జ్ఞాపకాలు తవ్వుకుంటోంది. తన తాత చెప్పిన విషయాలు ఎన్నటికీ మరిచిపోదు తను అవి మాయని గాయాలు. తన తండ్రి ... ఓహ్ ఎంత తీయని అనుభూతి అది .. ఆమె గతాన్ని తలుచుకుంటోంది. [ఇంకా వుంది]



ప్రశ్నావళి

కె.రామలక్ష్మి

ఎస్. ఎమ్. ఎమ్. ఏలూరు

పాపం. చాలాకష్టపడుతున్నారు. నువ్వు నీలాంటి వాళ్లు ఎంత తలబద్దలు కొట్టుకున్నా మగవాడి మనస్తత్వం మారనంత కాలం మీ ప్రయాస ఎడారిలో వానకురిసినట్టే.

నిజమే. అలాగని ఏ పిల్లమేఘమైనా కురియక పోతే ఎడారికి తడి తెలిసేదెట్లా ఊరుకుంటే అసలేం సమస్యలే లేవనుకుంటారు. కాస్త యిలా కాకిగోల చేస్తుంటేనైనా ఆలోచించే అవకాశం వుంటుంది. కాలగతిలో బండరాళ్లు పగులేస్తున్నాయి. ఊరంత కొండబండలు గులకరాళ్లుగా రూపాంతరం చెంది పోతున్నాయి. వీటికి మించిన పాషాణాలా మగవారి మనస్సులు'

కె. బి. హెచ్. ఎమ్. విజయవాడ

హోల్డ్ ఈజ్ గోల్డ్ అన్నారు పెద్దలు. మరి మోడరన్ ఈజ్ ప్లాటినమ్ అనవచ్చా' యింకే మైనా లోపాలు వున్నాయా?

ఏం? పాతబంగారం కొత్త కాలానికి తగ్గట్టు మెరిపించి వేయించుకోకూడదా?!

బి. ఎమ్. కె. చిత్తూరు

పిల్లలెప్పుడూ తల్లి పక్షంగా వుంటారెందుకు?

ఏముందీ! తల్లి వాళ్లకేం కావాలో అవి కొంటుంది నాన్నారు తనకేం కావాలో అవి వానిగాడికి కొంటారు అంచేత.

జి. వి. పి. విశాఖపట్నం

నేను మహిళాభ్యుదయానికి వ్యతిరేకిని కాను. కాని మీారు సమానత్వం అంటున్నది మహిళాలోకాని కంటటికీ వర్తించాలి. పంటబిడ్డను చెట్టుకింద వూయెలలో పడుకోపెట్టి తట్టలతో రాళ్లు యిసుకా మోసే. .

వారినీ ఇప్పుడు అడిగి చూడండి. . సమానత్వం వేతనాలలో వచ్చిందో లేద. . అది పూర్వం మగకూలీ కిచ్చేదానిలో సగానికంటే తక్కువ కూలి డబ్బులు పుచ్చుకుని ఎక్కువ చాకిరి చేసేది స్త్రీ. ఇప్పుడు ఆ రోజులు పోయాయి. యింకా పోలేదని తెలియని స్థితిలో వారుంటే వారి తరపున పోరాడవలసింది నాటి మనుషులు. లోకం తెలిసిన వ్యక్తులు. వెట్టి చాకిరీ కట్లు తెంచుకోగా లేనిదీ సమాన కూలి సాధించడం కష్టతరం కాదు యీ నాడు.

టి.ఎస్.కె. మడకశిర.

ఈనాడు వెలువడుతున్న మహిళల పత్రికలపై మీ అభిప్రాయం.

బాగానే వుంటున్నాయి. కాని ఇప్పుడూ ఇంకా పసుపెలావాడాలి? కుంకం ఎలా తయారు చెయ్యాలి? 'గంపెడు మందార పువ్వులతో సూనె ఎలా చేసుకోవాలి? మిటాయి బూరెలు, గోధుమ గారెలు అంటూ వీటికే ఎక్కువభాగం కేటాయించేసి స్త్రీల సమస్యల జోలికిపోడం లేదనిపిస్తుందినాకు. పత్రికలు కనుక 'అమ్మకం' పాయింటు చూడవలసినదే. కాని—పుణ్యం పురుషార్థం కలిసొచ్చేవార్గాన్వేషణ చేయడంలేదు. ఏదో పేరొచ్చిన మహిళగురించో, సంస్థగురించో రాయు గానేసరికాదు సాఫీగా సాగిపోతున్నట్టు కన్పిస్తున్న ఈ మహిళాలోకపు పునాదు లెలా పరిస్థితులనె ప్రభవానికి కుతమతలాడిపోతున్నాయో గ్రహించ లేకుండా వున్నారు. ఈ అస్తవ్యస్తపు పరిస్థితు లతో సంధియుగంలో వున్నట్టున్న ఆడదాని అసలు మనసుకి పరిస్థితికి, కోరదగ్గ ప్రగతికి అద్దంపట్ట కల్గిననాడే యీ ఆడవారి పత్రికలు సాంఘిక ప్రయోజనాన్ని కూడా సాధిస్తాయి. లేక పోతే ఇవీ ఇతర పత్రికల్లాగే కాలక్షేపం?

ఎస్.ఆర్.ఆర్.ఎన్. కోడంగల్.

ఈనాటి సినిమాలలో స్త్రీల పాత్ర ఎట్టిది?

హీరోగారు ఒప్పుకున్నమేరకు, దర్శకుని కష్ట మైనంతవరకు వుంటుంది. ఇంకా తెలుగులో నయుంట తమిళంలో హీరోలు ఎడిటింగు దగ్గిర కూర్చుని హీరోయిన్ పాత్ర 'తమ కవసరం అయినంత మేరకే వుండేలా చాలా కష్ట పడలారట. ఆడది లేక కథ సాగదు కనుక, గ్లామరు కొరవడుతుంది కనుక, హీరోగారి కుప్పిగంతులకి ప్రేమ ఘట్టాలకి కావాలి కనుక—నటీమణుల అవసరంగాని లేకపోతే మన కమిడియన్‌లలాగా మగాళ్లచేతే ఆడవేషాలు వేయించి అయిందని పిద్దురు మన నిర్మాతలు — డబ్బుపెట్టే నిర్మాతకి ఏం స్వేచ్ఛ వుందో నాకు తెలియదుగాని కథ దగ్గిరనుంచి రిలీజుడేటు దాకా, వందరోజు లాడించేదీ లేనిదీ నిర్ణయించేదాకా అంతా హీరో మయం! కాని కర్మ, మన రాష్ట్రంలో ఆడ వాళ్లు చూస్తే తప్పించి సినిమాలకి డబ్బులు రావు కనుక స్త్రీ పాత్రలని సృష్టించి ఏడిపించి, రకరకాల హింసలు పెట్టించి—సుఖాంతం కాడనికి హీరోని కారణంచేసి ముగిస్తారు! అందుకే మన సబ్జక్టు ఆడ సబ్జక్టు అయినా అది హీరో చుట్టూ తిరక్క తప్పదు. ఇప్పుడిప్పుడే స్తంభించి పోయిన యీ వాతావరణంలోకి కాస్త చిరుగాలి వస్తున్నట్టనిపించేలా చేయాలని సతమతమవు తున్నారు. యువదర్శకులు.

డి.ఆర్.ఆర్. పెదగుండవెల్లి!

స్త్రీ తనభర్త అంటే మనసులో ప్రేమ వున్నా పైకి యిష్టంలేనట్టు ప్రవర్తిస్తుంది. ఎందుచేత?

ఈదేశంలో 'చెడిపోయిన 'వాళ్లే తప్ప 'ప్రేమ' పైకి ప్రదర్శించరని కద—మనవాళ్లు చెప్పడం ఉదహరణకి చూడండి — తెలుగు సినిమాల్లో ''వాంప్'' ప్రేమ ప్రదర్శిస్తుంది. 'నాయిక' కొంగుకప్పుకొని పాదధూళి తీసుకొంటుంది. ఈ 'నాయిక' పెళ్లి కాకముందు ద్వంద్వార్థపు యుగళగీతిక నోరారా, పాడుతూ, వళ్లారా హీరోని పెనవేసుకుంటూ ఒళ్లు తెలియనట్టు ప్రవర్తిస్తుంది. అదే పెళ్లి కాస్తా కాగానే ప్రేమ భాష, ప్రవర్తనా హోవర్‌నైట్ మార్చేస్తుంది? తరతరాలుగా మన సంప్రదాయంలో ప్రేమ అన్నది పడకటింటికే—పరిమితం అయిపోయి వుండడం కూడా ఇందుకు కారణం అన్నా తప్పు లేదేమో?

వి.జె.ఎస్.జగదల్‌పూరు.

ఆడది అంటే వంట ఇంటికే పరిమితం అను కునే మగవాళ్లనేమనాలి?

తమ ఘనత తాము తెలుసుకోలేనివాళ్లు అనాలి. నలభీమపాకం అన్నారేగాని దమయంతీ ద్రౌపతీ పాకం అనలేదు. అంచేతవంట ఇంట్లో ఘనత వహించ కల్గినవాడు మగవాడే—ఆ ప్రాచీన వైభవ సంపత్తినీ కీర్తినీ మరుస్తున్నారు పాపం. అందుకే ఇప్పుడు ఈ కసి!

ఎమ్.ఆర్. విజయవాడ,

పురుషుడు గొప్ప? స్త్రీ గొప్ప? ఏ విషయంలో?!

వంటలు

అరటి పళ్లతో కస్టర్డు

కావలసిన వస్తువులు: అరటి పళ్లు 10 కస్టర్డు పొడి—25 గ్రాములు, పాలు-కప్పు, పందదార — సరిపడునది, వెనిల్లా ఎసెన్సు-కొద్ది చుక్కలు, నిమ్మరసం-ఒక చెంచా.

తయారుచేయు విధానం: కస్టర్డు పొడి పంచదార కొద్దిగా చల్లని పాలు కలిపి మెత్తటి ముద్దగా చేయాలి.

మిగతాపాలు మరగబెట్టి ఈ ముద్దపైన పోయాలి. వాటిని బాగా కలిపి మళ్లా పొయ్యి మీద ఉంచాలి. స్పూనుకి అంటుకొనేవరకు ఉడకనియ్యాలి. సువాసనకు కొద్ది చుక్కలు వెనిల్లా ఎసెన్సు కలపాలి.

తరువాత చల్లారనివ్వాలి. అరటిపండు తొక్కవలిచి సన్నని చక్రాలుగా కోసుకొని వుంచుకోవాలి. పైది చల్లారాక ఈ అరటి పండు ముక్కలు అందులో కలపాలి. రంగు పోకుండా వుండడానికి కొద్దిగా నిమ్మరసం అరటి పండు ముక్కలమీద చల్లాలి.

ఈ ముక్కలు అందులో కలిపాక ఏదైనా పళ్లెంలో పెట్టుకోవాలి.

—చిత్రపు లక్ష్మి.

భక్తుడికి పెట్టింది పేరు !

ఎవరు ? ఇంకెవరు ? మనందరికి తెలిసిన అక్కినేనిగారే. దేవుడి పాత్రలకు "నటరత్న" అని, భక్తుడి పాత్రలకు "నటసామ్రాట్" అని ప్రేక్షకులు తీర్పు యిచ్చారు.

నిజజీవితంలో భక్తుడు గాకపోయినా, భక్తి పాత్రలో జీవించగల శక్తి అక్కినేనికి కృషి యిచ్చిన వరం.

లక్ష్మి ఫిలిం కంబైన్స్ నిర్మిస్తున్న "చక్రధారి" వర్ణ చిత్రంలో పాండురంగ భక్తుడిగా అక్కినేని అద్వితీయంగా నటిస్తున్న నిజాన్ని యీ విలేఖరి కళ్లారా చూశాడు. అక్కినేనికి పుత్తమ నటుడు బహుమతిని ఆర్జించిపెట్టగల పాత్ర "చక్రధారి" అని యీ కలం రాయడానికి సంశయించడంలేదు.

"నువ్వెవరయ్యా... నేనెవరయ్యా
నువ్వు నేను ఒకటేనయ్యా"

అంటూ ఆ పాండురంగడ్ని సంబోధిస్తూ అభినయించిన ఘట్టంలో అక్కినేని అద్భుతంగా నటించారు. కన్నకొడుకును శ్మశానవాటికకు తీసికెళ్లి, పూడ్చిన ఘట్టంలో అక్కినేని నటనకు కన్నీరు కార్చనివారుండరు.

ఆయన సహధర్మచారిణిగా వాణిశ్రీ అక్కినేనితో పోటీపడి నటిస్తూవుంది. విక్టరీ దర్శకత్వంలో అపురూపంగా తయారవుతున్న యీ భక్తి చిత్రాన్ని ప్రేక్షకులు ఆసక్తితో చూడగలరు. ఈ చిత్రానికి అనూరాధాదేవి నిర్మాత.

* సినిమావిశేషాలు *

నవంబరు నుంచి రెండు చిత్రాలు

అక్టోబరు ఇరవై అయిదుకల్లా "చక్రధారి"లో అక్కినేనిగారి వర్కు పూర్తి అవుతుంది. నవంబరు నుంచి రెండు చిత్రాల షూటింగు ప్రారంభమవుతుంది.

వరుసగా నాలుగు నెలలు

అక్కినేని నవంబరు నుంచి పాల్గొనే చిత్రాలు. ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్. జగపతి పిక్చర్స్." నవంబరు ఒకట్నుంచి ప్రతి నెలా పక్షంరోజులు పి. ఏ. పి. కి, నవంబరు 15 నుంచి ప్రతి నెలా పక్షంరోజులు జగపతికి కాల్‌షీట్లు యిచ్చారు.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌లో అగ్రనటి వాణిశ్రీ నాయిక. జగపతి పిక్చర్స్‌లో "గ్లామర్ క్వీన్" మంజుల నాయిక. మొదటి చిత్రానికి తాతినేని రామారావు, రెండవదానికి వి. బి. రాజేంద్రప్రసాద్ దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నవయుగ ద్వారా, జగపతి పిక్చర్స్ అన్నపూర్ణా ద్వారా విడుదలవుతాయి.



"సావాసగాళ్లు"లో జయచిత్ర



"లతా ! నాకు కళ్లు లేవుగాని హృదయం వుంది. అది కళ్లు చూడలేని దాన్ని చూస్తుంది ! పైకి చెప్పకపోయినా నిజానిజాల్ని తెలుసుకుంటుంది. నీ కంఠాన్నిబట్టి నువ్వు కష్టాల్లో వున్నావని తెలుసుకున్నాను" — "బాబుగారూ !" ★ అతనికి కళ్లు లేకపోవడానికి కారణంమేమిటి ? ఆమెకి వచ్చిన కష్టమేమిటి ? — చూడండి ! శుభ చిత్రాలయవారి "ఆడవాళ్లు—అపనిందలు" ★ స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : బి. ఎస్. నారాయణ ★ నిర్మాత : హెచ్. కె. చంద్రశేఖర్ ★ శ్రీ ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల. **ADVT.**

పెరిగేవయసుకు ఆధారం
కాల్షియం-శాండోజ్®




ఈ పెరిగే వయసుదాటితే, ఎంత కాల్షియం అయినాసరే వారి పెరుగుదలకు తోడ్పడదు!

మరీ ఆలస్యంకాకముందే మీ పిల్లలకు కాల్షియం-శాండోజ్ ఇవ్వండి.

ప్రపంచంలో అత్యుత్తమమైన కాల్షియం-శాండోజ్ వారిచే స్విట్జర్‌ల్యాండ్‌లో అభివృద్ధిపరచబడినది.

పిల్లల పళ్ళకూ, ఎమూకలకూ, పెద్దలకన్న రెండింతలు కాల్షియం అవసరం. వారు దారుఢ్యంగా, బాగా పెరగాలంటే ఏడాది ఏడాదికీ వారికి ఎక్కువ కాల్షియం అవసరమౌతుంది.

వారికి కాల్షియం-శాండోజ్ బిళ్ళలు అవసరం. విటమిన్ సి, డి, బి 12లతో బలపరచబడి, రాస్ప్బెరీ రుచిగల్గి, మధురమైన కాల్షియం-శాండోజ్ బిళ్ళలు కనీసం రోజుకు 4 వాడు చప్పరించేలా చూడండి.



SANDOZ

కాల్షియం-శాండోజ్®

ప్రతి రోజు ప్రతివారికి

daCunha/CS/17 B Tel

సినిమా



"చక్రధారి"లో అక్కినేని

దాడీ చెప్పిన నిజం !

ప్రముఖ దర్శకుడు కె ఎస్ ప్రకాశరావుగారిని, పరిశ్రమలో చాలామంది "డాడీ" అని సంబోధిస్తుంటారు ఆయనకూడా అందర్నీ పితృవాత్సల్యంతో పలకరిస్తుంటారు

ప్రకాశరావుగారు ఒక అనూహ్యమయిన నిజాన్ని యీ విలేఖరికి వెల్లడించారు అదేమిటన,

మాడల్ ప్రొడక్షన్స్‌ను ప్రకాశరావుగారి అబ్బాయి కృష్ణమోహన్ స్థాపించారు కొత్తవాళ్లతో ఒక చిత్రాన్ని నిర్మించడానికి నిర్ణయించారు. ప్రకాశరావుగారు "సరే" అన్నారు

వాణిశ్రీ వితరణ !

శ్రీ కె. ఎస్ పి చిత్రం నిర్మించబోతున్నా నన్న వార్త, అగ్రనటికి తెలిసింది "డాడీ"ని పిలిచి మేమమంతా లేమా ? మీరు పిక్చర్ తీస్తే సహకరించలేమా ? అని కబురుచేసింది

అదికాదు వాణిశ్రీ అని, ఆయన ఏదో చెప్పబోతుంటే, "నేను మీ పిక్చరులో హీరోయిన్‌గా నటిస్తున్నాను", అంటూ కాల్‌షీట్లు యిచ్చింది.

అలాగే కృష్ణంరాజు, జయంతి, సత్యనారాయణ, రాజబాబు, రమాప్రభ, రావుగోపాలరావు, నిర్మల తమ సంపూర్ణ సహకారాన్ని అందించారు "సుప్రభాతం" చిత్రం పూర్తయింది, అన్నారు ప్రకాశరావు

సుప్రభాతం ఎలా వచ్చింది ?

మోడల్ ప్రొడక్షన్స్ నిర్మించిన "సుప్రభాతం" చిత్రం ఎలా వచ్చింది అని కొందర్ని అడిగాను బాగా వచ్చిందని కొందరు, బలేగా వుందని కొందరు, రియలిస్టిక్‌గా వచ్చిందని యింకొందరు చెప్పారు అందరూ చెప్పిందల్లా ఒక్కటే "వాణిశ్రీ అసాధారణంగా నటించింది."

సంగీతానికి పెండ్యాల, సాహిత్యానికి ఆత్రేయ, ఛాయాగ్రహణానికి ప్రకాష్ పరిపూర్ణ బలాన్ని చేకూర్చారు

నిత్య జీవితంలో జరిగే సంఘటనలను ఒక హారంగా కూర్చి, ఆ సంఘటనలు యదార్థవాదానికి దగ్గరగా వుండేట్లు కథను రూపొందించి, "సుప్రభాతం" పేరిట ఒక ఆణిముత్యాన్ని అందిస్తున్న కె. ఎస్. ప్రకాశరావుగారి కృషిని ప్రేక్షకులు హర్షించగలరు. "సుప్రభాతం" చిత్రాన్ని విజయా పిక్చర్స్ అక్టోబర్‌లో విడుదల చేస్తారు.

వాణిశ్రీ ఒప్పుకున్న చిత్రాలు

లక్ష్మి ఫిలిం కంబైన్స్‌వారి చక్రధారి, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి కొత్త చిత్రం, ఇందిరా మూవీస్ వారి తొలి ప్రయత్నం, మారుతీ కంబైన్స్‌వారి కొత్త చిత్రం, లోకేశ్వరీ ఆర్ట్ పిక్చర్స్‌వారి రెండవ చిత్రం, రవిరాజ్ కంబైన్స్‌వారి తృతీయ చిత్రం.

వదిలేసినవి !

పాత్రలు నచ్చక అయిదు, కాల్‌షీట్లు కుదరక నాలుగు, కారణాంతరాలవల్ల మరో మూడు. అంటే డజను చిత్రాలను మన అగ్రనటి వదిలేశారని పాఠకులకు తెలపడం యీ విలేఖరికి ధర్మంగా భావిస్తున్నాడు

అక్కినేని చెప్పిన మాట !

అగ్రనటుడు అక్కినేని వాణిశ్రీని గూర్చి ఒక బంగారు మాట అన్నారు "గత పదేళ్ల కాలంలో వాణిశ్రీ అంతటి నటి రాలేదు మళ్లీ అలాంటి నటి వస్తుందన్న నమ్మకం నాకు లేదు "

అత్తవారిల్లు అయిపోయింది

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ రికార్డ్ టైమ్‌లో పూర్తిచేసిన "అత్తవారిల్లు" చిత్రం, ఫైనల్ ఎడిటింగులో ప్రవేశించింది

భాగ్యనగరంలోని భవంతుల్లో "అత్తవారిల్లు" చిత్ర నిర్మాణం జరిగింది ఈ చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకుడు గణేష్‌పాత్రో సంభాషణలను, చలపతిరావు సంగీతాన్ని సమకూర్చిన యీ చిత్రానికి సింగ్ కెమెరాను, జి వి సుబ్బారావు శిల్పాన్ని, పూర్ణ చంద్రరావు ప్రొడక్షన్ను, కృష్ణస్వామి కూర్పును హ్యాండిల్ చేశారు

"అత్తవారిల్లు" చిత్రంలో నరసింహరాజు, మోహన్‌బాబు, సారధి, వంకాయల సత్యనారాయణ మూర్తి, ప్రభ, సునందిని, మమత, కె విజయ, ఫణి మరియు జి వరలక్ష్మి ప్రధాన పాత్రలను పోషించారు

పుట్టినింటి నుండి అత్తవారింటికి వచ్చిన కోడలు మెట్టినింటిని స్వర్గతుల్యం చేసిన సంఘటన సారమే "అత్తవారిల్లు" చిత్రం

ప్రత్యేకతను (చిత్రీకరణలో) ప్రదర్శించే ప్రత్యగాత్మకు "అత్తవారిల్లు" చిత్రం కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించగలదు పాటల చిత్రీకరణలో ప్రత్యగాత్మగారు తన ప్రత్యేకతను చూపెట్టారు ఈ చిత్రం నవయుగ ద్వారా విడుదలవుతుంది

"బంగారక్క"లో శ్రీదేవి, మురళీమోహన్.





"సీతమ్మ సంతానం"లో జయసుధ, చలం

సినిమా

పి. ఏ. పి. లో అగ్రద్వయం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నిర్మించే చిత్రాలలో అందరినీ ఆకర్షించే అంశాలు వుంటాయి గాబట్టే, అన్ని చిత్రాలకు (మొన్నటి అల్లుడొచ్చాడు) ప్రజాదరణ లభిస్తూ వుంది.

పి. ఏ. పి. నిర్మించిన చిత్రాలలో అగ్రనటి యింతవరకు నటించడం జరగలేదు. "భార్యా బిడ్డలు" "పల్లెటూరిబావ" చిత్రాలప్పుడు వాణిశ్రీ కాల్‌షీట్లు కుదరక, వేరొకరికి ఆ పాత్రలువెళ్లాయి.

నిర్మాత ఎ. వి. సుబ్బారావుగారు నిర్మించబోయే భారీ వర్ణ చిత్రంలో అక్కినేని...వాణిశ్రీ జంటగా నటిస్తున్నారని, అక్టోబరు నుంచి అన్నపూర్ణా స్టూడియోస్‌లో ఆరంభమయ్యే ఆ చిత్రానికి

"సీతారామ వనవాసం"లో రవి, జయప్రద



తాతినేని రామారావు దర్శకుడని పాఠకులకు తెలపమన్నారు, పి. ఏ. పి. అధినేత.

అగ్రద్వయం ప్రధాన పాత్రలను పోషించే పి. ఏ. పి. చిత్రానికి బాలమురుగన్ కథను, ఆచార్య ఆత్రేయ రచన్ను, తాతినేని చలపతిరావు సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయాగ్రహణాన్ని, జి. వి. సుబ్బారావు శిల్పాన్ని, కృష్ణస్వామి కూర్పును, పూర్ణచంద్రరావు ప్రొడక్షన్ను సమకూరుస్తున్నారు. సహాయ పాత్రలకు గుమ్మడి, సత్యనారాయణ, నారాయణరావు, నరసింహారాజులను ఎంపికచేశారు.

అగ్రనటి ఆధిక్యత !

తెలుగు చలనచిత్ర రంగంలో అగ్రనటి అనుభవిస్తున్న అంతస్తు ఆమె అర్హతనుబట్టి వచ్చిందేగాని, అదృష్టంకొద్దీ వచ్చింది కాదు. "ఆత్మీయులు" చిత్రం దగ్గర్నుంచి మొన్నటి "సెక్రటరీ" "ఆరాధన" వరకు వాణిశ్రీ సాధించిన విజయాలు అనితర సాధ్యములు. ప్రేక్షక లోకంలో అగ్రనటికి వున్న స్థానం, పరిశ్రమలో ఆమెకున్న స్థానం యిప్పట్లో మరొకరికి వెళ్లడం అసాధ్యం.

అన్నీ చెయ్యగల అర్హురాలు

అన్నిరకాల పాత్రలకు సమాన న్యాయం చెయ్యగల సమర్థురాలు గాబట్టే, అందరూ వాణిశ్రీని అగ్రనటిగా అంగీకరించారు. "నవరస నాయిక"గా కళాభినేత్రిని పేర్కొనవచ్చు. వరుసగా మూడు హిట్ చిత్రాల్లో నటించిన అదృష్టవంతురాలు కూడా ఆవిడే. ఆరాధనకు, సెక్రటరీకి, కన్నప్పకీ ఎంత వ్యత్యాసం ఆమె పాత్ర పోషణలో వుందో ప్రేక్షకులకు తెలియంది కాదు.

నర్గీస్ వచ్చింది !

"మదర్ ఇండియా" తమిళ చిత్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన నర్గీన్ దత్, ఆంధ్రుల అగ్రనటి యింటికివచ్చి,మధ్యాహ్నం విందు ఆరగించి, గంటసేపు చలనచిత్ర పరిశ్రమ యొక్క మంచిచెడులను సంభాషించి, అదేరోజు ఢిల్లీకి వెళ్లింది.

"మదర్ ఇండియా"గా వాణిశ్రీ నటించ, సునీల్‌దత్ పాత్రను శివాజీగణేశన్ పోషించ, ఎన్. వి. రామస్వామి తమిళంలో వర్ణచిత్రంగా రూపొందిస్తున్నారు.

అగ్రనటికి ఆశీర్వాదం

"తుమ్ బహుత్ అచ్ఛీ సే యాక్ట్ కర్తీ హై. గాడ్ బ్లెస్ యూ" అంటూ వాణిశ్రీని ఆశీర్వదించింది, నర్గీన్.

వాణిశ్రీ నటించిన మొదటి దృశ్యాన్ని, నర్గీన్ అద్భుతమని శ్లాఘించింది. ఎన్నాళ్లనుంచో వాణిశ్రీని "మదర్ ఇండియా" చెయ్యమని, నిర్మాత రామస్వామి అడుగుతున్నారు. ఇన్నాళ్లకు ఆయన కోరిక నెరవేరింది.

వాణిశ్రీ నట జీవితంలో మరొక ఆణిముత్యం "మదర్ ఇండియా" చిత్రం.

"తొలిరేయి గడిచింది"లో విజయలలిత





★ "జన్మజన్మల బంధం"లో వాణిశ్రీ ★



★ "ఈనాటిబంధం ఏనాటిదో"లో ఒకదృశ్యం ★

సినిమా

"హి-మాన్" చిత్రానికి సి. ఎస్. రావ్ దర్శకత్వం

ఒక ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థకు సి. ఎస్. రావ్‌గారు పర్మనెంట్ దర్శకుడు ఆ సంస్థ నిర్మించిన చిత్రాలన్నీ హిట్ అయ్యాయికూడా. ఆ హిట్ చిత్రాల సంస్థకు మరొక చిత్ర నిర్మాణ సంస్థకు దగ్గరి సంబంధం వుంది. ఆ సంస్థ 1974లో ఒక చిత్రాన్ని నిర్మించింది. ఆ చిత్రానికి కూడా సి. ఎస్. రావ్‌గారే దర్శకుడు. ఒక నవలను చిత్రంగా తీశారు. (కృష్ణ... శారద నటించారు.)

ఆ సంస్థకు "హి-మాన్" కాల్‌షీట్లు యిచ్చినట్లు తెలిసింది. అభిరుచి వున్న ఆ చిత్ర నిర్మాత ఒక విశిష్టమయిన వ్యక్తికి అల్లుడుకూడా.

"హి-మాన్" నటించే చిత్రాన్ని, సి. ఎస్. రావ్‌గారు డైరెక్ట్ చేసి నాలుగేండ్లు దాటింది.

చాలా కాలం తరువాత కలిసి పనిచేస్తున్న శోభన్... రావ్‌గార్లకు మంచి జరుగుగాక!

—శ్రీనివాస్

బాలల కచేరి

జంట నగరాల సాంస్కృతి సంఘం, "కళాసాగం" సెప్టెంబరు 12 న కీస్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కర్నాటక సంగీత కచేరి, పండితులను, పామరులను విస్మరింప చేసింది.

11 ఏండ్ల బాలుడు శ్రీరాం వయలిన్, అన్న 14 ఏండ్ల విశ్వనాథ్ మృదంగం, అక్క 16 ఏండ్ల కుమారి మీనాక్షి వయలిన్. వీరు ముగ్గురు దశాబ్దాల అనుభవజ్ఞులవలె అతి ధైర్యంతో, రాగభావము, తాళప్రమాణము, సాహిత్యభావము నిండినట్లు 3 గంటలు ప్రేక్షకులను అటూ యిటూ వెళ్లకుండా, కూర్చున్నచోట కూర్చున్నట్లు మైమరపించేశారు.


శ్రీరాం ఒక మేధావి. పుట్టుకతోనే వచ్చింది, వయలిన్ వాద్య పాండిత్యం. ఎన్ని సంవత్సరాలు శిష్యత్వం పొందిన రాలేని, మనోధర్మం, స్వరస్థాన శుద్ధం, గంభీర ధోరణి, ఈ చిన్నారి బాలునికి ఏలా అమరిందో, అది పూర్వజన్మ పుణ్యఫలమే. "సాధించెనే", "మరి వేరే దిక్కెవరయ్యా", "సామజవర గమన", "శ్రీ మహాగణపతి" యీ కృతులను వాయించడములో, ఆ చిన్ని వ్రేళ్లు కదలడము అది చూచేందుకు ఒక ఆశ్చర్యంను కలిగిస్తుంది.

కుమారి మీనాక్షి ప్రక్క వయలినుగా సహకరించారు. మాష్టరు విశ్వనాథ్, మృదంగంపై లయ విన్యాసము చక్కగా అమరింది. వీరందరు బొంబాయి వాసులు. తల్లి శ్రీమతి పార్వతి కర్నాట సంగీత విద్వాన్. బొంబాయి రేడియో ఆర్టిస్టు. వీరి పర్యవేక్షణలో యితర గురువుల వద్ద వీరు సంగీతంలో పాండిత్యంను సమకూర్చుకుంటున్నారు.

— గొరవరపు వాసుదేవరావు.

సెప్టెంబరు 12 న సికింద్రాబాదు కీస్ హైస్కూల్ ఆవరణలో, స్థానిక కళాసాగం ఆధ్వర్యాన కర్నాటక సంగీత కచేరి బాల విద్వాంసులు. మాష్టర్ విశ్వనాథ్ (మృదంగం), మాష్టరు శ్రీరాం (వయలిన్), తల్లి శ్రీమతి పార్వతి (తంబుర), కుమారి మీనాక్షి (వయలిన్).





SIMOES/RTI/D/1A

అప్పు

తులసీ బాలకృష్ణ

"కొన్నున్నైనా చెప్పారేయ్. అప్పనేది ఈ భూప్రపంచంలో ప్రతి మనిషికి అత్యవసరమైనది. దానవసరం లేకుండా జీవితం వెళ్ళబుచ్చగలవనుకోవడం నా ఉద్దేశంలో అవివేకమే" మళ్ళీ సంభాషణని తిరగతోడాడు భద్రం

"ఏమో – అదంతా నాకనవసరం. నేననేది మాత్రం ప్రతి మనిషీ మాటికి నూరుపాళ్ళూ తమకున్న దాంట్లో సర్దుకుపోవాలిగానీ వెధవ భేషజాలకి పోయి, అప్పసొప్పుల్చేసి, అవి తీర్చలేక నానాపాట్లూ పడ్డం, కుటుంబ గౌరవాన్ని బజారు కీడ్చడం – ఇదంతా నాకు సుతరామూ యిష్టం వుండదు." తల అదేపనిగా అడ్డంగా వూపుతూ అన్నాడు విఠల్.

"ఇందులో పెద్ద పాట్లుపడ్డానికేవుందిరా? ఏదో అవసరార్థం తెలుసున్నవాణ్ణి కొంచెం సర్దరా అంటాం – రావల్సిన డబ్బు చేతి కందగానే వాడిది వాడి మొహాన కొడతాం. జస్ట్ ఏన్ అడ్జస్ట్‌మెంట్. సర్దినవాడు మహరాజా కాడూ – తీసుకున్నవాడు అడుక్కునేవాడూ కాడూ." కొంచెం తీవ్రంగానే అన్నాడు భద్రం.

"లక్ష చెప్పు నువ్వు. నా ఉద్దేశమదే. ఎవరి మాటో నాకు తెలియదుగానీ – నేను మాత్రం ఛస్తే అప్పు తీసుకోకూడదని నిర్ణయించేసుకున్నాను."

"ఒరేయ్ – చెప్తున్నాను. అనవసరంగా తొందరపడి అలాటి ప్రమాదకరమైన నిర్ణయాలు, ప్రమాణాలు తీసేసుకోకు. అప్పు అనేది మహా జగమొండి. దాని పంతం అంతా యింతాకాదు. తీసుకోనని భీష్మించుక్కూర్చున్నవాళ్ళనే ఎక్కువ వరిస్తుందది. అంతెందుకు – నేనుకూడా ఛస్తే అప్పు తీస్కోకూడదని అనుకున్నా. కానేం చేస్తాం – ఈనాడు తీస్కోక తప్పడంలేదు నీదగ్గర."



మాటలు తేలిగ్గా అనేసి, ఒక సిగరెట్టు వెలిగించుకుని, మరోటి విఠల్‌కి ఆఫర్‌చేసాడు భద్రం.

సిగరెట్టొద్దన్నట్లుగా చెయ్యి అడ్డంగా ఊపుతూ, "ఇప్పుడు నానుంచి నీకు అప్పు కావాలన్నమాట. మరలా డైరెక్టుగా ఏడవకూడదూ!? ఓరి డ్రాపివి కదరా డ్రాపీ! తీసుకో– నే వొద్దంటేగా! ఏమాత్రం కావాలేమిటి, అయిదా ... పదా ... పాతికా?" అన్నాడు విఠల్ – వెధవ్వేషాలేసినందుకు భద్రంకేసి కొంచెం చులకనగా చూస్తూ.

"నువ్వు తేలిగ్గా అనేసిన అయిదు, పదుల్లాంటివి నా ప్రస్తుత అవసరాలైతే నీదాకా వచ్చేవాడ్నికాదు. ఆమాత్రం అవసరాలకి మాలో మేము ఆదుకోవడానికి ఓ యాభైమంది మెంబర్లున్న సంఘమోటుంది మాకు. కాని నాకిప్పు డర్జంటుగా కావాల్సింది కొంచెం పెద్దమొత్తం. అఫ్‌కోర్సు – నువ్వు సర్దగలవనుకో. ఇందులో ఏవుందిరా పెద్ద – జస్ట్ ఏన్ ఎడ్జస్ట్‌మెంట్ – ఇప్పుడు నాకు నువ్వు సర్దుతావు. రేపెప్పుడైనా నీ కవసరమొస్తే మహరాజులా నన్నడగొచ్చు నువ్వు." అతి సామాన్యంగా అన్నాడు భద్రం.

"ఒరేయ్! ఎందుకొచ్చిన డొంకతిరుగుడిది చెప్పు? నిన్ను అప్పు అడుక్కోవలసిన అవసరం నాకు పట్టదు – పట్టకూడదు. నిన్నేకాదు – మరెవర్నీకూడా అప్పడుక్కోవలసిన అగత్యం నాకు పట్టదు. సరా?"

"దూరమాలోచించట్లేదు నువ్వారేయ్. ఎప్పటికైనా నీకా అవసరం పట్టితీరుతుంది చెబుతున్నా."

"ఇంపాసిబుల్. పట్టదు ... పట్టదు ... పట్టదు. అంతగా అవసరం పట్టిన్నాడు నువ్వు నన్ను మారుపేరుపెట్టి పిలవ్వొచ్చు. ఇంతకీ నీకు నేను యిప్పుడు సర్దననటంలేదుగా – ఎందుకొచ్చిన బెదిరింపులివి?! ఎంత కావాలో తొరగా చెప్పేడు." గొంతు స్థాయి హెచ్చించి, విసుక్కుంటూ అన్నాడు విఠల్.

"మారుపేరుపెట్టి పిలవ్వొచ్చా?! ఆల్‌రైట్. ఊ. సరే. ప్రస్తుతం నాకు నాలుగొందలు కావాల్రా" – ఏమంటాడోనన్నట్లుగా విఠల్ కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగాడు భద్రం.

విఠల్ కొంచెం కంగారుతిన్నమాట మాత్రం యదార్థం. కాని వెంటనే తమాయించుకుని, "సరే, నాతో రా. ఇప్పుడే బ్యాంకులో డ్రా చేసిస్తాను." అన్నాడు.

విఠల్ నుంచి డబ్బందుకుంటూ, "థేంక్సురా అబ్బాయ్! 'ఎ ఫ్రెండ్ 'ఇన్ నీడ్ యీజ్ ఎ ఫ్రెండ్ యిండీడ్' అన్నారు మన పూర్వీకులెవరో మనం పుట్టడానికి చాన్నాళ్ళ క్రితమే. అఫ్‌కోర్స్ ఆమాటలు మనం పుట్టేసాక్కూడా – అసలు యీ ప్రపంచమున్నంతకాలం వుపయోగిస్తాయనుకో. ఎనీహౌ. సమయానికి సర్దావు. నీ మేలు మర్చిపోను. ఈ నాల్గొందల్లో రెండొందలు ఎల్లుండి మధ్యాన్నానికల్లా నీ కిచ్చేస్తాను. పోతే

Interpub/GSC/2/76 Tel





హైదరాబాద్‌లో రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ బేగం అలీ అహ్మద్‌లను కలుసుకుని మాట్లాడుతున్న శ్రీమతి లక్ష్మి రఘురాం.

మిగతా రెండొందలకీ యింకో రెండ్రోజుల టైము కావాలి నాకు." అన్నాడు భద్రం రూపాయినోట్లని అలవాటు ప్రకారం పేకముక్కల్లా కలుపుతూ.

"మరేం తొందరలేదురా. నాకసలు యిప్పుడప్పుడే ఏమీ యివ్వవవసరంలేదు. నీదగ్గరుణ్నీ. ఏమవుతుందని ?!"

"ఎందుకురా — రెండొందలు ఎల్లుండి తీసేస్కో చెబ్తాను."

"అలాకాదు. నాలుగొందలూ నీదగ్గరే వుణ్నీ చెబ్తాను. ఎందుకంటే డబ్బు నీదగ్గరుంటే మరెక్కడికీ పోదు. నాదగ్గరుంటే ఖర్చయిపోతుంది. బ్యాంకులో వేసుకున్నా — అవసరవున్నా లేకపోయినా డ్రా చేసేస్తూంటాను. అందుకని. నీదగ్గర దాచుకున్నాననుకో."

"నిజం చెప్పాలంటే నాక్కూడా చాలా సిగ్గ్గా వుందిరా — అప్పుమీద ఏమాత్రం సదభిప్రాయం లేని నీదగ్గరే అప్పు తీసుకుంటున్నందుకు. కానీ నేనుకూడా ఒకటంటాను — జన్మలో ఛస్తే ఆడదాని దగ్గర మాత్రం అప్పు తీసుకోకూడదు. అంతకంటే అధ్వాన్నప్పని మరోటుండదు. నేను మాత్రం ప్రాణంపోయినా ఆడదాన్దగ్గర అప్పు తెస్కోకూడదని డిసైడ్ చేసేస్కున్నాను." తనకీ కొన్ని ప్రిన్సిపుల్స్ అప్పు విషయంలో వున్నాయని చెప్పుకోవడానికి తెగ గింజుకోసాగాడు భద్రం.

"సరేలేరా ... మరేం ఫర్వాలేదులే. మరచిపో యింకీ విషయం. అచ్చా ! వస్తామరి. బై." అని, చిన్నగా నవ్వుకుంటూ యింటివైపు నడిచాడు విఠల్, 'అవసరవున్నా లేకపోయినా అప్పులు చెయ్డం మాత్రం మానరుగదా యీ వెధవలు' అని తనలో తనే అనుకుంటూ.

* * *

'సిల్కు సెంటర్'లో కూతురు చెప్పిన గుర్తుల ప్రకారం చుక్కలచీర ధర కనుక్కొని,

అప్పు

మళ్లీ వస్తామని చెప్పి, బయటకొస్తూ భద్రంతో నెమ్మదిగా అన్నారు సుబ్బరామయ్యగారు, "అసలు యీ ఊళ్ళో సుబ్బారావుగారనే ఆయన్ని కలవాలనే ఉద్దేశంతో యీ వూరొచ్చానన్నమాట. నాయనా ! ఆయన్తో కొన్ని ముఖ్యమైన పనులూ వున్నాయి, ఆయన్నాకు కొంత పైకంకూడా యివ్వవలసివుంది. ఆయన డబ్బిస్తే ... యిదుగో ... యీ చీర, ఇంకా కొన్ని ముఖ్యమైన వస్తువులు మా వూరు పట్టుకెళ్లొచ్చుననుకున్నాను. ఇంతా చేస్తే ఆయన ఊళ్లో లేరు. పాపం, మా అమ్మాయి మరీ మరీ చెప్పింది యీ ఊర్నుంచి ఆ చుక్కలచీర తెచ్చిపెట్టమని — వెర్రిపిల్ల. కానేం చేస్తాం మరీ ! ఒక్కోసారిలాగే పరిస్థితులు తారుమారవుతూంటాయి. అసలు తప్పు చేసాను నేను. కనీసం యీ చీర కొనడానికి సరిపోయే డబ్బైనా తీసుకు రావల్సింది." తనలో బాధపడుతోనే, మాటలు అన్యమనస్కంగానే బయటకు వదిలేసారు — అమ్మాయికి చీర కొనడానికి సమయానికి చేతిలో డబ్బు లేకపోయినందుకు తెగ బాధపడిపోతూ.

"ఈ విషయంలో పెద్ద మీరంతలా బాధపడ్డాకేముంది మేష్టారూ ! విఠల్‌ని సద్దమంటే ఆమాత్రం సద్దడా ?! ఏదో మీరనుకున్న ప్లాను తలకిందులై ఆ సుబ్బారావుగారెవర్నో మీరు కలవలేకపోవడం వల్లగానీ ... లేకపోతే మీకేం అవసరం ?! ప్రస్తుతానికి ఓ రెండొందలు సద్దమంటారు — రేపు మీ ఊరెళ్లగానే మనిఆర్డరు చేసేస్తారు. ఇందులో ఏవుంది పెద్ద ! ఇంకేమాలోచించక మీరలా చెయ్యండి చెబ్తాను. బండికి మీకు యింకా మూడు గంటలుంది. వాడీపాటికి రూము కొచ్చుంటాడు. వెంటనే వెళ్లండి. వాడుకూడా మీకవేసరికి ఎంతో ఆనందంతో సద్దేస్తాడు." అన్నాడు భద్రం — 'ఈ అవకాశం వినియోగించుకుతీరాలి' అనికూడా అనుకున్నాడు తనలో.

"అది నిజమేననుకో. కాని — అతని రూములో దిగడమేకాకుండా పాపం యిప్పుడు అప్పుకూడా అడిగితే బావుంటుందా అని. పైగా పాపం అతని దగ్గర యిప్పుడు డబ్బు సిద్ధంగా వుండొద్దూ..." అంటూ నసిగారు మేష్టారు.

"అయ్యో, యిందులో తప్పేంవుంది సార్?! జస్ట్ ఏన్ అడ్జస్ట్‌మెంట్. ఓ రెండొందలు సద్దలేడంటారా ? వాడి గురించి మీరెరగరన్నమాటయితే. పైగా పాపం, మీ అమ్మాయి మీరు చీర తెస్తారని ఎంతో ఆశగా ఎదురుచూస్తూంటుంది మీ ఊళ్లో. మీ రొట్టి చేతులో వెళ్తే...ఆలోచించండి మీరే."

"అయితే విఠల్‌ని అడిగెయ్యమంటావా..." యింకా నసిగారు మేష్టారు.

"నిరభ్యంతరంగా. ఏమాత్రం సంకోచించాల్సిన అవసరంలేదు. వెళ్లిరండి. మళ్లీ మీ ట్రయిన్ టైముకి స్టేషన్ కొస్తాన్నేను. ఆఁ అన్నట్టు — నే నడగమన్నట్టుమాత్రం చెప్పకండి—బావుండదు." అంటూ ఆయన్ని ఉత్సాహపరచి, తనని గురించి జాగర్తపడ్డాడు భద్రం.

* * *

"అదేవిటి మేష్టారూ ! చిన్నప్పట్నుంచీ మీదగ్గర చదువుకుంటూ మీ ఇంట్లో పెరిగినవాణ్ని. మీ అబ్బాయిలాంటివాణ్ని. నాదగ్గర మీరు మొహమ్మాటపడ్డమేవిటి మేష్టారూ ! అందులో యింత చిన్న విషయంలో. ప్రస్తుతం మీకు వీలు కాకపోబట్టిగానీ - మీకు డబ్బు సర్దగల స్తోమతుగలవాడినిటండీ నేను ?! మీరే పదిమందిని ఆదుకోగలరు. అచ్చా ! మీరు రెస్టు తీసుకొంటూండండి మేష్టారూ ! ఒక్క పావుగంటలో వచ్చేస్తాను నేను. చెల్లాయికి మీరు చీర కొని పట్టికెళ్లాల్సిందే." అంటూ సైకిల్‌మీద వాయువేగంతో దూసుకుపోయాడు విఠల్.

* * *

భద్రం, సుమతి చదరంగం వేసుక్కూర్చున్నారు. ఆట అయితే ఆడుతున్నాడుగానీ భద్రం మనస్సు అంతా విఠల్ వచ్చిన తర్వాత వుండే పరిస్థితిమీదే నిమగ్నమయివుంది. అతనిలో ఏదో వింత ఆనందం. సుమతి సైన్యం శత్రురాజుని ముట్టుముట్టింది. ఇంక ఎంత తక్కువ ఎత్తులతో ఎదుటి రాజుని బంధించెయ్యగలనా అని సుమతి తెగ ఆలోచించేస్తూ, కణతలు నొక్కుకుంటోంది.

సరిగ్గా ఆ సమయంలోనే —

'హాయ్' అంటూ భద్రం బోర్డు ఎత్తేసాడు.

"చూసావా కుళ్లు — ఆట పోతోందని....' అంటూ ఏడుపుమొహంతో ఏదో అనబోయిన సుమతి భద్రం చూపు ప్రసరించినంతదూరం చూసి, అక్కడ క్యాలెండర్ని తదేకంగా చూస్తూ నిల్చున్న విఠల్‌ని చూసి, నాలుక్కరుచుకుని, వాళ్ల వాటాలోకి పరిగెత్తింది.

"రా గురూ రా" అంటూ ఆహ్వానించాడు భద్రం విఠల్‌ని, కుర్చీ తన ప్రక్కగా లాక్కుంటూ.

విఠల్‌ని కళ్లతోనే త్రాగేస్తూ రెండు వాటాల మధ్య నున్న గుమ్మం తాలూకు కర్టెన్‌ని లాగింది సుమతి. సుమతి యింటివాళ్ల అమ్మాయి. ఆ అమ్మాయి నాన్న ఓ మిలట్రీ ఆఫీసరు. సుమతి ఒక్కర్తే కూతురు వాళ్లకి. అందుకనే వయస్సు వచ్చినా ఆ అమ్మాయికి సిగ్గు రానందుకు వాళ్లకి కోపంరాదు. విపరీతమైన స్వేచ్ఛ నిచ్చేసారు. నాలుగేళ్లబట్టీ అదే రూంలో వుంటూ, నమ్మకస్తుడైన కుర్రాడవడంతో భద్రం రూంలోకి వెళ్లడానికి అసలు అభ్యంతరం చెప్పరు.

సుమతి అందంగా వుంటుంది. పైపెచ్చు సరైన ఒడ్డూ, పొడవూగా వుంటుంది. ఆమె ఒక మనస్సుని కలిగివుండడమే గాక — ఆమెకు తెలియకుండానే ఆ మనసు విఠల్ వచ్చినప్పుడల్లా అదోలా లోలోనే రవళిస్తుంది. అస్సలు నిజం చెప్పెయ్యాలంటే — అసలు ఆమె సిగ్గంటూ పడుతుందంటే ఒక్క విఠల్ దగ్గరే.

"ఒరే భద్రం ! మేష్టారివాళ వెళ్లిపోతున్నారు తెలుసుగా ! అనుకోకుండా పాపం ఆయనకి డబ్బు అవసరం పడింది. నాడబ్బు నీదగ్గరుందిగా. ఓ రొండొందలియ్యి."

భద్రం విఠల్‌ని ఆశ్చర్యంగా చూసాడు. పైగా ఫక్కున నవ్వేసాడు. "ఏరా, ఏమైనా పుచ్చుకునొచ్చావా జోకు లేస్తున్నావు." అన్నాడు వెకిలిగా.

విఠల్‌కి కొంచెం చిరాకు అనిపించింది.

"ఒరేయ్ భద్రం! రేపు తీరుబడిగా వస్తాను. హాయిగా జోకు లేసుకుందాం. నాకిప్పుడు కొంచెం బోరుకొట్టించక డబ్బియ్యి. ఇంకా చిరాకటి వాళ్లమ్మాయికి కొనాలి. మళ్లీ ట్రయిను కందుకోవాలి."

"నీ తొందర బాగానేవుందిరా. కాని నువ్వు డబ్బు కావాలని జోక్కంటున్నావా, నిజంగానా?" కొంచెం సిన్సియర్‌గానే అడిగాడు భద్రం.

"ఓ మూల టైమయిపోతోందిరా అంటూంటే జోకులేవిట్రా నా పిండాకూడూ." మండిపడ్డాడు విఠల్.

"నీ సీరియస్‌నెస్ తగలడ్డట్టే వుందిగానీ— యిప్పుడు నువ్వడిగేది అప్పా?"

"అప్పేవిటి నీ శార్థం?! నా నాలుగొందల్లో ఓ రొండొంద లియ్యమంటున్నాను." చిర్రెత్తిపోతోంది విఠల్‌కి.

"నీకే దెయ్యవోఁ పట్టినట్టుందిరా అబ్బాయ్. నిన్నగాక మొన్ననేగదరా నీ డబ్బు అణాపైసల్తో నీకు యిచ్చేసాను—యిప్పుడు మళ్లీ నీ నాలుగొందలేవిటి?"—తడబడిపోయి, సరిగ్గానే అనెయ్యగలిగాడు భద్రం.

తలపై పిడుగు పడ్డట్టయింది విఠల్‌కి.

ఒక్కసారి వూపిరి పీల్చుకుని, "ఒరేయ్ భద్రం! నీకు చేతులెత్తి దణ్ణం పెడతాను. పరిహాసాల కిదికాదు సమయం. త్వరగా డబ్బియ్యి. పాపం, ఆయనకి ట్రయిన్‌కి టైమయిపోతోంది" అన్నాడు విఠల్—కోల్పోతున్న సహనాన్ని కూడగట్టుకుని.

కర్టెన్ అవతల అయిన చిన్న నవ్వడికి మరింత చిన్నగా, సంతృప్తిగా నవ్వుకున్నాడు భద్రం. 'విఠల్‌గాడి పట్టుదల ఏంటో యిప్పుడు యీమెకీ తెలిసొస్తుంది—విఠల్ ఏదో పెద్ద మాటమీద నిలబడేవాడనుకుంటోంది' అనుకున్నాడు. విఠల్



dCA/GL/41 TEL

మాత్రం ఏ చప్పుళ్ళూ వినగలిగే పరిస్థితిలో లేడు.

"ట్రయినుకి టయిమయిపోతోందని నాదగ్గర తొందరపడితే నేనేం చెయ్యగలనురా? నీడబ్బయితే నీకిచ్చేసాను. అప్పుగా కావాలంటావా — మహరాజులా తీసుకెళ్ళు." కుర్చీ మీంచి లేస్తూ మొహం గోడవైపుకు తిప్పుకుని అన్నాడు భద్రం.

పిచ్చెక్కిపోతున్నట్లుంది విఠల్‌కి. అమాంతం కలియబడి భద్రం పీకపిసికి చంపెయ్యాలనుంది. కాని కొట్టుకోవడానికి, చంపుకోవడానికి సమయం కాదిది. బ్యాంకు వేళ కూడా కాదు. ఇంకోడెవడి దగ్గరకయినా వెళ్ళినా అప్పుగానే అడగాల్సొస్తుంది. పైగా దొరుకుతుందన్న నమ్మకంలేదు. వాళ్ల యిళ్ళుకూడా దగ్గర్లో లేవు.

"ఒరేయ్ భద్రం! నువ్వెందుకింత అన్యాయంగా మాట్లాడుతున్నావో తెలియట్లేదు. మొన్న నువ్వు నా డబ్బులో రెండొందలు తిరిగిస్తూంటే 'నీదగ్గరే వుంచరా' అన్లేదు నేనూ? భగవంతుడి మీద ప్రమాణం చేసి చెప్పరా నా డబ్బు నీదగ్గర లేదని" గుడ్ల నీళ్లు కుక్కుకుని, దగ్గుత్తికతో, భద్రం రెండు భుజాలూ పట్టుకుని, తనవైపుకి తిప్పుకుని అడిగాడు విఠల్. ఇలాకూడా అన్నాడు — "ఒరేయ్, నీక్కావాలంటే రెండొందలూ రేపు బ్యాంకు తెరవగానే యిస్తాను. నీకు శక్తి లేకపోతే తీర్చక్కర్లేదులేరా. ఇప్పుడు మాత్రం యివ్వరా. మరోహారు మరోహారూ కాదురా. సుబ్బరామయ్య మేష్టారితో పనిరా. మాటిచ్చి, యిప్పుడు నేను డబ్బు సర్దలేకపోయానంటే యింక నాకు ఆత్మహత్యే శరణ్యంరా."

"ఒరేయ్ — నువ్వు వెర్రాడివో మంచాడివో తెలియట్లేదు నాకు. అసలు నీ ప్రవర్తనే నాకు వింతగా వుంది. నీ డబ్బు నీ కిచ్చేసాక్కూడా నువ్వు యిలా అడగడం చాలా అసహ్యమనిపిస్తోంది నాకు. అఫ్‌కోర్సు — ప్రస్తుతం నా దగ్గర డబ్బుంది. నీకు సర్దగల్నుకూడా. 'అబ్బాయ్, ఓ రెండొందలు అప్పు కావాల్రా' అని అడుగు, మహరాజులా తీసుకో. అంతేకాని, యిదేం డబాయింపురా అర్థం లేకుండా?!" అసహ్యంగా అన్నట్టుగా అన్నాడు భద్రం — విఠల్‌ని యీసడింపుగా చూస్తూ.

"నా జీవితంలో అప్పు అడక్కూడదని నిశ్చయించుకున్నానని నీకు తెలియదా?" — నూతిలోంచి వచ్చినట్టున్నాయి మాటలు.

"ఆఁ — ఈ నిర్ణయాలూ, ఒట్లూ సాగినంత వరకేరా. పైగా అవతల డబ్బు తెస్తానని మేష్టారి కిచ్చిన మాట ముఖ్యమాఁ - నీ అర్థం పర్థం లేని ప్రిన్సిపుల్స్ ముఖ్యమాఁ? కాపోయినా మనలో మన కేవిటి? నేన్నీదగ్గర అప్పు తీస్కోలేదూ? అలాగే నువ్వు నా దగ్గర తీస్కోవచ్చు. ఇందులో పెద్ద తప్పేముంది? మానవమాత్రుడైనవాడి కెవరికైనా ఆ అవసరం వస్తుందిరా."

విఠల్ తల పట్టుకుని కూర్చుండిపోయాడు. రెండు నిమిషాలు పోయాక తలెత్తాడు.

"నా ప్రిన్సిపుల్స్‌కంటే కూడా మేష్టారి కిప్పుడు డబ్బు సర్దడవే ముఖ్యమనిపిస్తోంది. నేను పుట్టి బుద్దెరిగి యిప్పటివరకూ యెవ్వరికీ యెటువంటి కీడూ తలపెట్టలేదు. ఎవరి పాపానికి వాళ్లే పోతారు. సరే — ఒరేయ్, నాకు అర్జంటుగా రెండొందలు 'అప్పు' కావాలి. ఇవ్వు. రేపిచ్చేస్తా."

ఒక్కసారిగా బర్స్టు అయి గుక్క తిప్పుకోకుండా నవ్వేసాడు భద్రం. అందులో ఆనందం, విజయ గర్వం వున్నాయి. నవ్వి, నవ్వి కళ్లనీళ్లు చిమ్మాక ఆగాడు.

"చూసావురా చిట్టికన్నా — అవసరం ఎంత పని చేయిస్తుందో! అప్పు అడిగేవాడు సరదాకి అడగడురా. అవసరం — దాని సిగ్గోసిరి — దాన్ని దాటడం బ్రహ్మతరం కాదు. ఇంకో సందర్భంలో అయితే నీ డబ్బు నా దగ్గర లేదన్నందుకు తిట్టేవాడివి, కొట్టేవాడివి, చంపిపారేసేవాడివికూడా. కాని యిప్పుడు వాటికంటే విలువైంది నువ్వు మేష్టారి కిచ్చిన మాట. అది నిలబెట్టుకోవాలి. దానిముందు నువ్వూ, నీ ప్రిన్సిపుల్సూ బలాదూర్. ఏఁవంటావ్? ఇప్పటికైనా అర్థవయిందా — నేన్నిన్నెందుకు, ఏ పరిస్థితుల్లో అప్పు అడగాల్సొచ్చిందో?! కాబట్టి, అప్పడిగేవాణ్ణి యెప్పుడూ చులకనగా చూడకు. కానీ — ఆడదాన్ని మాత్రం ఛస్తే అప్పడక్కూడదని లైఫ్‌లో మర్చిపోకు. ఓకే?... నీ డబ్బు సురక్షితంగా వుంది. ఇస్తా, నాతో రా. నీ డబ్బు కాజెయ్యాల్సిన ఖర్మ నాకేం పట్టలేదు, అవసరానికి నీ డబ్బు నీ కివ్వనంతటి రాక్షసుణ్ణీ కాదు"

ప్రగతికి మూలం
క్రమశిక్షణ

అంటూ కర్టెన్ తొలగించి ప్రక్క వాటాలోకి దారి తీసాడు భద్రం. వెనకనే విఠల్ కూడా వస్తూండడంతో ఆ గుమ్మం దగ్గరే తచ్చాడుతూన్న సుమతి లోపలకి పరిగెత్తింది.

విఠల్‌కి కూర్చోమని సంజ్ఞ చేస్తూ, "సుమా— ఇలా రా ఓసారి" అని పిలిచాడు భద్రం.

"కాఫీ కలుపుతున్నా.." అంది సుమతి — విఠల్ తమ యింటికి వచ్చాడన్న ఆనందంలో పుక్కిరి బిక్కిరి అవుతూ గొంతు పెగలక.

"ఒద్దు — అంత క్లైము లేదుగానీ ఓసారిలా రా" ఓ విధమైన అధికారయుతమైన స్వరంతో పిలిచాడు భద్రం విఠల్ పక్కనే కూర్చుంటూ.

అతి నెమ్మదిగా వచ్చి, గుమ్మానికి జేర్లబడి నిల్చుంటూ, "ఏఁవిటి" అంది వీణ మీటినట్టు. తల వంచుకుని కూర్చునివున్నాడు విఠల్.

"ఆఁ ఏంలేదూ. ఓ రెండొందలియ్యి — అర్జంటుగా కావాలి."

"రెండొందలా?! ఎక్కడ్నుంచి తెమ్మంటావ్?"

"సరే, ఇంక నువ్వు జోకులు మొదలెడ్తే తెల్లారినట్లే. త్వరగా యియ్యి."

"అరె — తొరగా అంటే... ఎక్కడ్నుంచి తేనూ?!"

"మొన్ననేగా దాచమని నాలుగొంద లిచ్చింది!"

"బడాయి. ఇది చాలా బావుంది. నువ్వు — నాకు — దాచమని — నాలుగొంద లిచ్చావా? భేష్!" నవ్వేసింది.

దెబ్బతిన్నాడు భద్రం.

విఠల్ అయోమయంగా చూస్తూ తలెత్తాడు. కాని సుమతి కోరుకున్నట్లుగా ఆమెవైపు చూడలేకపోయాడు.

"చూడు సుమా! అది విఠల్ కివ్వవలసిన డబ్బు. వాళ్ల మేష్టారికి అవసరం పడిందని ఓ రెండొంద లిమ్మంటున్నాడు ప్రస్తుతానికి. ఇంకో గంటలో ఆయనకి బండుంది వాళ్ల వూరికి. ఆలస్యం చెయ్యకు. ప్లీజ్. తీసుకురా" కరక్కాయ అడ్డం పడ్డ గొంతులోనుంచి సన్నని దారి చేసుకుని, కొంచెం ప్రాధేయపడుతూ అడిగాడు భద్రం.

"ఏమో అబ్బాయ్! నా కదంతా తెలియదు. నీ డబ్బు ఏఁవీ నా దగ్గర లేదు. అంతగా అవసరవయి 'అప్పు'గా కావాలంటే నే నివ్వడానికి సిద్ధవే" — లోపలకి పోబోతూ అంది.

"సుమా — ప్లీజ్ జోకులొద్దు..."

"జోకులేవిటి నా తలకాయ్. జోకులూ — గీకులూ. నిజవే నేనేది. అప్పుగా యిమ్మంటావా చెప్పు? అంతేగాని యిదేం డబాయింపూ అసహ్యంగా?" సూటిగా చూస్తూ అంది.

భద్రం ముఖం కందగడ్డలా అయింది.

విఠల్ ముఖంలో నెమ్మదిగా ఓ వింత కాంతి జొరబడుతోంది.

"నే పోతున్నాను బాబూ! ఆలోచించుకుంటూ కూర్చో. అవతల ఆ మేష్టారి కెవరికో ట్రయిను కాస్తా దాటిపోతుంది, వదిలిపోతుంది" అంటూ లోపలికి పోబోయింది సుమతి.

"సుమా!"... ఆగి, వెనక్కి తిరిగింది సుమతి అమాయకంగా చూస్తూ. "అలాగే అప్పుగానే యియ్యి ఓ రెండొందలు. మళ్లీ రేపిస్తా" తల వంచుకుని అన్నాడు భద్రం.


ఫక్కుమని నవ్వేసి, చివర్లో 'హుఁ...' అని కూడా అనేసి, లోపలకెళ్ళింది సుమతి.

లోపల్నుంచి డబ్బు తెచ్చి, భద్రం చేతికిస్తూ అంది, "చూడు భద్రం! అత్యవసరం అయినప్పుడే అప్పు చెయ్యాలనేది నీతిమంతుల సూత్రం. అప్పు చెయ్యాల్సొచ్చినప్పుడు కొంచెమైనా బాధపడ్డం, సిగ్గుపడ్డం పౌరుషం వున్నవాళ్ల లక్షణం. దానికి ఆడ, మగ తేడాలుండవు" అంది తీవ్రంగా. ఓ క్షణం ఆగి, "ఇదేం అప్పు కాదు — నీ డబ్బే" అనికూడా అంది.

నల్లగా బొగ్గులా మాడిపోయింది భద్రం ముఖం.

చంద్రుళ్లా వెలిగిపోతున్న ముఖంతో, మల్లెచెండులాంటి చిరునవ్వుతో, కృతజ్ఞతాయుతమైన మనస్సుతో — ప్రప్రథమంగా సుమతి కళ్ళల్లోకి చూసాడు విఠల్.

'మీ తరఫున భద్రం గీర అణిచినందుకు మీ ఆ ఒక్క చూపు చాలండీ. ఇంక 'బాకీ' లేరు మీరు నాకు' అనుకుంది సుమతి లోలోనే, కనుదోయి అరమోడ్చి.


మున్నెన్నడూ కనీ వినీ ఎరుగని
భక్తి ముక్తిదాయకమైన వర్ణచిత్రం!
తప్పక చూడండి!
అత్యం సోమేశ్వరరావు సమర్పించు
లక్ష్మీప్రకాష్ ప్రొడక్షన్స్
సంపూర్ణ
శివపురాణము
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత:
శకుంతల
దర్శకత్వం
చంద్రకాంత్
సంగీతం:
సత్యం
కుమార్ ఫిలింస్
త్రూ (చిత్రభారతి)



రాధామాధవీయం

పాయసం సుబ్రహ్మణ్యం

రాధను చూడాలనిపించింది. సరాసరి గూడూరు బస్టాండులో రాపూరుకుపోయే బస్సెక్కేశాను. రాధను చిన్నప్పుడోసారి చూశాను. తరువాత కుటుంబ కలహాలవల్ల రాపూరుకు పోలేదు. ఇన్నాళ్ళకు మళ్ళీ మా కుటుంబ పరిస్థితులు చక్కబడ్డాయి. రాధ కిప్పుడు పదహారేళ్లుండవచ్చు. ఇలా ఆలో చిస్తున్న నేను బస్సు కదలడంతో కిటికీ చువ్వలనుండి బయటికి చూశాను. చల్లని గాలి ముఖానికి తగిలి హాయనిపించింది. రోడ్డు కిరువైపులా కాపుకొచ్చిన వరి పొలాలు, దూరంగా వంపులు తిరుగుతూ ప్రవహిస్తున్న వాగులూ కనిపించాయి. బస్సు అరవై మైళ్ళ వేగంతో పోతూవుంది ఎన్నో కరెంటు స్తంభాలు వెనక్కి వెళ్ళిపోతున్నాయి. మనిషి జీవితయానంలో స్తంభాలు క్షణాలాంటివి. వెనక్కి వెళ్ళిన స్తంభాలు ముందుకురానట్టే గడచిన క్షణాలు తిరిగి రావు టెలిఫోను తీగలమీద పాలపిట్టలూ, కొంగలూ, జెముడు కాకులూ ఆటలాడుకుంటున్నాయి. వీటన్ని టినీ చూస్తూ మరో లోకంలో విహరిస్తు న్నాను. ఇంతలో ఇంతలేసి కళ్ళున్న పదహా రేళ్ళ అమ్మాయి చటుక్కున నా ప్రక్కన వచ్చి కూర్చుంది నేను ఒక్క క్షణం నివ్వెర పోయాను నేను హైదరాబాదులో చదువు కొనేటప్పుడు ఇలా అమ్మాయిలు వచ్చి కూర్చోడం మామూలే అయినా, ఇప్పటికి మటుకు నాకు చాలా ఆశ్చర్యమేసింది ఆ అమ్మాయి నాకు దగ్గరగా జరుగుతోంది.

'ఇదేమిట్రోయ్ దేవుడా! సిగ్గూ ఎగ్గూ లేకుండా నా మీద మీది కొచ్చేస్తుందనుకొని కిటికీకి దగ్గరగా జరిగాను బిడియమూ, భయమూ ఆవరించాయి. క్షణం గడిచింది. ఆపిల్ల నాకు మరింత దగ్గరగా జరిగేసి ఏమీ ఎరగనట్లు పత్రికతీసి చదవడం ప్రారంభిం చింది.

ఎంత మహిళా సంవత్సరం పొడిగించాలని స్త్రీలోకం ఘోషిస్తే మాత్రం, పరాయిపిల్ల యింత స్వేచ్ఛగా, ఇంత పబ్లిగ్గా మగాడు ఏమనుకుంటాడో నన్న జంకుకూడా లేకుండా (ఈ కాలం పిల్లలు ఏమీ అనుకోరనుకోండి) బస్సులో అంతమందీ చూస్తుండగానే నన్ను రాచుకొని కూర్చోడమే! అదేమంటే మీ మన సులు ఎదగలేదు మీరు అనాగరికులు, స్త్రీ స్వతంత్రిస్తే చూసి ఓర్చుకోలేరు'' అని మా మగలోకంపై విరుచుకుపడలారు.

నాకు కోపం ముంచుకొచ్చేసింది.

''ఏమండీ, ఏమిటిలా ...'' ఆ పైనా నా నోట మాట పెగల్లేదు.

'ఏ పిగ్గులేకపోతేసరి' అనుకొని మరింత కిటికీ దగ్గరికి జరిగి దినపత్రికలో ముఖం దూర్చేశాను.

''అరెరే! ఈరోజు పత్రికేనా ఇది?'' అని చెప్పా పెట్టకుండా గబుక్కున చేతిలోని పత్రికను లాగేసుకొని ఏదో లోకంలో మునిగి పోతున్నట్లు పేజీలు త్రిప్పడం మొదలు పెట్టింది కళ్ళింతవి చేసుకొని.

చెప్పొద్దూ నాకు ఒళ్ళు మండిపోయింది

''ఏమిటిది చెప్పా పెట్టకుండా పేపరు లాగే సుకోవడమే'' కాస్త చిరాగ్గా అన్నాను

(మాటలు పెగలినందుకు లోలోపల చాలా సంతోషపడ్డాననుకోండి.)

'ఏం తీసుకొంటే ?' ఎదురు పశ్న వేసింది మీనాక్షి. (కొంపదీసి ఆమె పేరను కొనేరు సుమా, కళ్ళను దృష్టిలో పెట్టుకొని ఇలా అన్నాను.)

"మెత్తగావుంటే మొత్తబుద్ధి అవుతుందని ఏవిటండీ మెత్తగా వున్నాననేనా ?" కాస్త రోషంగా అన్నాను.

'ఓయబ్బో! పెద్ద! నేను మిమ్మల్ని గట్టివాడనుకున్నాను కాబోలు ...' మూతి మూడువంకర్లు తిప్పింది మీనాక్షి.

"అంటే ఏవిటి మీ ఉద్దేశ్యం ?" సూటిగా చూస్తూ అన్నాను.

'నాకే వుద్దేశ్యమూ లేదు' స్టైల్‌గా అని "అమ్మయ్యో! బఠాణీల వాడొచ్చినట్లున్నాడు. మీ జేబులో చిల్లరెంత వుంది. పాపం! వాడికి బోణీ అయినట్టు కూడా లేదు" బుంగమూతి పెట్టి అంది.

"ఇదిగో మీనాక్షిగారూ! హాస్యానికి కూడా హద్దుండాలి"

"ఇదిగో విశ్వామిత్రుడుగారూ"

"నాపేరు మాధవ్ మైండిట్"

'నా పేరు రాధ నోటిట్.'

'మీనాక్షిగారూ...సారీ...ఐమీన్ రాధగారూ మిమ్మల్నొకటడుగుతాను చెబుతారూ ?'

"సరే ఇంత ఇదిగా అడుగుతున్నప్పుడు కాదంటానా ? ఓకే, యూకెన్ ప్రొసీడ్."

"మీరు విశాఖపట్నంనుంచి రావడంలేదు కదా ?" ముసిముసిగా నవ్వుతూ అడిగాను.

"యూ ఆర్ రాంగ్ మిస్టర్ మాధవ్. నేను ప్రస్తుతం విక్రమసింహపురం, ఐమీన్... నెల్లూరునుండి వస్తున్నాను." అంది తీవిని వెలగబెడుతూ "మీరు పొరబడుతున్నారు రాధగారూ, మీరు విశాఖపట్నంనుంచే వచ్చుంటారు. కాస్త జ్ఞాపకం తెచ్చుకోండి" ఎత్తిపొడుస్తూ అన్నాను.

'కాదు మహానుభావా నెల్లూరునుంచే' అంది కోపాన్నభినయిస్తూ.

"మరి మీరు నాతో ఇంత చనువు తీసుకోవడానికి మీకు..."

'సిగ్గేయడంలేదూ ? అంటారా' అంది నవ్వుతూ. అలా రాధ నవ్వుతున్నపుడు సొట్టలు పడ్డ ఆమె బుగ్గలు ఎంత అందంగానో వున్నాయి. సారీ ఆమే అందంగావుంది. కాని అలా కళ్లార్పకుండా చూడ్డంవలన ఆడవాళ్లు మరింత బిగుసుకుంటారని ఐమీన్ పట్టు పగ్గాలుండవని చూపులు మరల్చుకొని పైకి మాత్రం.

"పైగా నవ్వొకటే తక్కువ. అనుమానమేంలేదు. విశాఖపట్నం పిచ్చాసుపత్రినుంచే ఈవిడగారి రాక" అని కాస్త మెల్లగా అని.

'కండెక్టర్' అని కాస్త గట్టిగా పిలిచాను.

"ఏవిటిసార్ ?" అన్నాడు కండెక్టర్.

"ఇందాకట్నుంచి ఈ అమ్మాయి..."

"నీళ్ళు కావాలంటోంది. ఇక్కడెక్కడైన దొరుకుతాయా ?" మాటనందుకొంది రాధ ఆమె నెరజాణతనానికి స్థాణువునైపోయాను చుర చుర చూశాను.

ఆమె నవ్వుతూ చూచింది.

"నాదగ్గర వాటర్ బ్యాగుందమ్మా. ఇస్తానుండండి" అని వాటర్‌బ్యాగ్ తెచ్చిచ్చాడు కండెక్టరు.

పొగరుబోతు పిల్ల నీళ్లు తాగేసి..."మీరు తాగుతారా ?" అంది ఒయ్యారంగా.

కోపంగా ముఖం తిప్పకొని కిటికీలోంచి కదలుతున్న చెట్లను చూడసాగాను.

కండక్టరు ఇది గమనించి, 'అయ్యగారికి కోపమొచ్చినట్లుందమ్మా...' అన్నాడు.

'ఆయనకు అప్పుడప్పుడూ అంతే' అంది రాధ "మీ ఆయనకే కాదమ్మా... మా మగజాతే అంత" అన్నాడు వాడు పళ్ళికిలిస్తూ వాడి అధికప్రసంగానికి పళ్ళు రాలగొట్టాలనిపించింది. పైగా వాడు నన్ను అయ్యగారనడమూ, ఈ మీనాక్షి 'ఆయనకు అప్పుడప్పుడూ అంతే అనడమూ' నాకు ఒళ్ళు మండిపోయింది.


ఇదేం ఖర్మరా బాబూ అనుకొని.

"ఇదిగో అమ్మాయ్, ఇందాకట్నుంచీ చూస్తున్నాను. ఏవిటిలా పెళ్లాంలా పరాచికాలాడుతావ్." అన్నాను కాస్త సీరియస్‌గా.

'పెళ్ళాం కాబట్టే' అంది సింపుల్‌గా.

'శివ శివా' వెనకటికి గర్భవతి అయిన ఒకమ్మాయ్ మా ఫ్రెండు ఇంటికెళ్లి మీ అబ్బాయి నన్నాన్యాయం చేశాడని ఫిర్యాదు చేసిందట. అలాగంటే కట్నానికి కట్నమూ, పాపానికి పాపమూ పోతాయని పాపం' అన్నాడో మిత్రుడు. అలాగే ఎంత ధైర్యం అనుకొని ఏవిటి మీరు నా పెళ్ళామా ? ఆముదం తాగిన ముఖంపెట్టి అన్నాను.

'వుడ్, బి సర్టెన్లీ !' అంది రాధ.



పసి బిడ్డకు జీర్ణసంబంధమైన బాధలు కలిగినప్పుడు...



సౌమ్యంగా పనిచేసే
అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్
బాధను అతి త్వరగా తగ్గిస్తుంది

OBM 3410/4 TG



కడుపునొప్పి, అజీర్ణము, వాయువు, పళ్ళు వచ్చేటప్పుడు కలిగేబాధలు మొదలైన వాటిలో దేనితోనైనా సరే, మీ పసిబిడ్డ బాధ పడుతూంటె అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్‌తో అతి త్వరగా ఉపశమనం కల్గించండి త్వరగా సులభంగా తిరిగి మీ పసిబిడ్డ ఆనందంగా నవ్వుతుంది.

గృహౌషధముల తయారుచేయుటలో తరతరాలుగా నమ్మకకు పాత్రమైన అమృతాంజన్‌వారి తయారీ.

అమృతాంజన్ లిమిటెడ్

40 సం॥ అనుభవం
నరి బీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు
శ్రీ అండ్ కో రిజిష్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్ ఫోన్ 42870, ఇంటిఫోన్:38544

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

అజీర్ణం
వల్ల మీరు
భయపడుతున్నారా?
హ్యూలెట్స్
మిక్చ్సర్
తీసుకొని -
తిరిగి తినడం
ప్రారంభించండి



సి జె హ్యూలెట్ & సన్
(ఇండియా) ప్రైవేట్
లిమిటెడ్
మద్రాసు 600 002,
కలకత్తా 700 001
SAA/CJH/1191

రాధా మాధవీయం

'ఏవిటీ వేళాకోళం' అన్నానూ అయోమయంగా.

''ఇదిగో అబ్బాయ్ ఇందాకట్నుంచి చూస్తున్నాను ఎందుకలా దూర్వాస మహర్షిలా ఎగిరెగిరి పడతావ్ ?'' అంది హేళనగా.

''ఛి, ఛీ ఎంత అందగత్తె అయితేమాత్రం ఇంత తెగింపా ? డర్టీ క్రీచర్''అనుకొని సూట్ కేస్ తీసుకొని అక్కడనుండి లేవాలని ప్రయత్నిస్తూ, చేయి సూట్ కేస్ మీద వేశాను. ఇంతలో ఆ అమ్మాయి చేయి నా చేతిని పట్టుకొంది. గుండె ఝల్లుమంది. (మధురానుభూతి) నన్ను నేను నిలదొక్కుకొని రాధ కళ్లల్లోకి చూశాను ప్రశ్నార్థకంగా'

''రచయితగారూ! దయచేసి కూర్చుంటారా ?'' అంది కళ్లతో నవ్వుతూ.

నాకాశ్చర్యం వేసింది. ! నేను రచయితనని ఈవిడకెలా తెలుసు. ఆలోచనలో మునిగిపోయాను. కొంచేపట్లో నా ఆశ్చర్యం మటుమాయమైపోయింది. ఈ మధ్యే ప్రముఖ పత్రిక నా ఫోటోవేసి పాఠకులకు పరిచయం చేసింది. నేను కూర్చుంటూ నాలో నేను నవ్వుకున్నాను, బహుశా ఈమె నా అభిమాని అయ్యుండొచ్చని.

''అబ్బ! ఎక్కడో ఇళ్లు కాలిపోయుంటాయ్''

''ఎంతసేపటికి చిరునవ్వు ఈ ముఖారవిందంలో విరియుట'' ఓరగాచూస్తూ అంది రాధ.

''మీరు నా రచనల్ని అభిమానిస్తారన్నమాట!!'' అన్నాను పెద్ద 'సైకాలజిస్ట్'లా.

''మీ రచనల్నా'' ... ఆముదం తాగిన ముఖం పెట్టిందా రాధ.

''ఏం?'' అన్నాన్నేను నిరాశగా.

పెదవుల్ని దాటకుండా నవ్వింది రాధ.

''అవునూ రాజేశ్వరి బాగుందా ?'' అంది నన్ను మరోదారి పట్టిస్తూ.

''ఏ రాజేశ్వరి? మా చెల్లాయేనా? ఓహో ఇదన్నమాట సంగతి. మా రాజేశ్వరికి నీవు స్నేహితురాలివన్నమాట. రాజీ నా ఫోటో నీకు చూపించి వుంటుంది. ఇక్కడ గుర్తుపట్టి నా ప్రాణాలు తీస్తున్నావ్.'' విసురుగా అన్నాను.

''తెలివికి సంతోషించానుగాని రాధ ఆ వూరులో లేదు తెలుసా ?'' అంది.

'ఇక్కడే వున్నావుగా' అదోలా చూస్తూ అన్నాను.

''నేనుకాదు బాబూ! మా గారాల మరదలుపిల్ల. ఐమీన్ మా అత్త కూతురు.''

'ఏంటీ రాధ ఎక్కడకెళ్ళింది?' ఆత్రంగా అడిగాను.

'ఎందుకో అంత ఆత్రుత?' బుంగమూతి పెట్టి అంది రాధ.

'నిన్ను తప్పించుక బయటపడదామని.'

''కాదు కాదు అత్త కూతురు కాబట్టి'' నవ్వింది రాధ అనే మీనాక్షి.

''పోనీ రాధ అత్త కూతురన్న విషయం జ్ఞాపకముందన్నమాట.''

''అది సరేగాని రాధను గూర్చి మీకు బాగా తెలుసునన్నమాట''

''ఇప్పటికి దారికివచ్చారన్నమాట. ఏమిటీ రాధను గూర్చేకదా మీరు అడుగుత?

''ఓ బా...గా... తెలుసు'' దీర్ఘంతీసింది మీనాక్షి అనేరాధ.

''అయితే రాధ ఎక్కడికెళ్ళిందో చెబుతారా !'' కాస్త దగ్గరగా జరుగుతూ అన్నాను.

''దూరం... దూరం ... ఎందుకో అంత ఇంట్రస్ట్... ఏం మీకు తెలీదా ?'' కళ్ళు త్రిప్పుతూ అంది రాద.

''సరేలే, తెలిస్తే మిమ్మల్నెందుకూ అడగడం ?''

''రాధను చూసి ఎన్నాళ్ళయిందేమిటి?'

'సరిగ్గా పది సంవత్సరాలు'.

''అమ్మ బాబోయ్... అన్ని సంవత్సరాలు ఎందుకు చూడలేదో ?''

'దానికి కారణాలున్నాయి.'

'అవి చెప్పకపోతే రాధ విషయం కట్.'

''అబ్బే మరేమీలేదు... ఏవో... కుటుంబ కలహాలవల్ల...''

'అంతేనా మరింకేమైనా ?'

'అబ్బే మరేంలేదు'


''ఇన్నాళ్లకి రాధ జ్ఞాపకమొచ్చిందన్నమాట''

''చెప్పానుకదా దానికి కారణముందని''

''పోనీ రాధ విషయం చెప్పేస్తాను. ఇనుకోమరి, రాధ నెల్లూరు వి. ఆర్. కాలేజీలో చదువుతోంది.''

''ఆఁ నిజమా...''అన్నాన్నేను.

''అబద్దం చెప్పాల్సిన అవసరం నాకేమిటి? అవునూ ఇంతకూ మీరు రాధకేమౌతారు ?''


ఏదో ఒక గుడ్డ అని జ్ఞాపకం మాత్రమేనా?
లేక జ్ఞాపకం ఉంచుకోదగిన గుడ్డయా!
జ్ఞప్తి ఉంచుకోండి: నూలుమన్నిక, నూలుగట్టిదనం కలిగిన బిన్నీ కాటన్స్ మాత్రమే, విడువకుండా వాడినా కూడా, బాగా తట్టుకోగలవు.
బిన్నీ
బిన్నీ-పటుత్వంతో, తాజా ఫాషన్‌గల నూలు దుస్తులు!
BCCM-30-75 TEl

నేను ... నేను..."

"అలా నీళ్ళు నములుతారెందుకు?"

"నేను రాధకు బావ నౌతాను"

"బాప్‌రే! మీరు రాధకు బావ అవుతారా?"

'ఏం కాకూడదా ?'

"అబ్బే తన బావ సిగ్గుపడతాడని, కోపం ముక్కుమీదుంటుందని మారాధ నా కెప్పుడూ చెప్పలేదు అందుకని," అంది నవ్వుడికిస్తూ.

"అవునూ రాద ఎలా వుంటుంది?" కుతూహలంతో అడిగాను.

"నాలా వుంటుంది" కన్నెగరేస్తూ అంది.

'మీలాగా' అన్నాను డీలాపడిపోతూ.

(మీనాక్షి ఉరఫ్ రాధ చాలా అందంగా ఉంటుంది. 'నాలా మీ రాధ' వుంటుందని ఆమె అన్నప్పుడు నా లాంటి అదృష్టవంతుడీ భూమ్మీద ఉండడని సంబరపడ్డం, ఆ సంబరాన్ని పైకి కనిపించనీయకూడదని, మీనాక్షిని ఏడ్పించాలనీ అలా అన్నాను)

"ఏం నేను బాగాలేనా?" స్త్రీ సహజమైన ఉడుకుమోత్తనంతో అంది.

'అబ్బే బాగాలేవని అన్నానా ?' తప్పించుకోవాలని మెల్లగా అన్నాను.

"పోనీ మీ అబ్బాయిల డ్రీమ్‌గరల్ హేమామాలినీ లాగుండాలా"

"అబ్బే మీరు హేమామాలినీకంటే బాగుంటారు కాస్త ఏడిపిద్దామని అలా అన్నానంతే" అని అన్నాను.

"నిజంగా అంటున్నారా?" ముఖంలో వేయి కిలోవాట్లు విద్యుత్ వెలిగినట్లయింది.

"ఏం నా మాట మీద నమ్మకంలేదా?"

"నిజంగా అంత అందంగా ఉన్నానా ?" మగాడు ఆడదాన్ని అందంగావున్నావని అంటే చాలు. ఇక కనీసం వందసార్లన్నా తన అందాన్ని గూర్చి చెప్పించుకొని స్త్రీ తృప్తి పడుతుందని మా మిత్రుడు, స్త్రీ మనోశాస్త్రవేత్త, శ్రీధర్ అన్నది ఈ క్షణంలో నిజమనిపించింది నాకు.

"అవును. నువ్వు చాలా అందంగా వున్నావు"

'చాలా సంతోషం...ఇంకో విషయం'

(స్త్రీ సంతోషించిందంటే మనం మాటర్ రాబట్టుకొన్నామన్నమాటే మరి)

"ఏమిటది" అన్నాన్నేను ఆత్రంగా.

"రాధ ఈ రోజు నెల్లూరు నుంచి రాపూరుకు వచ్చేస్తుంది" గాలికి కదలాడుతున్న ముంగురుల్ని సవరించుకొంటూ అంది మీనాక్షి ఉరఫ్ రాధ.

'నిజంగానా?' ఆశగా అడిగాను.

'అబ్బబ్బ మళ్ళీ అదేమాట! ఇంటర్ ఎగ్జామ్స్ రాసేసింది. మరి అక్కడేం పని? అందుకని చక్కా వచ్చేస్తుంది.'

'అని మీతో చెప్పిందా?'

"ఆ. అవును" అంది దరహాసిస్తూ.

"చాలా థాంక్సు ఐ మీన్ కృతజ్ఞతలు."

"ఎందుకు?"

"ఇన్‌ఫర్ మేషన్ ఇచ్చినందుకు"

'నో మెన్షన్'


'అరె, మాటల్లో రాపూరు వచ్చేసిందే'

'మీ ఇల్లెక్కడ' అంది.

"కొత్తపేటలో" అన్నాను సూట్‌కేసుతో దిగుతూ.

"టాటా! వెళ్ళొస్తాను. మళ్ళీ కలుసుకొందాం" అంది మీనాక్షి.

"బతికించావ్ తల్లీ! నీకు రాధ అని



పేరెవరు పెట్టారోగాని జెలగ. వసపిట్ట, ఆదిగాగల పేర్లలో ఏదో ఒకటి పెట్టాల్సింది అని నాలో నేననుకొని "అలాగే, అలాగే తప్పక, కలుసుకొందాం" అన్నాను బలవంతంగా నవ్వును పెదవుల పైకి తెచ్చుకొంటూ

* * *

"ఏమిటయ్యా ఇదేనా రావడం" అంది అత్తయ్య ఎదురువస్తూ.

"అవునత్తయ్యా" చిరునవ్వుతో జవాబిచ్చాను.

'ఒరేయ్ గోపీ! బావొచ్చాడు' ఇంట్లోవున్న గోపీని పిలిచింది అత్తయ్య.

గోపీ పరిగెత్తుకొంటూ వచ్చి; 'బావా ఇప్పుడేనా రావడం ఉత్తరం ముక్కకూడా వ్రాయకుండా అగస్మాత్తుగా ఊడిపడ్డావన్న మాట' అన్నాడు నవ్వుతూ.

"బలేవాడివే ఉత్తరం ముక్కరాస్తే మీకందరికి తెలిసిపోదూ ?" అన్నాన్నేను.

అత్తయ్య, గోపీ, గట్టిగా నవ్వారు.

'అది సరేగాని అమ్మ వసానన్నది రాలేదేం!' అంది నవ్వాపుకుంటూ అత్తయ్య.

'అమ్మసంగతి మీకు తెలుసుగా, పిల్లలూ, ఇల్లూ అమెనెక్కడికీ కదలనియ్యవు. క్షణం తీరదాయె. ఈమారు వస్తానంది.' షర్టు హేంగర్‌కి తగిలిస్తూ అన్నాను.

"అందరూ బావున్నారా బావా!" అన్నాడు గోపీ.

"అందరూ బావున్నారు సుగుణ కూడా"

"పో బావా!" అంటూ వీధిలోకి వెళ్ళిపోయాడు గోపి.

"ఇదేమిటత్తయ్యా ఆడపిల్లలా" నవ్వుతూ అన్నాన్నేను

"కాబోయే పెళ్ళాం కదూమరి" అద్సరే మాటలు తర్వాత. ముందు స్నానంచెయ్యి బోంచేద్దువుగాని" అంది అత్తయ్య.

"మావయ్యేడి ?" అన్నాన్నేను.

"అదుగో వచ్చేస్తున్నారు చూడు.నూరేళ్ళాయుష్షు" అంది అత్తయ్య.

'ఏరా విధూ! ఇప్పుడేనా రావడం ?' అందరూ కులాసా ??" అన్నాడు మామయ్య.

'ఆఁ కులాసే ఉన్నాను'

"అవునూ రాధవచ్చిందటకదే! ఏదీ ?" అన్నాడు మామయ్య అత్తయ్యవైపు చూస్తూ.

"అవును ఏదీ ? అంది నామనసు"

దాని బావ వచ్చాడు కదా. అందుకని గదిలోనుంచి రానంటోంది. అదికూడా ఇప్పుడే హడావుడిగా వచ్చింది.

'ఏరే నువు స్నానం చెయ్యి బాబూ' అన్నాడు మామయ్య, నేను పెరట్లోకి వెళ్ళిపోయాను.

* * *

"మరి పెళ్ళెప్పుడు పెట్టించమంటావ్" అంది వడ్డిస్తూ అత్తయ్య

"ఆ విషయం నువ్వడిగితే చెబుతాడు పే? రాధ అడగాలి గాని" అన్నాడు మామయ్య కళ్ళెగరేస్తూ

"దానికి వీణ్ణి చూసే నే సిగ్గాయె మరి' అంది అత్తయ్య మామిడి ముక్కలు పెడుతూ

"రేపో, ఎల్లుండో పెళ్ళాం కాబోతూ ఇంకా సిగ్గేనా అమ్మాయ్ రాదా . ఇలారా" పిలిచాడు మామయ్య

నా ఒళ్ళంతా కళ్ళైపోయాయి.

రాధ సింపుల్‌గా తయారై గడపదగ్గిర కొచ్చి నిలబడింది.

క్షణంసేపు ఆశ్చర్యపోయాను నేను.

"నువ్వా?!" అన్నాను ఆశ్చర్యం నుండి తేరుకొంటూ.

"అవున్నేనె" తల దించుకొని నవ్వుతూ అంది రాధ

"అయితే రాధని ముందే చూశావన్న మాట" అంది నావైపు చూస్తూ అత్తయ్య

"చూడడమేమిటి కలిసి ప్రయాణం చేస్తేను" అన్నాన్నేను.

"ఏమిటసలు విషయం?" అన్నాడు రాధతో మామయ్య.

రాధ మధ్య మధ్యలో నవ్వుతూ అంతా వివరంగా చెప్పింది.

ఇంట్లో నవ్వులు వెల్లివిరిశాయి.

భోజనం ముగిసి పెరట్లో మంచంమీద కూర్చుని రాధ ఆల్బమ్ చూస్తున్నాను.

"నేను హేమామాలినీ కంటే బాగున్నానా బావా?" అంది రాధ వెనగ్గా వచ్చి.

గులాబీ రంగు మాచ్‌లో గులాబీలా మెరుస్తున్న రాధను తనివితీరా చూసి "మొత్తానికి అల్లరి పిల్లవే" అన్నాను.

"అల్లరి బావకి అల్లరి పిల్లయితేనే అందం." అంది రాధ తియ్యగా నవ్వుతూ.

ఆకాశంలో తటిల్లత మెరిసింది.

నా కౌగిట్లో రాధ నిలిచింది.

జామచెట్టుమీది చిలుకల జంట మమ్మల్ని ఈర్ష్యగా చూస్తూ ఏదో చెప్పుకుంటున్నాయి.

నమ్మూ నమ్మకపో !

★ 1974 75 లో దేశంలో ఆహార ధాన్యం ఉత్పత్తి 101 మిలియన్ల టన్నులు మాత్రమే కాగా, 1975 -76లో 114 116మి. టన్నుల ధాన్యాలు ఉత్పత్తి అయ్యాయి.

★ ప్రస్తుతం వున్న అంచనాల ప్రకారం 11 మిలియన్ల టన్నుల బఫర్ నిల్వలు ఏర్పాటు చేయవచ్చును.

★ పారిశామిక రంగంలో కూడా 1974 - 75 లో 2 5 శాతం మాత్రమే వున్న అభివృద్ధి రేటు 1975 76 లో 4 5 శాతానికి పెరిగింది.

★ 1974-75 లో నేలబొగ్గు ఉత్పత్తి 88 మిలియన్ల టన్నులు మాత్రమే కాగా, 1975 76 లో అది 98 మిలియన్ల టన్నులకు పెరిగింది

★ సిమెంటు ఉత్పత్తి కూడా 14 5 మిలియన్ టన్నుల నుంచి 17 మిలియన్ టన్నులకు పెరిగింది.

★ తయారైన ఉక్కు 5 5 మిలియన్ టన్నుల నుంచి 6 మిలియన్ల టన్నులకు పెరిగింది.

★ నత్రజని, ఫాస్ఫేటు ఎరువుల ఉత్పత్తి 1 5 మిలియన్ల టన్నుల నుంచి 1 8 మిలియన్ టన్నులకు పెరిగింది

'బావా ఎవరన్నా చూస్తారు' అంది రాధ బిడియపడుతూ.

"చూడనియ్! కాబోయే భార్యాభర్తలే కదా పోనీ పాపం, అనుకుంటూరు" అన్నాను.

"అమ్మో! వాళ్ళు చూస్తున్నారు" అంది రాధ.

'ఎవరు?' అన్నాన్నేను అట్టూ ఇటూ చూస్తూ.

'చిలుకలు' అంది నా కౌగిట్లోంచి తప్పించుకొని జామచెట్టును చూపిస్తూ.

'యూసిల్లీ' అన్నాన్నేను.

వె...వ్వె...వ్వె . వెక్కిరిస్తూ ఇంట్లోకి పారిపోయింది సిగ్గుతో రాధ.

చిలుకలవైపు ఈర్ష్యగా చూస్తూ మంచం మీద కూలబడిపోయాను నేను.

చావుకన్నా బ్రతుకేనయం

ఇంగ్లండులో బ్రతకలేక చావడంకన్నా, చావలేక బ్రతకడమే సులభమట. వల్లకాటి రుసుము ఇంగ్లండులో మనిషి ఒక్కింటికి 150 పౌనులట. ఇంగ్లండు పొరుగువాళ్లలో 120 పౌనులట. చచ్చినవారి సంబంధీకులు యీ వల్లకాటి సుంకం ఇవ్వలేక సతమతమవుతున్నారనీ, అయినా ఆ స్థలంలో అప్పులుగానీ, తరువాతిచ్చే బేరాలుగానీ, వాయిదా పద్ధతులుగానీ లేవని "వల్లకాడు యాజమాన్యా"నికి చెందిన (అనొచ్చా) జనరల్ సెక్రటరీ డొనాల్డ్ కొట్స్‌గారన్నారట.

బద్ధకిష్టులకు భలేవార్త!

బద్ధకిష్టులకు, అకోవకు చెందిన వారికి డచ్ దేశంలోని వో కంపెనీ వో రకం చొక్కాలను కని పెట్టిందట. ఇవి హిప్పిలవాడకానికి ఎక్కువ వుపయోగమట. ఆ బట్టలనుంచి వో రకమైన సువాసనలు వస్తూంటాయట. ఆ వాసనలు తగ్గితే మళ్లీ ఆవాసన వాటికి అబ్బించచ్చునట. అసలీ బట్టలను వుతకాల్సినవసరమే లేదట. వో జద్దారికినా బావుణ్ణుమనకు.

పాత చెప్పుల ప్రదర్శన!

పెన్సిల్‌వేనియాలో ప్రపంచంలోని గొప్ప గొప్ప వారు వుపయోగించిన పాత చెప్పుల ప్రదర్శన ఏర్పాటు చేశారట. దానికి ఆ ప్రదర్శన కార్య నిర్వాహకులు ప్రపంచంలోని గొప్పగొప్ప వారందరికీ తమ తమ పాతచెప్పులు పంపమనిరాశారట. దానికి

పాశ్చాత్య డైరీ

బ్రిటిష్ మాజీ ప్రధాని విల్సన్ తన పాత చెప్పుల జత యిల్లు మారినప్పుడు పాతింట్లో వదిలేశానని రాశారట. లిబరల్ పార్టీ ప్రతినిధి తనవద్ద వున్నది ఒకే ఒక్క చెప్పుల జతని అది పాతదైనా తానింకా వాడుతూనే వున్నాననీ తెలియజేశారట. కన్సర్వేటివ్ పార్టీ ప్రతినిధి తన చెప్పులింకా పాతవవలేదని, దానంతటది చిరిగి పోయేవరకు దాన్ని తాను విడనాడననీ అన్నారట. బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ తన పాత చెప్పులను ప్రదర్శన కివ్వ వీల్లేదని ప్రకటించారట. ఇంకెవ్వరి చెప్పులు పెట్టుంటారు! తిరిగి తిరిగీ అరిగి పోయిన తమ చెప్పులనా!

నిరుద్యోగుల డబ్బుతో ఉద్యోగులకి జీవితాంతం జీతాలు!

ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి అవటాని ఆ మధ్య రిజర్వు బ్యాంకు చేసిన ప్రకటనలో ఖాళీ వున్న 130 పోస్టులకు మొత్తం నలభై వేల మంది అప్లికేషనులు పెట్టారట. దేశం నలు మూలలనుంచి అంతే గాక రిజర్వు బ్యాంకు ప్రకటించిన విధంగా ఒక్కొక్కరూ ఎనభై రూపాయలు కూడా పంపారట. దీనివల్ల ముప్ఫయిరెండు లక్షల రూపాయలు వచ్చిపడ్డదట. వున్న 130 ఖాళీలలో 89 ఖాళీలు షెడ్యూల్డు కులాలవారికి మినహాయించగా మిగిలిన 41 ఖాళీలలో వేసుకునే వుద్యోగస్తులకు జీతాలు, అలవెన్సులేగాక, పెన్షను యివ్వడానికి కూడా యీ వసూలైన 32 లక్షలు రూపాయలు చాలని, వారి మీద ఆ బ్యాంకు నయా(!). పైసాకూడా తన డబ్బు ఖర్చుపెట్టపని లేదని వో ఢిల్లీ పత్రిక రాసిందట.



ఎలా పడితే వొంటికి మంచిది!

యుద్ధంలో పాల్గొనే వీరులు మరుకంవచ్చి పడిపోయేటప్పుడు ఎలా పడిపోవాలి అనే విషయం మీద కెనడా ప్రభుత్వం అక్కడి సైనికులకు శిక్షణ నిస్తోందట. స్పృహ తప్పిన వారు తమ శరీరాన్ని నలభై అయిదు డిగ్రీలు ఎడమ వైపుకు తిప్పి ముందు క్రింద కూర్చుని, ఆపైన ఎడమ వైపుకి దొర్లి కింద పడాలని అన్నదట. అలా పడితేనే ఒంటికి, ఒంటికట్టుకున్న ఆయుధాలకూ మంచిదని అన్నారట. ఇంకా సమయం లభిరానికొచ్చి మూర్ఛ పోవాలన్లేదు!

మరీ చిన్నవైపోతున్న చిన్నకార్లు

కార్లు రానురానూ బుల్లివైపోయింకా ఇంకా బుచ్చి బుచ్చివైపోతున్నాయని, తత్ఫలితంగాకారు తోలే మనిషి చటుక్కున బ్రేకేసి, ఆ బ్రేకు వూపుకు ఎగిరి ముందున్న విండ్ షీల్డుకో, లేకటాపుకో కొట్టుకుని, తల పగిలి చనిపోవడం ఎక్కువగా జరుగుతోందని, దీన్నినారించడానిగ్గానూ కారు డ్రైవుచేసేవారు సీటు బెల్టులు కట్టుకుని, తలకు హెల్మెట్ (శిరస్త్రాణం అంటారా!) పెట్టుకోవాలని సిడ్నీ న్యూసౌత్ వెల్స్ రహదారి ప్రమాద నివారణ పరిశోధనా కేంద్రం నివేదించిందట.

బ్రిడ్జిమీద నుంచి క్రిందపడ్డ లారీ

మద్రాసుకు సమీపంలోని చంబరబాకం బ్రిడ్జి మీద వెళ్తున్న లారీ తనకన్నా ముందువెళ్తున్నవో ఎడ్లబండిని చూసి, ఎడ్లబండి వెనుక తానెళ్లడ మేమిటనుకుని, రయ్యిన ఆ బండిని దాటబోయి అంతపని చైలేక, బ్రిడ్జిపిట్టగోడను ఢీకొని, అది విరిగిపోడంతో, జారి, ఇరవై అడుగుల ఎత్తు నుంచి క్రింద పడిందట. ఫలితంగా క్లీనరు చనిపోయాట్టంతే!!

సినీక్రిటిక్ సమగ్రసినీ మాసపత్రిక

ఎడిటర్: అట్లూరి శరత్‌బాబు

'సినిమారంగం" సైజులో 64 పేజీలతో రెండువైపుల త్రివర్ణముఖ చిత్రాలతో నవంబర్ నెల ప్రారంభ సంచిక దీపావళికే విడుదల. నిర్మాణాత్మమైన విమర్శలు, "హాట్ పెరేడ్, ఫిలింఫ్లాష్, ఫటాఫట్" శీర్షికలు, సినీ-క్రిటిక్ ప్రత్యేకతను చాటిచెప్పగలవు. ఇవిగాక "సితార ఆత్మకథ" సీరియల్, పాఠకులకోసం రు.100/- బహుమతిగల సినీపజిల్ మరెన్నో ఆకర్షణలు....

విడిప్రతి వెల రు.1/-

కావల్సిన కాపీలకు కాపీ 1కి రెండురూపాయిలు డిపాజిట్ పంపి, వెంటనే ఏజన్సీ ఖాయపర్చుకోండి

V.S.Prakash

సినీక్రిటిక్ _ విజయవాడ-520004

మూడేళ్ళలో ఆహార స్వయం సమృద్ధి – ఎగుమతి

ఇంకొక్క మూడేళ్ళలో భారతదేశం తాను పండించిన బియ్యాన్ని (వాడగరిగినన్ని వాడుకోగ మిగిలిన వాటినా) విదేశాలకు నిస్సందేహంగా ఎగుమతి చేయగలదట. ఆంధ్రప్రదేశ్‌వంటి రాష్ట్రాలలో ప్రతీయేడూ రెండు మూడు లక్షల టన్నులు అధికోత్పత్తి వుతోందనీ, బాగా ధాన్యం పండించే ఆంధ్రప్రదేశ్, పంజాబు హరియాన రాష్ట్రాలు పండించే అదికపంటవల్ల రాబోయే మూడేళ్ళలో ఇరవై లక్షల టన్నులు బియ్యం నిలవతేలుతుందని కేంద్ర మంత్రి షిండేగారన్నారట. వైష్ణవ మాయయో .. రెండూ కాదు

బూజుపట్టిన గదిలో బంగారు నగలు

మధురలో వో ఇంటిమీద కస్టమ్స్ శాఖ వారు కన్నేసి ఆ ఇల్లంతా సోదాచేస్తే ఏమీదొరక లేదట. ఇదేమిటని మరింత చూస్తే వో గదికి తాళం వేసుందట. తీసిచూస్తే ఆగదిలో చెత్తా చెదారం, ఏవేవో పాతగిన్నెలూ వుండి, గదంతా బూజుపట్టి భయంకరంగా వుందట. అయినా పొన్నే అని ఆ గదిని సోదచేస్తే వో ప్యరేజిలో లక్షా ఎనభైవేలు విలువచేసే బంగారు నగలు దొరికాయట.

పాకలో దూరిన లారీ !

అత్నూరునుంచి ఆదిలాబాదుకు వెళ్తున్న లారీ ఒకటి గతితప్పిసర్రున రోడ్డుదిగి, పనుగ దానిలా పక్క పాకలోకి దూరిందట. తత్ఫలితంగా రోపల నిద్రపోతున్న 40 ఏళ్ళాయన, ఆయన ముగ్గురు పిల్లలూ పచ్చడై పోయారట.

దంత వైద్యుని ఉద్దేశ్యంలో

నియమానుసారం, పళ్లను బ్రష్ చేసుకొంటే, చిగుళ్లను మాలిష్ చేసుకొంటే చిగుళ్ల బాధనూ దంతక్షయాన్ని అరికట్టుతుంది.

ఫోర్‌హెన్స్‌ను నియమంగా వాడేవారు అయాచితంగా రాస్తున్నారు,

"..పళ్ళ బాధలు పడుచున్న నా భార్య ఫోర్‌హెన్స్‌ను ఉపయోగించింది. దాని గుణం ఎంత ప్రయోజనకారి అంటే చిగుళ్ళ బాధలు పడుతున్న ఇతరులు, ఆమె సలహా వలన దానిని వాడి నిజమైన నివారిణి అని నమ్మారు. ఇంగ్లండుకు వెళ్ళిన నా తమ్ముడు కూడా, భారతదేశంనుంచి 6 ఫోర్‌హెన్స్ ట్యూబులు పంపమని ఆత్రంగా రాసాడు".

సంతకం—టి జి.ఎమ్. డి'సూజా
బొంబాయి

".. రాజమండ్రి నివాసియగు ఒక దంత వైద్యుడు...పళ్ళకు, చిగుళ్ళకు ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును ఉపయోగించమని నాకు సలహా ఇచ్చాడు. తక్షణం ఆయన సలహాను అనుసరించాను. కొలది దినాలలో నా ఊపిరి దుర్వాసనపోయి, చిగుళ్ళు యథా స్థితిలో వచ్చాయి. నా కుటుంబంలో అందరం (మేము 9 మందిమి!) ఫోర్‌హెన్స్‌నే ఉపయోగించుచున్నాము మరియు ఈ అలవాటును, నమ్మకమును తరతరాలుగా నిలబడియుండునని నా నమ్మకము".

సంతకం—పి. జె. లాజర్
చీరాల, (ఆంధ్రప్రదేశ్)

(జెఫ్రీ మేనర్స్ అండ్ కం. లిమిటెడ్ వారి ఏ ఆఫీసులోనైనా వీటి ఫోటోస్టేట్ కాపీలు చూడవచ్చును).

వయస్కులైన 99% మంది భారతీయులలో చిగుళ్ళ జబ్బు కనబడింది.

కలకత్తాలో 4000 మంది వయస్కులపై జరిపిన రెండు వేర్వేరు దంత పరిశీలనల మూలంగా, 24-30 సంవత్సరముల మధ్య వయసు గల వారిలో 99 6 నుంచి 100% వరకు చిగుళ్ళ బాధలు ఉన్నట్టు తెలిసింది.

పళ్ళ సక్రమ సంరక్షణ కోసం ప్రతిరోజూ రాత్రి ఉదయం మీ పళ్ళను బ్రష్ చేసుకొనేటందుకు, మీ చిగుళ్ళను మాలిష్ చేసుకొనేటందుకూ ఫోర్‌హెన్స్ ఉపయోగించండి.

ఉచితం! పళ్ళు, చిగుళ్ళ సంరక్షణకు సంబంధించిన రంగుల వివరణాత్మక పుస్తకం. దయచేసి తపాలా ఖర్చు కోసం 25 పైసల తపాలా బిళ్ళతో ఈ చిరునామాకు రాయండి ఫోర్‌హెన్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్ T 91 పోస్టు బ్యాగ్ నెం. 11463, బొంబాయి 400 020 ఏ భాషలో కావాలో పేర్కొనండి.



ఫోర్‌హెన్స్

దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

161F 183 TEL

Learn ADMISSION OPEN


RADIO

AT HOME (ENGLISH, KANNADA & TAMIL MEDIUM)

Short term Course in Radio Engg. Duration 8 months
Transistor Course duration 3 months
American Method of Postal Tuition

Every one has to assemble a radio and IREE supplies Radio Kit, Transistor Kit. Text books, Tools, Printed notes etc., with clear instruction charts. For further details, prospectus, application forms write to Principal, IREE, Southend Road, Bangalore-4 with Re. 1/- M. O. or postal stamps.

Principal K. L. V. Iyer.



మీ కుటుంబ ఆరోగ్యరక్షణి

"ఐదు వైద్యవిధానాలు" అనే తెలుగు పుస్తకంలో 500 రకాల రోగాలకు రోగలక్షణాలు, వాటినివారణకు, ఇంగ్లీషు, ఆయుర్వేద, ప్రకృతి, మూలిక, హోమియో అను 5 విధానాల మందులు, అర్హత అనుభవంగల డాక్టర్లు వివరించారు. మందులు అందుబాటులోలేనపుడు, యింట్లోవారికే అల్లం జీలకర్ర, వెల్లుల్లి, మిరియాలు, యింగువ వంటి వాటితో రోగాలు నయం చేసుకొనే పద్ధతులు కూడా వివరించారు. గృహస్థులకు, నిరుద్యోగులకు ఉపయోగం. ఇది మీ వద్ద ఉంటే ఏరోగానికి కంగారు పడకుండా మీ ఇంట్లో 5 పెద్దడాక్టర్లు ఉన్నట్లుగా రక్షణ నిస్తుంది. దీని ఉపయోగం అందరికీ తెలియటానికిగాను, యీపుస్తకంధర పోస్టేజితో రూ. 20 అయినా, వెంటనే వ్రాసి తెప్పించుకొనే వారికి తగ్గింపు ధరలో రూ. 15 లకే పంపబడుతుంది. ఈ తగ్గింపు ప్రస్తుత ప్రతులుమాత్రం ఉన్నంత వరకే. మీ పుస్తకం కొరకు దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు-2, A.P. కి వ్రాయండి.



మెత్త మెత్తని తియ్య తియ్యని హల్వాలు

మెత్తగా, తీయగా, అందంగా ఉండే హల్వాలు అందరికీ ఇష్టమే!

క్యారట్ హల్వా!

క్యారట్ దుంపలు ఒక కిలో, పంచదార ముప్పావుకిలో. పాలు కిలో, నెయ్యి పావుకిలో, జీడిపప్పు 100గ్రా, కుంకుమపువ్వు కొంచెం, ఏలకులపొడి 1 టీస్పూను తీసికోవాలి.

ముందుగా దుంపలు చెక్కుతీసి, సన్నగా ముక్కలు తరిగి, పాలతో మెత్తగా ఉడకనివ్వాలి. ముందుగానే పాలల్లో నానబెట్టిన జీడిపప్పు, ఈ పాలతో ఉడకిన క్యారట్ దుంపలు రెండూ మెత్తగా రుబ్బుకోవాలి. బాణలిలో ఈ రుబ్బిన పిండివేసి, పంచదార, నెయ్యి కలిపి సన్నని సెగపైన అడుగంటకుండా కలుపుతూ వుండాలి. ముద్దగా తయారయి గిన్నెకు అంటుకోకుండా వున్నపుడు, కుంకుమపువ్వు, ఏలకులపొడి వేసి కలిపి దించేయాలి.

బీట్‌రూట్ హల్వా!

క్యారట్ హల్వా మాదిరిగానే ఈ బీట్‌రూట్ హల్వా కూడా తయారుచేయాలి. బీట్‌రూట్ దుంపలు చెక్కుతీసి సన్నగా ముక్కలు కోసి పాలతో మెత్తగా వుడకబెట్టి రుబ్బుకోవాలి. తర్వాత బాణలిలో ఈ పిండి, పంచదార, నెయ్యి వేసి కలిపి సన్నని సెగమీద అడుగంటకుండా కలుపుతూ వుండాలి. ముద్దగా తయారైనాక, జీడిపప్పుల్ని సన్నగా తరిగి నేతిలో వేయించి, హల్వాలో కలిపితే బాగుంటుంది.


ఆనపకాయ హల్వా!

ఆనపకాయను చెక్కుతీసి, చక్కలుగాకోసి, గింజలన్నీ తీసివేసి కోరుకోవాలి. ఈ కోరును సన్నని సెగమీద ఇగరనిచ్చి రోట్లోవేసి మెత్తగా రుబ్బుకోవాలి. కమ్మని నెయ్యిలో ఈ కోరంతా వేయించాలి. చిక్కని అరలీటరు పాలు బాగా మరగనిచ్చి అంటే పలచని కోవాలా చేసి వేయించిన ఆ పకోరును వేసి కలపాలి. ఈలోపుగా మరో పొయ్యి మీద పంచదార ముదురుపాకం తయారు చేసికొని, ఆనపకోరును వేసి బాగా కలుపుతూండాలి


రుచికరమైన, పుష్టికరమైన
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు
B R I T A N N I A
BRITANNIA
Glaxo
BISCUITS
పెరిగే పాపాయిలకు
రుచివంతమైన తోడు
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు మరీ అంత ప్రత్యేకమైన రుచి గలిగి ఉండటానికి ఏమిటి కారణం? వాటిలో గల సమృద్ధినిచ్చే, సంపూర్ణమైన పుష్టినిచ్చే లక్షణాలే. పిల్లలకు యివి యిష్టం, పెరుగుతారు ఎంతో బాగా వాటితో. బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు ఎదిగే మీ పిల్లలకు ఎంతో మంచివి.
బ్రిటానియా
బిస్కట్లు అత్యుత్తమమైనవి
లింటాస్-BBC.GLX-6-140 TL

తాజా వార్తలకు ఆంధ్రప్రభ దినపత్రిక చదవండి !

ధర తక్కువలో తక్కువ! ప్రజలందరికీ ఎంతో మక్కువ!
అందమైన నాణ్యమైన, మన్నికగల బనియన్లు
IS 4964
ఛాంపియన్ బనియన్స్!



మీ సౌఖ్యమే మీ ఆనందమే
మా లక్ష్యం! మా ధ్యేయం!

CHAMPION
(Regd)

ఉత్పత్తిదారులు : ఛాంపియన్ నిట్టింగ్ కంపెనీ
తిరుపూర్ - 638602 (తమిళనాడు)
ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు : ప్రభాకర టెక్స్ టైల్స్
వస్త్రలత 133 విజయవాడ-520001.
నటకల వేణుగోపాల్, చిత్తూరు (చిత్తూరు జిల్లాకు మాత్రమే)
ARUNA



అశేష ఆంధ్ర ప్రజానీకాన్ని
ఆకర్షిస్తూ, అపురూపమైన
అందచందాలతొ
అనన్య ప్రచారాన్ని సాధిస్తూ-
అందరి మనసుల్ని దోచుకుంటు
అందమైన ఆఫ్‌సెట్ ముద్రణాలతొ
తొరాపథంలోకి
దూసుకుపోతోంది!
వెండితెర అందించే జిలుగులు
అశేష ఆంధ్రుల ముంగిట్లో వెలుగులు

వెండితెర
హైదరాబాద్-20

వారం వారం వస్తుంది
ఎన్నో వింతలు తెస్తుంది

.... తియ్యని హల్వాలు

హల్వా ముద్దగా తయారైనాక, నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు, ఏలకులపొడి వేసి బాగా నలువక్కలా కలిపి దించుకోవాలి

బ్రెడ్ హల్వా :

పంచదార అరకిలో, జీడిపప్పు 50 గ్రా. పాలకోవా అర్ధశేరు, పావులీటరులో సగం పాలు, నెయ్యి పావుకిలో, బ్రెడ్ చిన్న ప్యాకెట్, కుంకుమ పువ్వు కావాలి.

బ్రెడ్‌ను చిన్న చిన్న ముక్కలుగా కోసి నేతిలో వేయించి, కాసిని పాలు వాటిమీద జల్లి నానబెట్టాలి. జీడిపప్పు కొంత మెత్తగా రుబ్బి, పంచదార పాకంలో కోవాను, పాలతో నానిన బ్రెడ్ ముక్కలు, జీడిపప్పు ముద్ద, నేయి, కుంకుమ పువ్వు వేసి బాగా కలపాలి. హల్వా ముద్దగా తయారైనాక, వేయించిన జీడిపప్పు, బాదంపప్పు జల్లితే బాగుంటుంది.

బూడిద గుమ్మడికాయ హల్వా :

బూడిద గుమ్మడికాయలు లేతవి రెండు, పంచదార అరకిలో, పాలు ఒకటిన్నర లీటర్లు, జీడిపప్పు 50 గ్రా., కిస్మిస్ 50 గ్రా., పచ్చ కర్పూరం కొంచెం, నెయ్యి పావుకిలో, బాదంపప్పు 50 గ్రాములు తీసుకొంటే ఈ హల్వా చాలా రుచిగా తయారౌతుంది.


ముందుగా గుమ్మడికాయల్ని చెక్కలుగా కోసి కోరుకోవాలి. ఈ కోరును చేతో గట్టిగా పిండి నీరంతా ఓడ్చి ఉడకబెట్టాలి. తర్వాత దానిని గుడ్డలోవేసి గట్టిగా పిండేయాలి. ఈసారి అర్ధశేరు పాలుపోసి ఇగిరి పోయేటంతవరకు ఉడకబెట్టాలి.

ఈలోపుగా శేరుపాలతో కోవా చేసి ఈకోరులో కలపాలి. బాగా కలిసే వరకూ త్రిప్పుతూ పంచదార వేసి కలపాలి. ఇపుడు హల్వా చక్కగా వుడికి పొడిగా తయారవుతుంది. నెయ్యి పోసి కలిపి వేయించిన జీడిపప్పు, కిస్మిస్; పచ్చ కర్పూరం వేసి బాగా కలియతిప్పి దించుకోవాలి. ఈ హల్వాను ముక్కలుగా కోసుకుంటే బాగుంటుంది.

— ముద్దా సరస్వతి

యువతరం

"నేను ఏ బుకింగ్ ఆఫీసు వద్దయినా క్యూలోనే నిలబడతాను, పలుకుబడిని వుపయోగించను" అంటున్న బి. రేణుకా



రాధ్యకు హరిశ్చంద్రుడంటే మంచి అభిప్రాయం లేదు! సంగీతానికి, సాహిత్యానికి ప్రాధాన్యం వున్న సినిమాలుచూస్తాడు. కొత్త సినిమాలకన్న పాతవే ఎక్కువగా చూస్తాడట. ఇతడు గుడివాడ ఏ. ఎన్. ఆర్. కాలేజీలో బి. కాం చదువుకుంటున్నాడు. లైబ్రరీలకు వెళ్తాడు "జనరల్ నాలెడ్జి," సినిమాలకి సంబంధించిన పుస్తకాలు మాత్రం చదువుతాడు. మన "జాతీయ క్రీడ" హాకీ అని తెలుసు గాని దాని గురించి వివరాలేం తెలియవుట. పొగ త్రాగటం, అమ్మాయిల్ని ఏడిపించటం లాంటి అలవాట్లు లేని ఈ యువకుడి ఆశయం ఎం.కాం. చదివి లెక్చరరు అవ్వాలన్నదే. [కొంపదీసి అప్పుడు కాని అమ్మాయిల్ని ఏడిపించడు కదా !] –సు.

అవీ ఇవీ అన్నీ

ఏది స్వార్థం ?... ఏది త్యాగం ?

కథా సంకలనం. ఇందులో శ్రీ జి.ఎస్. కె. సాయిబాబా, శ్రీమతి జి. వి. ఎస్. లక్ష్మి, శ్రీమతి జయంతి లక్ష్మి, శ్రీ ఎ. ఎల్. ఎన్. ధరణి, శ్రీ పూసర్ల సీతారామకుమార్, శ్రీ అరకట్ల సింహాచలం, శ్రీ కేదారిసెట్టి సూర్యనారాయణ (బాబు), శ్రీ పి. నానాజీరావులు రాసిన 8 కథలు ఉన్నాయి. 74 పేజీల ఈ పుస్తకం వెల : నాలుగు రూపాయలు, ప్రచురణ : శ్రీ పద్మాలయ పబ్లికేషన్, చిన్నవీధి, అనకాపల్లి.

యువత

సాహితీ పోటీల ప్రత్యేక సంకలనం సంపాదకులు శ్రీవీరశ్రీ పోతురాజు, 82 పేజీల ఈ పుస్తకం వెల రెండు రూపాయలు వివరాలకు, ప్రతులకు ప్రధాన కార్యదర్శి, సాంస్కృతి సమాఖ్య, విజయవాడ.

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు, ____________
విలాసము: ____________
____________ PIN ____________



కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్ — బెంగుళూరు

కీళ్ళ నొప్పి?



బాధ నివారణ కోసం
అయొడెక్స్
రుద్దటం అవసరం

ఇతర ఆయింట్‌మెంట్స్ మీకు బాధనుంచి ఉపశాంతిని ఇయ్యవచ్చు. అయొడెక్స్ ఉపశాంతిని ఇస్తూ, బాధను నివారిస్తుంది. దీనిలో అయొడిన్ ఉంది గనక.

కండరాల నొప్పులకూ, కీళ్ళ నొప్పులకూ ఒకే ఒక ఆయింట్‌మెంట్-అయొడెక్స్.





అయొడెక్స్-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.
లింటాస్-IODEX.4-75 TL

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడివద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-డి గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17.

మీకు సంతానం లేదా?



ఆపరేషన్, యితర వైద్య చికిత్సలచె నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులంయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు :

శ్రీ నాగార్జున మూలిక కుటీరం

రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి – 2.

* అవీ - ఇవీ - అన్నీ *

నటనా శిల్పం
రంగస్థలం – చలనచిత్రం

తెలుగులో స్టేజి నటన–సినిమా నటన వీటిని కూలంకషంగా చర్చించిన మొదటి పుస్తకం ఇది అనుకోవచ్చును రచయిత ఎస్. వెంకటేశ్వర రావు యీ 272 పుటల గ్రంథంలో రంగభూమి, సినిమా థియేటర్ మొదలు నటనా విషయం సాంకేతికులు, దర్శకులు మున్నగు ఎన్నో అంశాలను చర్చించారు.

చివర పారిభాషిక పదకోశం కూడా చేర్చారు. సినిమా రంగంలో యీ రచయితకుగల అనుభవం పలుకుబడి పరిచయం చాలా ఎక్కువేనని యీ పుస్తకానికి సినీ ప్రముఖు లెందరో రాసిన సర్టిఫికేట్లు ప్రశంసలు అభినందనలు తెలుపుతున్నాయి. పదిహేను రూపాయలు వెలగల యీ గ్రంథం సినిమా నాటక రంగాలలోని వారికి ఉపయుక్తమైనది కాగలదు. తెలుగు ఇంగ్లీషు రెండూ బాగా పరిశీలించి చాలావరకు పారిభాషిక పదజాలాన్ని రచయిత ఏర్చి కూర్చుకున్నారు. అది విశేషం ప్రతులకు సమైక్యత ప్రచురణలు 4-5 శాంతినికేతన్, పెంటపాడు (ప.గో.జి.)

పులిపంజా

కళా ప్రపూర్ణ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యుడు ఆధునిక కవితోద్యమాల కెప్టెటికో నాయకుడు అయిన శ్రీ పురిపండా అప్పలస్వామిగారిని పులిపంజా అప్పలస్వామిగారన్నా తప్పులేదు. ఈ సంకలనంలో వారివి నలభై ఒక్కటి కవితా ఖండికలున్నాయి. మంచి ముద్రణ చక్కని గెటప్ విదేశాంధ్ర పబ్లికేషన్స్ లండన్‌వారు ప్రచురించిన యీ పొత్తంలో అయా 'కవితల'కు సంబంధించిన తేదీలు కొంచెం వివరణవుంటే యువతరం కవులకు ఇంకా ప్రోత్సాహకారిగా వుండేదేమో, ప్రతులు విశాఖపట్నం విజయవాడ హైదరాబాద్‌లలోగల ప్రముఖ పుస్తక విక్రేతలవద్ద దొరుకుతాయి. వెల 15 రు.


[పి * *]

'నెప్జా' నాటక కళాపరిషత్తు
పదమూడవ వార్షికోత్సవం

నెల్లూరు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన 1977 జనవరి రెండవ వారంలో 'నెప్జా' నాటక కళాపరిషత్తు పదమూడవ వార్షికోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంలో నెల్లూరు టవున్‌హాలులో నాటక, నాటిక, ఏక, బహుపాత్రాభినయ పోటీలు రాష్ట్రస్థాయిలో జరుపబడుతాయి. ప్రవాసాంధ్రులు కూడా ఈ పోటీలలో పాల్గొనవచ్చును. సినిమా నిర్మాతల, దర్శకుల, నటీనటుల ఇతర సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహించబడతాయి. దరఖాస్తు ఫారములు నవంబరు 4 వ తేదీ లోపల 'నెప్జా' నాటక కళా పరిషత్తు ట్రంకురోడ్డు (నియర్ లీలామహల్) నెల్లూరు 524 001 కు చేరవలయునని కార్యదర్శి తెలుపుతున్నారు.

ప్రయిమోవ్లార్

స్త్రీలు తాత్కాలిక కుటుంబ నియంత్రణకు వేసుకునె మాత్రలలో "ఈస్ట్రోజిన్" అనే పదార్థం తగ్గించినట్లయితే వాటివల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ వుండవన్న నిర్ధారణలో దాన్ని 40 శాతం తగ్గించి తయారు చేసిన "ప్రయిమోవ్లార్–30" అనే మాత్రలను జర్మన్ కంపెనీ షెరింగ్‌వారు మార్కెట్‌లోకి విడుదల చేశారు.



ఉపనిషన్మధువు

రచయిత శ్రీ దేవత సుబ్బారావుగారు. పుటలు 62, వెల 2 రూపాయలు ప్రతులకు ఉచయిత పే కన్వీనర్, అధ్యాత్మిక సాధక సమితి, బి. హెచ్. ఇ. ఎల్. రామచంద్రపురం' హైదరాబాద్ 32 కి వ్రాయవచ్చును.

నవ్యపథం

నల్లగొండ యువ రచయితల సమితివారు తమ సంస్థ దశమ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన జిల్లా రచయితల మహాసభల ప్రత్యేక సంచిక. 50 పేజీలు ఉన్న ఈ సంచిక వెల 5 రూపాయలు. పై రెండు పుస్తకాలు కావలసినవారు యువ రచయితల సమితి, నల్లగొండకి వ్రాయవచ్చును.

అగర్ బత్తీల ఎగుమతి

1975 - 76 లో భారత దేశం నుంచి రు. 2.94 కోట్లు విలువచేసే అగరబత్తీలు నైజీరియా, అమెరికా, సింగపూర్, ఇథియోపియా, సౌదీ అరేబియా మున్నగు దేశాలకు ఎగుమతి అయినవి.

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

సీరియల్

మీ పత్రికలో యార్లగడ్డ సరోజినిగారి "బాంధవ్యాలు" సీరియల్ చదువుతున్నకొద్దీ ఒళ్ళుమండుకొస్తూంది. ఉదయానికి అంతనిర్లక్ష్యం, పొగరు పనికిరావు. శ్రీధర్ పరిస్థితి అర్థం చేసుకుని నర్దుకుపోవాలి. ఆమె పొగరుకు కారణం శ్రీధర్ మంచితనమే.

ఎస్. టి. రమేష్, (జగదల్‌పూర్.)

*   *   *

ఫక్తు తెలుగు సినిమా కథలా తయారవుతున్న 'యార్లగడ్డ'గారి 'బాంధవ్యాలు' మొగింపు తెలుస్తూనే వుంది. ఇక దానిని సినిమా తీస్తారని అంటలో సందేహం ఏముంది:

పూడిపెద్ది సరళ (విజయవాడ.)

గేయాలు

ది.10.9.76 లో ప్రచురించిన "ఉదయం" 'గేయము' అనే చవారాన్ని, యువతరాన్ని ఉత్తేజపరచి, ఉత్సాహోత్సాహముతో పరవళ్ళు త్రొక్కేలాగుంది. రచయిత శ్రీ తారా రెడ్డి తన భావాలను గేయరూపంలో ఇంత చక్కగా ప్రజాబాహుళ్యానికి మీ పత్రిక ద్వారా అందించినందుకు నా కృతజ్ఞతలు. ప్రస్తుత సమాజంలో బూజుపట్టిన భావాలుగల వారికి కనువిప్పు కలిగించేలా వుందీగేయం. రాధాదేవి. ఎం., (కాకినాడ.)

ఇంకా పొడుగు ఎదగండి

2"—8"



నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ, పురుషులకు ఎల్ల రకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంతమాత్రం లేదు. వివరములు హిందీలో గాని తెలుగులో గాని ఉచితం.

TOTAL HEALTH (P.M.)
KINGSWAY DELHI-110009

భాగ్యజీవనము

బుధగుణధాములగు మా సదభిమానులెల్లరికివే

మా విజయదశమి శుభాకాంక్షలు!

బుధులు పొగడ నట్లు కృతజ్ఞత చేసి మా సదభిమానులవలె మీరును స్వానుభవము తీరినప్పుడే మమ్ము సంతృప్తి పరచుటకు 25 పై.ల స్వవిరునామా కవరుతో స్వాపాదులను. ధర్మగ్రహ శక్తివాగి రాసున్న 366 లో.ల. భూ ప్రఖ్యాత స్వభావమ్మెల్ల తామంతు తెలుగుటకు రు. 5 లు M.O తో జననం లేక తత్త్వాత్యధార్థములను ఒకసారి తెలిపి భవిష్యద్భాగ్యములను పొందవచ్చును.

బుధవలుకుంజెలి జ్యోతిషాలయం, ఒంగోలు(ఏ.పి

మహిళ



అక్టోబరు సంచిక విడుదలయింది!

1977 మహిళ అందాలపోటీలో పాల్గొనండి: వివరాలు ఈసంచికలో...
మాననీయమహిళ శ్రీమతి లక్ష్మీరఘురాంపై ప్రత్యేక వ్యాసం (ముఖచిత్రం)
మల్లాప్రగడ రాజ్యలక్ష్మి, యర్రాప్రగడ కస్తూరి
ఘనమైన రెండు పెద్దకథలు
టెలివిజన్. ఇల్లాలి ముచ్చట్లు
యువతరంగాలు, పురుష ప్రపంచం
డ్రాయింగ్‌రూం సరదాలు – ఎలర్జీ
స్పెషల్ వంటకాలు, నవలా పరిచయం
ప్లస్ డా॥ కృష్ణకుమారి సమాధానాలు.
మాదిరెడ్డి సులోచన, రామలక్ష్మి నవలలు
రోజారమణి – వర్ణచిత్రం
వెల: రెండురూపాయలే

ఏజన్సీ వివరాలకు: మహిళ – తిరుపతి-517501

సి ని మా

సినీ రచయితలు—మొదటి చిత్రములు: ఆచార్య ఆత్రేయ—దీక్ష. సి. నారాయణరెడ్డి గులేబకావళి కథ, శ్రీ శ్రీ—కాలచక్రం, దాశరథి—ఇద్దరు మిత్రులు, దేవులపల్లి కృష్ణశాస్త్రి—మల్లీశ్వరి, కొసరాజు—రైతుబిడ్డ, రాపీ ధర్మారావు—మోహినీ రుక్మాంగద, సముద్రాల (జూ)—శాంతి, దాసరి నారాయణరావు—జగత్‌కేట్టీలు, రాజశ్రీ—ఆడపెత్తనం బి. రాధాకృష్ణ—సరసపురాసికథ, ఎం. వెంకట రమణ—పక్కెంగంధం, బొల్లిముంత శివరావు

ఉ త్త రా లు

కృష్ణ—వాగ్దానం, అప్పలాచార్య—పొట్టి ప్లీడరు, మహారథి—బందిపోటు, బి. ఎల్. ఎస్. ఆచార్య—చరణదాసి, ఎస్. ఆర్. నంది—కన్నె మనసులు, వెంపా ఆంజనేయశాస్త్రి—పెళ్ళికానుక, పాలగుమ్మి పద్మ రాజు—బంగారు పాప, డి. వి. నరసరాజు—పెద్ద మనుషులు, పింగళి నాగేంద్రరావు—భలేపెళ్లి, నీటూరి—స్వర్ణగౌరి, విశ్వప్రసాద్—జగత్ కిలాడీలు ఎ. సుబ్బారావు—రాజేశ్వరి, పి. శ్రీరామమూర్తి—రాజా—పేద, జి. వి. జి.—భువనసుందరి కథ.

సేకరణ : యస్. సాంబశివరావు (విజయవాడ).

* * *

23.7.76 సంచిక ఉత్తరాలు శీర్షిక చదివాక ఈ ఉత్తరం వ్రాయ తప్పటంలేదు శ్రీదెందుకూరి దుర్గాప్రసాదు చాణక్య చంద్రగుప్తులు 200ల సం క్రితం వారని వ్రాశారు. కానీ వారు 325 బి. సి. చెందినవారు, అంటేసుమారు 2300 సం.లవారు.

ఎస్. దివాకర్ (హైదరాబాద్)

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్,



వైద్యవిద్వాన్ వైద్యాచార్య హస్త ప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్ర స్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రా వూ స్ క్లి ని క్

ట్రంకు. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

గృహిణులకు శుభవార్త!

కరెంటు కవ్వం

*5 నిముషములలో వెన్న తయారు

* నెలకు 5 పైసలు కరెంటుఖర్చు

ధర రు. 220/- మాత్రం

తయారీ దారులు :

సో నో వి జ న్,

ఏలూరు రోడ్, విజయవాడ-2.

గ మ ని క

"మినీ యింటర్‌వ్యూలు" అనేవి టపాలో వస్తే వాటిని స్వీకరించి వేయడం సాధ్యం కాదని మా యువ పాఠకులకు మనవి ... సం.

గ్రామ్స్ : "కామాక్షి సిల్క్స్" ఫోన్ : 77375

దసరా, దీపావళి పండుగల సందర్భముగా

ప్ర త్యే క రి బే టు

28-9-76 నుండి **22-10-76** వరకు **10**o/o+**10**o/o

రి బే టు యి వ్వ బ డు ను.

స్త్రీల సౌందర్యాభివృద్ధికి వలయు అసలైన వెండి జరీలో తయారయిన కంచి పట్టుచీరలు, లంగాలు

కంచి ధరలకే విజయవాడ బ్రాంచిలో లభించును.

ఆదివారములు పండుగరోజులలోకూడా షాపు తెరచియుండును.

కంచి కామాక్షమ్మ పట్టు చేనేత కో-ఆపరేటివ్

సొసైటి లిమిటెడ్ **G-1612**

హెడ్డాఫీసు : కంచి, 168 ఎ. గాంధీ రోడ్డు.

బ్రాంచీలు : (1) మసీదు వీధి, ఏలూరురోడ్డు, విజయవాడ-2

(2) 27-2వ అగ్రహారం, సేలం-1


కె. యస్. పార్థసారధి (అధ్యక్షులు) టి. ఇ. జ్ఞానసుందరం బి.ఏ., (కార్యదర్శి)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor. S. Radhakrishna

జయచిత్రకు మహదానందాన్నిచ్చినవి!



అభిమాన చిత్రం : సోగ్గాడు
స్కూల్లో చదువుకునే రోజుల్లో: సినిమా చూసేందుకు స్కూలు ఎగవేసిన క్షణాలు.
మరపురాని రోజు : మొదటి చిత్రం యొక్క అగ్రిమెంట్‌పై సంతకంపెట్టిన రోజు
ఆమెకు అందాన్నిచ్చే సబ్బు : ఆమెకు ప్రియమైన లక్స్




"లక్స్ అంటే నాకెంతో ఇష్టం. శుద్ధమైన, సౌమ్యమైన లక్స్ నా రూప లావణ్యాన్ని మృదువుగా, అందంగా రూపొందిస్తుంది." అంటారు జయచిత్ర.

శుద్ధమైన, సౌమ్యమైన లక్స్-సినిమా తారలకు అందాన్నిచ్చే సబ్బు

HLL-9632A

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన


విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్
మొనగాడు
నిర్మాత
ఈస్ట్‌మన్‌కలర్
దర్శకత్వం
లక్ష్మి ఫిలింస్
LAKSHMI PUBS